ఆంధ్రసచిత్రవార

పత్రిక




7-5-6

30 పైస



'తోడూ నీడా' లో భానుమతి


తప్పక
చూడండి!
విక్రమ్ ప్రొడక్షన్స్ వారి
చంద్రహాస
రచన
సదాశివబ్రహ్మం
సంగీతం
క.హనుమంతరావు
నిర్మాత-దర్శకుడు
B.S.రంగా
నవయుగ
N.V.K.R


శ్రీమన్మహాభారతేతిహాసము నుండి వెలుగొందిన రసాత్మక చలనచిత్రప్రబంధము!
ఇరువదిమూడు కేంద్రాలలో శతదినోత్సవ కోలాహల సంరంభ సమారంభం!
100 వ, రోజు
MADHAVEE
మాధవీ ప్రొడక్షన్స్
పాండవ వనవాసము
దర్శకత్వం: కె. కామేశ్వరరావు B.A.,; నిర్మాత: A.S.R. ఆంజనేయులు

మనలో మాట

ఈ సంచిక 34 వ పేజీలో ప్రారంభం అయ్యే 'తోటమాలి' వ్యాసం కూడా బూట్‌పాలిష్ కుర్రాడు, హోటల్ సర్వర్, పేవ్‌మెంట్ వాసులవలెనే ఒక కష్టజీవి యదార్థగాథని పాఠకులకి అంద చేస్తుంది. పెద్ద పదవులలో ఉండేవారిని గురించి చదివితే ఎంత సంచలనం కలగవచ్చో ఇటువంటి సామాన్య మానవుల కథలని చదివితే (కనీసం) అంత సంచలనం కలుగుతుంది. ఈ రకం వ్యాసాలు వేసినప్పుడల్లా మా కార్యాలయానికి ఎన్నో ఉత్తరాలు వస్తూ ఉంటాయి...

* * *

'సాఫల్యం' పెద్ద కథ. ఇంకా రెండు వారాలు వస్తుంది. ఈ కథ ముగియగానే ఒక పెద్ద సీరియల్ ప్రారంభిస్తాము. వివరాలు పై సంచికలో ప్రచురించగలము...

* * *

ఇంతకుముందు 'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ఎలిజబెత్ టేలర్, సోఫియాలోరెన్‌లకి సంబంధించిన వ్యాసాలు కొన్ని వేశాము. త్వరలో మరొక ప్రఖ్యాత హాలీవుడ్ తార, రీటా హేవర్త్ స్వయంగా రచించిన వ్యాసాలు కొన్ని వరుసగా ప్రచురిస్తాము. దీనికి సంబంధించిన ప్రకటన ఒకటి కూడా 5 వ పేజీలో చూడవచ్చు...

* * *

కొందరు రచయితలు ఇంకా కాగితానికి రెండు వైపులా వ్రాసి పంపుతున్నారు. ఇటువంటి రచనలు పరిశీలించము! కాగితానికి ఒక వైపునే వ్రాయాలి!

మరొక మనవి... గ్రంథసమీక్షకని పుస్తకాలు పంపేవారు రెండు ప్రతులు పంపాలి. రచయితలూ, ప్రకాశకులు ఇది గమనించ ప్రార్థన.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: నటి జయలలిత (ఫోటో: ప్రకాశ్)

కథలు:

శ్రుతితప్పినవీణ — 18
మయసభ — 38

సీరియల్ కథలు:

సాఫల్యం — 10
సంపెంగలూ-సన్నజాజులూ — 30

శీర్షికలు: వ్యాసాలు: సినిమా.

ఉత్తరాలు — 5, ఉమెన్ కార్టూన్—6, మద్రాసు-ఢిల్లీ లేఖ — 7, వారఫలం — 13, చిత్రాలోకం — 24, వంటలు — 25, వైజ్ఞానిక గాథావళి — 27, భానుమతి—28, తోటమాలి జీవితం — 34, వేల్పులకైన మార్పులు తప్పవు—48, బాలసాహితి—49, అన్యోన్యపరిచయం— 50, చిత్రలహరి—52, కార్టూను - వినోదం—53.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 7-5-65
విశ్వావసునామ సం॥ వైశాఖమాస శుద్ధ సప్తమి
సంపుటము: 57 సంచిక 36

స్థాపితము:
1908

*

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీథి, మద్రాసు-1

చందా వివరాలు

ఇండియా రూ. 15 60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28 60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాల రూ 120 00. అమెరికా రూ. 176 80 ఆస్ట్రేలియా రూ. 148 20

విడిప్రతి 30 పై.
సంవత్సర చందా 15 60 పై.
6 మాసాల చందా 7.80 పై.



"శాస్త్రిగారి ప్రభుత్వం ఎక్కువకాలం వుండదని జోస్యం చెప్పేవారు ఒకటి చెప్పండిటుగా"
"అవును. మొరార్జీదేశాయ్ చెప్పించి వుంటారు అయ్యొన్నిట్టి!"

ఉత్తరాలు

క థ లు

23—4—65 పత్రికలో ప్రకటింపబడిన "సాధుసారం" చాలా బాగుంది రచయిత శ్రీ రమాపతిరావుగార్కి నా హృదయపూర్వకాభివందనలు

పెండ్లిచూపులకు ఉబలాటపడుతూ వెళ్లి బిజినెస్‌మన్ వెంకటరావు సంగతి మాత్రం, రచయితగారు ప్రస్తావించలేదు కథానాయికా నాయకులను కలిపివేయడంతో కథ పూర్తి చేయబడింది.

ఏది ఎట్లా ఉన్నా మొత్తంమీద కథ మాత్రం చాలా బాగుంది "వల్లి" పాత్ర అధికంగా లేకపోయినా, ఆ పాత్ర నాకు చాలా నచ్చింది.

వి వి వి హనుమంతరావు (రాజానగరం)

*　　　*　　　*

ఈమధ్య మీ పత్రిక రకరకములైన ప్రత్యేకతలను వ్యక్తపరుస్తూంది ఇంతవరకూ అనేక విషయాలలో వ్యక్తమైన ఈ ప్రత్యేకత భాషలో కూడా కనిపించే సమయం వచ్చింది "సైతాను ." అనే కథలో 'లంచగొండి భూతుడు', 'నావల్ల దాన్ని సహించ సాధ్యంకాదు' మొదలైనవి చదువుతూన్న మా మిత్రు డొకాయన— చందా గడువు తీరేవరకూ పత్రిక విధి సరిగా వస్తూనే ఉంటుందిగదా అని విచారించాడు.

అర్ (వాల్తేరు)

సీరియల్ కథ

'అపస్వరం' సీరియల్‌లోని సంభాషణలు హృదయాన్ని ఆకొట్టుకొనేటట్లున్నాయి

ఎస్ ఎస్ పట్నాయక్ (కలవలపల్లి)

కా ర్టూ న్లు

ఈవారం పత్రికలో ప్రత్యేకంగా మూడు పేజీలు కేటాయింపబడిన కార్టూనులు బాగానే ఉన్నాయి కాని, వాటిల్లో కొత్తదనం ఏమీ లేదు. 'పాడిందే పాడరా పాసిపళ్ల దాసరా' అన్నట్లుగా ఉన్నాయి.

నాకో అనుమానం, 'ప్రస్తుతపు కార్టూనిస్టులు అందరూ ఇదివరకు వచ్చిన కార్టూనుల్ని ఆధారంగా చేసుకొని ఆలోచిస్తున్నారు తప్ప నూతన సృష్టి చెయ్యడానికి ప్రయత్నించడంలే' దని

ఏమాట కా మాటే చెప్పుకోవాలి ! 'బైమెంత యింది బాబూ' అనే కార్టూను వాస్తవానికి దగ్గరగా ఉంది

'ఆరతి' గారు వ్రాసిన కవిత 'స్వప్నంలో . ' చాలా బాగుంది అందమయిన భావాన్ని అతి మధురంగా చెప్పారు

ఇటువంటి కవితలు అప్పుడప్పుడు వేయవలసిందిగా మనవి

శాంతమూర్తి (విజయవాడ)

వ్యా స ం

మీ 12—3—65 తేది వారపత్రికలో తిరువళ్లూరులోని శనిదేవాలయమును గురించి వ్రాసారు నిజంగా అది అపురూపము.

అటువంటిదే ఈదేశములో కూడ ఒకచోట వుంది ఖండ్వా అనే పట్టణము జబ్బల్‌పూర్, బొంబాయి రైలు మార్గము మీద వుంది ఇది చాల పురాతన పట్టణము ఇక్కడ రామగుండమని, రామమందిరని చాల ప్రాచీన స్థలాలుకూడ వున్నాయి

ఈ పట్టణములోనే శనిదేవాలయము కూడ వుంది దానినే శ్రీ శనిమహరాజ్ మందిర్ అంటారు అది ప్రాచీనమయినది కాకపోయిన, కొన్ని దశాబ్దములనుండి వున్నట్లని పిస్తుంది

దీనిని కనిపెట్టుకొని ఒక మహరాజ్ వుంటాడు. మహరాజ్ అంటే అర్చకుడన్నమాట ఖాండ్వా పెద్ద దూది వర్తక ప్రదేశము. ఆ బజారు దగ్గరే ఈ దేవాలయముంది. ఇక్కడ చాలమంది వచ్చి దీపాలు పెట్తూంటారు ఉత్సవము సంగతి నాకు తెలీదు కోనేరు లేదు.

పైది చదివిన తరువాత ఇది మీకు వ్రాయవలెనని తోచినది

ఒక పాఠకుడు

సినిమా బాలట్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 16—4—65 సంచికలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు ప్రధాన కార్యదర్శి వ్రాసిన లేఖ చూశాను 'పత్రిక' బాలెట్‌తో, తమ బాలెట్‌ను పోల్చుకోవటం వివేకమైనది కాదు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాలలోని థియేటర్ల వద్ద జనవరి 14 న బాలెట్ పత్రాలు పంపిణీ చేయబడునని అన్ని పత్రికల ద్వారా వారు ప్రకటన చేశారు కాని ప్రధాన కార్యాలయం గల విజయవాడలోనే ఒక్క థియేటరులో కూడా ఆరోజు బాలెట్ పత్రాలు పంపిణీచేయబడలేదు ఈ ఏడాది పత్రిక బాలెట్ ఫలితాలు, తాము ప్రకటించిన ఫలితాలు ఏకీభవించటంవలన ప్రేక్షకాభిప్రాయం స్థిరంగానున్నదని వారు వ్రాశారు. కాని క్రిందటి సంవత్సరం పత్రిక బాలెట్ ఫలితాలకూ, తమ ఫలితాలకూ ఏమాత్రం పొత్తు కుదరలేదు అప్పటి ప్రేక్షకాభిప్రాయంపై వీరి అభిప్రాయం ఏమిటో మరి !

అట్లూరి శరత్‌బాబు,
కార్యవర్గ సభ్యుడు,
విజయవాడ ఫిలిం జర్నలిస్ట్స్ అండ్ క్రిటిక్స్ అసోసియేషన్.

హిందీ తెలుగు నాటిక పోటీలు

హిందీ ప్రచారసభ హైదరాబాద్ రజత జయంతి సందర్భమున ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ హిందీ—తెలుగు భాషలలో నాటికల పోటీలు జరుపుచున్నది


రెండు భాషలలోనూ పాల్గొనవచ్చును నాటికలు పంపించుటకు తేదీ 25 మే, 65

పోటీలు సర్కారుజిల్లాకు విజయవాడలోను రాయలసీమకు తిరుపతిలోను, తెలంగాణాకు వరంగల్ మరియు హైదరాబాద్‌లలో జూన్ 4, 5, 6 తేదీలలో జరుగును

సుప్రసిద్ధ సినీ డైరెక్టరు శ్రీ వి శాంతారాం ప్రథమ బహుమతి ట్రాఫీ బహూకరించుటకు అంగీకరించిరి. ఇంకను మొత్తం ఇరువది బహుమతులు రజత జయంతి ఉత్సవములలో బహూకరింపబడును

భాషాభిమానులు, కళాకారు లెల్లరు పాల్గొన గోరుచున్నాము వివరములకు—

నలబాటి సూర్యప్రకాశరావు,
రంగమంచ్ సంచాలక్
ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ,
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ ★


జల్దీ చలో!
భాషాసమస్యకు
పరిష్కారం
ఇక్కడే!...
నందాగారూ,
తాబేలువాహనమూ!
ఇండియానుపాక్ ఆహ్వానించింది!
ముఖాముఖి
మాట్లాడుకొందాం!
ఇదే
మా
స్వాగతం!
అయూబ్
జాన్సన్‌తో జాన్సన్!
ఇదీ కథ!
ఏం చేద్దాం!
నాకొకాస్త
సలహా
చెప్పవ్!
కమ్యూనిస్టుల కలయికకు సన్నాహాలు!
ఫలితం
దైవాధీనం!

అమెరికా చేసిన అవమానం

ప్రధాని శాస్త్రి పర్యటన రద్దు: అధ్యక్షుడు జాన్సన్ తొందరపాటు!

విశాల భారతావనికి రాజధానీ, మహానగరమూ అయిన ఢిల్లీ ఈనాడు పలురకాల వుద్రిక్తతలతో వుడికిపోతున్నది. స్వదేశీయ సమస్యలు కొన్ని, విదేశీ సమస్యలు కొన్ని కలిసి యీ వుద్రిక్తతను రూపొందించాయి .



ప్రధాని శాస్త్రి

సమస్యలనుకొన్న తరువాత అన్నీ సమస్యలే దౌత్య వర్గాల చరిత్రలోనే జరుగరానిదీ, జరుగనిది ఒకటి గతవారంలోనే జరిగింది అమెరికా అధ్యక్షుడయిన శ్రీ లిండన్ జాన్సన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అమెరికా వెళ్లటానికొక కార్యక్రమం రూపొందించుకొన్నారు కాని, ఈ పర్యటనను రద్దు చేసికోవలసిందని వర్తమానం రావటంతో ఎక్కడివారక్కడ నిశ్చేష్టులయారు శ్రీ శాస్త్రి కూడా ఆశ్చర్యపోయారు పైగా, ఈ సంగతి లోకమంతా పొక్కిపోయింది కూడా !

ఉభయ దేశాలూ కనుక మరికొంత శ్రద్ధ వహించివుంటే, ఇందుకు సంబంధించిన వ్యక్తులు ఇంత బాహాటంగా రచ్చ కెక్కవలసిన పరిస్థితి ఏర్పడేదికాదు. అసలు ఇలాంటి అస్తవ్యస్తపు స్థితి ఏర్పడితే దాని పరిష్కారమార్గం వేరు ఇండియాలోని అమెరికా రాయబారి, అమెరికాలోని ఇండియా రాయబారి కూడబలుక్కుంటారు శాస్త్రిగారు అనారోగ్య కారణాలవలన వెళ్లటం లేదనే అపోహను సృష్టించటం కష్టంకాదు

లిండన్ జాన్సన్ ఇంత అసభ్యకరంగాను, అలౌకికంగా ప్రవర్తించాడా? అన్నది ఇంకా పెద్ద సమస్య!

—ఇదే నిజమయితే దీనికి ఎన్నో కారణాలు చెప్పుకోవచ్చును. ఇండియా వియత్నాం విషయమై అవలంబించిన వైఖరి ఒక కారణం కావచ్చును. ఆగ్నేయ ఆసియాలో పరిస్థితులన్నీ తలక్రిందు లయిపోయాయన్న సంగతి ఇంకా ఇండియాకు, ప్రత్యేకించి శ్రీ శాస్త్రికి తెలియలేదు. ఈనాడు చైనా, తన మిత్ర బృందంతో ఆగ్నేయాసియా రాజకీయరంగంమీద తిష్ఠ వేసుకొని కూర్చొని ఉన్నది. చైనా మోసాన్ని, తత్వాన్ని గ్రహించిన శ్రీ నెహ్రూయే మౌనవ్రతాన్ని ఆచరించారు. చైనా, పాకిస్తాన్‌ల మోహరింపులు, బెదిరింపుల చాటున ఈనాడు ఇండియా మసలుకోవలసి వస్తున్నది. సైనికంగా బలహీనమైన దేశం ఇది. ఇలాంటి స్థితిలో ఆగ్నేయాసియాలో తన ప్రభావాన్ని ప్రసరించాలని యోచన చేయుటం, కేవలం ఇండియా అవివేకమే అవుతుంది.

ఏమైనా దౌర్భాగ్యమయిన సందర్భాలు, దేశాల గొడవలు వచ్చినపుడు, తోటి దేశాల్లాగానే, మౌనం వహించటమే ఒకరకంగా మంచిదేమోననిపిస్తుంది ఉదాహరణకు కల్నల్ నాజర్ చూడండి వియత్నాంలో బాష్పవాయువు మేఘాల్లాగా అల్లుకొనిపోయినా, లేదా బాంబుల వర్షం కురిసినా ఆయన చలించలేదు కనీసం పెదవి విప్పి పలకలేదు అందువల్లనే ఇండియాయొక్క వైఖరి శ్రీ లిండన్ జాన్సన్‌ను బాధపెట్టి ఉంటుంది ఏమయినా కానీండి, ఇండియాను అవమానపరచటం శ్రీ జాన్సన్ చేసిన పెద్ద తప్పు!

అమెరికా పాకిస్తాన్‌ల సంబంధ బాంధవ్యాల మాటేమిటి?

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అమెరికా పేరు చెబితేచాలు, బ్రహ్మరథం పడుతున్నాడు. రాజలాంఛనాలన్నీ జరుపుతాడు. అన్ని రకాల ప్రోత్సాహాలూ చేస్తున్నాడు. ఒకప్పుడు అయూబ్ ఖాన్‌కు కూడా అమెరికా దాదాపు అలాంటి సత్కారమే చేసింది అందువల్ల అయూబ్‌ఖాన్ అమెరికాకు ఎలాంటి గౌరవాన్ని ఇవ్వటానికయినా వెనుదీయడు పైగా, అమెరికానుంచి పాకిస్తాన్‌క



లిండన్ జాన్సన్

కోట్లకొలది రూపాయలూ, వోడలకొద్దీ ఆయుధాలు వస్తున్నాయి. పాకిస్తాన్ ఇటీవలి రోజుల్లో చైనాలాంటి దేశాలతో సాంగత్యాన్ని వృద్ధి చేసి ఇండియాను మరింతగా బెదిరిస్తున్నది. పాకిస్తాన్, చైనాలు దగ్గరవుతున్నాయంటే ఈ సాన్నిహిత్యం అమెరికాకు కూడా బెదిరింపుగానే భావించవచ్చు. అమెరికా కనుక ఇండియాను కాస్త దూరం చేసికొనేందుకు అంగీకరిస్తే, పాకిస్తాన్ తప్పకుండా చైనాకు ఎగనామం పెట్టుతుంది

మాటల్లో ఇదంతా తేలిక; కాని కార్యరూపంలో ఇదొక పెద్ద చిక్కుల అల్లిక!

పాకిస్తాన్‌తో అమెరికా ఒక దశలో సైనిక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నదంటే, దాని వెనుక ఎంతో ఆంతర్యం ఉన్నది తన చుట్టూవున్న కమ్యూనిస్టు దేశాలమీద—ఉదాహరణ . చైనా—ధ్వజం ఎత్తేందుకు స్థిరపడినప్పుడే అమెరికా పాకిస్తాన్‌కు సహాయాన్నిఅందచేసింది పైగా, పాకిస్తాన్‌కి అందచేసిన ఆయుధాలవల్ల ప్రమాద మేమీలేదని ఇండియాకు వ్రాత పూర్వకమయిన వాగ్దానం కూడా అమెరికా చేసింది.

న్యూఢిల్లీ లేఖ

పరిస్థితి అంతా తారుమా రయింది. అమెరికా అభీష్టానికి వ్యతి రేకంగా చైనా, పాకిస్తాన్‌లు మిత్ర దేశాలయ్యాయి.

ఒకప్పుడు అమెరికాను శరణువేడిన పాకిస్తాన్ ఈనాడు అన్ని దేశాలతో సమవుజ్జీగా మెల గాలని ఆరాటపడుతున్నది అమెరికా సాయంతో స్థిరపడుతున్న పాకిస్తాన్, అమెరికానే చర్చలకు ఆహ్వానించే స్థితికి వస్తున్నది అమెరికా పంపిన ఆయుధాలను, చైనామీద ప్రయోగించటం జర గకపోగా, ఇండియామీద ప్రయోగించటమే పాకిస్తాన్ తదుపరి నిర్ణయం

ఇండియాతో అమెరికా కాస్త చిత్రంగానే ప్రవర్తించినా, ఉభయుల్లో ఏ ఒకరూ మరొకరి సాంగత్యాన్ని వదులుకోలేరు మిగతా అంశాలకు సంబంధించినంతవరకు అభిప్రాయభేదాలు పెద్దగా లేవు

కాని, దురదృష్టవశాత్తు ఇండియాలాంటి దేశాలు ఒక్కోమారు పాశ్చాత్య దేశాలతోగల సాన్నిహిత్యాన్ని కోల్పోతుంటాయి కె. డి. మాల వీయలాంటి వ్యక్తులే ఇందుకు కారణం

పాశ్చాత్యదేశాలతో విడిపోవటం అంటే కమ్యూనిజానికి దగ్గరిగా వెళ్లటమన్న మాట.

అనుకోకుండానే, శ్రీ లిండన్ జాన్సన్‌వలన ఏర్ప డిన ఈ ఉద్రిక్త పరిస్థితి చల్లారుతుందో, లేక మరో రూపాన్ని ధరిస్తుందో నిర్ణయించగలిగింది చరిత్రయే!

* * *

ప్రభుత్వ రంగంలోని నిర్వహణా సంస్థలపై పార్లమెంటు కమిటీ ఒకటి వెలువరించిన ఐదు నివేదికలు నిన్న, మొన్ననే వెలువడ్డాయి

లోగడ వెలుగు జూచిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీలాంటి సంఘాలు వెలువరించిన నివేదికల్లో ఏ యే లోపాలున్నాయో, ఈ నివేదికలో కూడా సరిగ్గా అవే లోపాలున్నాయి దేనికయినా "ఒక విధానం" అంటూ రూపొందించటమే ప్రభుత్వ రంగంలో జరిగే పెద్ద పొరబాటు. ఉదాహరణ! ఇన్సూరెన్సు కంపెనీలను జాతీయం చేయాల ఆలోచన చూడండి ఇన్సూరెన్సు కంపెనీలం అసలు జాతీయం చేయాలా అవసరం లేదా అ అంశాన్ని ప్రభుత్వం పార్లమెంటులో ఎన్నడు ప్రతిపాదించలేదు 'జాతీయం చేయటానికి ని యించాం' అనే నిర్ణయం మాత్రం పార్లమెంటు వినిపించబడింది పార్లమెంటు అంటే సర్వా కారాలూగల సంస్థ ఎలాంటి నిర్ణయాన్నయి తిప్పిగొట్టే అధికారం పార్లమెంటుకు ఉంది

చట్టరీత్యా, ఇలాంటి సందర్భాలలో ప్రభుత్వం రాజీనామా చేయటం కూడా రివాజు.

ఎస్టిమేట్సు కమిటీ చేసినా, లేక మరో కమిటీ చేసినా తప్పు తప్పే! ప్రభుత్వానికి ఈ 'పాలిసీ ఉండాలి ఆ 'పాలిసీ' ఉండాలి అని నియమావళి రూపొందించుకొంటే తెల్లవారిందా! . ఇల్లు అల కంగానే పండుగ కాదుగదా!

ప్రభుత్వ నిరహణా సంస్థల విషయమై ఏర్ప డిన పార్లమెంటు కమిటీ బాధ్యతలు వేరు ప్రభుత రంగంలోని ఈ సంస్థలు ఎంతవరకు లాభదాయ కంగా ఉన్నాయో పరిశీలించటమే ఈ కమిటీ పని

కమిటీలు తన కర్తవ్యాన్ని విస్మరించటంవల్ల అసలు వీటి నియామకం చాటునవున్న ఆశయమే వ్యర్థమవుతుంది.

ఏమాట కామాటే చెప్పాలి 'షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'మీద వెలువడిన నివేదిక ఇం కన్నా బాగుంది అయినా, ఇక్కడ కూడా 'పాలిసీ అంటూ ఒక దాన్ని తయారు చేసేసరికి యీ అస్తవ్యస్తపు పరిస్థితి ఏర్పడింది

ఈ కారణాలన్నింటి దృష్ట్యా, ఈ నివేదికలు ఒక్కోమారు పార్లమెంటులో చర్చకు రాకపోవ టంతో ఆశ్చర్యంలేదు ప్రతి ఏడాదీ ఈ నివేదికలు దొంతర దొంతరలుగా పార్లమెంటులో ప్రత్యక్ష మవుతున్నాయి. ఇవి సాధించే ఘన కార్యానికితోడు, వీటికి వల్లమాలిన ప్రచారం కూడాను వీటిల్లో కొన్ని భాగాలను పత్రికలు కొన్ని ఆదేవిధంగా ప్రచురింటుకొంటున్నాయి కూడా.

మొత్తంమీద యీ కమిటీలు వృథా అని తేలిపోయాయి తమకు సంబంధించని వాటితో కలగచేసి కొనటంవలననే యీ పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వ నిర్వహణా సంస్థలు ఏం చేస్తు న్నాయో, వాటి జాతకం ఏమిటో తెలిసికొనేం దుకు ప్రత్యేకమయిన యంత్రాంగాన్ని సృష్టించా లని ప్రభుత్వం తహతహలాడుతున్నది 'పబ్లిక్ ఎంటర్ ప్రయిసస్' అనే పేరుతో బ్యూరో నొక దానిని ఏనాడో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ శాఖకు కూడా కొన్ని నిర్ణీతమయినా బాధ్యతలు, విధులు ఉన్నాయి అజమాయిషీచేసే అధికారమూ ఉంది!

—శ్రీకృష్ణ ★




మేలైనవాటినే కోరేవారు ఎల్లప్పుడూ బ్రూక్ బాండ్ టీనే ఎందుకు కావాలంటారో?

టీ త్రాగే చాలామంది అది బాగుందని మెచ్చుంటడం. సంతృప్తి పరచడం అంత సులభం కాదని బ్రూక్ బాండ్ వారికి ఎప్పుడో తెలుసు. అంటే రుచి, సువాసన, చిక్కదనం కూడివుండాలి. అందుకే బ్రూక్ బాండ్ వారు టీ బ్లెండింగును ఓ కళగా భావించి గత 80 ఏండ్లుగా ఎంతో నేర్పుతో చేస్తున్నారు.

మీకు పూర్తి సంతృప్తినిచ్చే బ్లెండు నివ్వటానికి బ్రూక్ బాండ్ వారి టీ టేస్టర్లు రోజూ 800 పైచిలుకు రకరకాల తేయాకుల మాదిరి చూస్తారు. కొన్ని రకాలు చిక్కదనాన్నిస్తే, మరికొన్ని సువాసన నిస్తాయి. అన్నీ కలిసి మీకు సంతృప్తినిచ్చే కమ్మని టీ నిస్తాయి.

బ్రూక్ బాండ్ నిపుణులు పొరబాటులేని వారి నేర్పు అనుభవాలతో టీలను బ్లెండు చేస్తారు గనుకనే మీకు నచ్చిన బ్రూక్ బాండ్ బ్లెండు తిరుగులేని సువాసన, కమ్మదనాలతో ఎప్పుడంటే అప్పుడు లభిస్తుంది. బ్రూక్ బాండ్ అంటే స్వచ్ఛమైన కల్తీలేని తాజా టీ అని పేరు. ఏమంటే అది ఆరోగ్యప్రదమగు రీతిని గాలి చొరలేని తగరంలో ప్యాకెట్లలో మీకు అందిస్తోంది.

మిమ్మల్ని సంతృప్తిపరచడం ఎంత కష్టమో తెల్సు. ఆ కష్టం వివ్వారాలా, కనుక బ్రూక్ బాండ్ వారికే తెలుసు. నిత్యావసరాలన్నీ మేలైనవే కావాలనే మీలాంటి అనేకమందికోసం బ్రూక్ బాండ్ వారు టీలను బ్లెండు చేస్తున్నారు.



సాఫల్యం-1

భూపతి



దూరంగా ఎక్కడో బాజాలు వినిపించాయి. పక్కనుంచి లేచి, తలుపు తీసుకుని బాల్కనీలోకి వచ్చి నిలబడ్డాను. బాజాలు మరింత ఎక్కువగా వినిపించాయి. బహుశా పెళ్ళి బాజాలయి వుండచ్చు.

అవును. అంతే అనుకుంటూ పడక కుర్చీలో మేను వాల్చాను గతంలోకి చొచ్చుకుపోతున్న మనస్సును అదుపులో పెట్టుకుందామని చేసే ప్రయత్నం విఫలమయ్యింది కుర్చీలోంచి లేచి పిట్టగోడ దగ్గర నిలబడ్డాను. గతం ఆలోచించ కూడదు అనుకున్నాను

గతం ఆలోచిస్తేగాని, భవిష్యత్తును నిర్ణయించుకోలేమని ఓ పెద్దమనిషి అన్నాడు గతం నాస్తి అని మరో నాస్తికుడన్నాడు ఏమిటో ఈ అనడాలకు అంతూ పొంతూ ఉండదు

పెళ్ళి బాజాలు మరికొంచెం ఎక్కువయ్యాయి పెళ్ళి!!

అది నీకు తీరని ముచ్చట అంది నా మనస్సు

దిక్కుమాలిన మనస్సు రోజుకోసారయినా నన్ను దెప్పందే వూరుకోదు. ఇంకా పెళ్ళేవిటి! దిక్కుమాలిన యోచన గాకపోతే— నలభై ఏళ్ళలోగా గనుక 'ప్రేమ' లో పడకపోతే ఆ తరువాత ఆ పదం జోలికే వెళ్ళద్దని ఎవరో అన్నారని బెర్నార్డ్‌షా రాసినట్టు ఒకాయన ఓ ఉపన్యాసంలో అన్నాడు ఏమిటో! మనిషి దశల్లో పిన్న దశ కూడా ఒకటని బహు కుటుంబీకు డొకాయన అభిప్రాయపడ్డాడు

ప్రేమించడమే మానవత్వం అన్నాడు మరో జ్ఞాని

కొత్తబట్ట కట్టనివాడు, కంట తడిపెట్టని వాడు, ప్రేమ అనే పదం జోలికి పోనివాడూ ఉండనే ఉండడట.

అవును

నామటుకు అది నిజం అనిపించింది

ప్రేమలో గనుక పడకుండా ఉంటే ఏమయ్యేదో గాని, అందులోపడ్డ నేరానికి పెళ్ళి చేసుకోకుండా ఉండిపోవలసి వచ్చింది దానివల్ల లాభమో, నష్టమో తేల్చుకునే స్థితికి ఇంకా రాకపోయినా, పెళ్ళి కాకుండా వచ్చిన బాధ్యతలు మాత్రం నన్ను మనిషిగా నిలిపాయి.

ఆ రోజులు తలుచుకుంటేనే నీరసం వచ్చి, లోజంతా మగతగా ఉంటుంది. కాని మనస్సు మనం చెప్పినట్టు వినదు

—ఆ రోజు నేను పెద్ద చదువులకు వైజాగ్ వెళ్ళేరోజు. బ్రికావ్‌ ఆనర్స్‌లో నాన్నగారు నాకు సీటు సంపాదించారు తెల్లవారి వెళ్తాననగా రాత్రి భోజనాల దగ్గర నాన్నగారు "నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. నా రూముకు రా" అన్నారు నా గుండె దడదడలాడింది. నాన్నగారు పెద్ద ఆఫీసరు చిన్న గుమస్తాతో మాట్లాడినట్టు మాట్లాడుతారు. 'సరేనండి' అన్నాను. ఆనక గదికి వెళ్ళాను.

"కూర్చో" అన్నారు.

కూర్చున్నాను.

"నీకు ఇంటర్‌లో మార్కులు చాలా తక్కువ రావడంవల్ల మరే యూనివర్శిటీలోనూ సీటు దొరకలేదు అవధాన్లుగారి ధర్మమాని అక్కడ దొరికింది అప్పనిసరిగా ఒప్పుకున్నాను. కారణం నీకు తెలుసు రేపు నువ్వు వెళ్తున్నావు మనకి ఆ వూళ్ళో అప్తులుగాని, బంధువులుగాని, చుట్టాలుగాని, స్నేహితులుగాని ఎవ్వరూలేరు. ఉన్నదల్లా ఒక్క అవధాన్లుగారే! ఆ సంగతి గుర్తుంచుకో పోయినసారి, మొన్న వేసంగులకు కూడా నువ్వు అతని ఇంటికి వెళ్ళావు నాకు చాలా కోపం వచ్చిన మాట నిజమే అయినా, మొదటి తప్పుగా వదిలేశాను ఇప్పుడు నువ్వు ఆ వూరు వెళ్తున్నావు మన గౌరవాలకు, ఆత్మాభిమానాలకు హాని కలిగేలా ప్రవర్తించక మనిషికి కావలసినది గౌరవం, మర్యాదా— నా ఉద్దేశంలో" అన్నారు.

"అలాగేనండి" అని తల వూపాను

"అంతే— అందుకే పిలిచాను" అని పక్కనున్న పేపరు చేతొత్తి తీసుకున్నారు నేను ఓ క్షణం అలాగే నిలబడి, బయటికి వచ్చేశాను

రాత్రి పడుకోబోయేముందు అమ్మ కంట తడిపెట్టుకుని, "చెప్పినట్టు నడుచుకో నాయనా, మళ్ళీ ఆయనకు కోపం వస్తే ఎవరితరంకాదు ఏమిటో ఈ కష్టలు నాకు పక్కగా నొక్క అన్న— వాడి వద్దనుంచి నే నెన్నడూ ఒక్కకానీ ఆశించలేదు కానీ, ఇవన్నీ అనుకునేం ప్రయోజనం మేనమామ అక్కడున్నాడంటే ఆనందించడానికి పోయి భయపడవలసి వచ్చింది" అంది

"అసలేమిటమ్మా ఈ కష్టలు" అన్నాను నేను

"ఏమో, ఏదో ఉద్యోగంలో తగాదాలు వచ్చాయట అంతే నాన్నగారు ఆ పూటే ఉద్యోగం మానేసి వచ్చేశారు ఈ పదేళ్ళనుంచీ మళ్ళీ వాళ్ళకి మనకి రాకపోకలులేవు ఈమధ్యన ఆ వూరెళ్ళి నువ్వు వాళ్ళింటికి వెళ్ళావని తెలిసి, నాన్నగారు ఎంత కోప్పడ్డారో తెలుసా" అంది. నేను తల వంచుకుని విన్నాను "ఈసారి జాగ్రత్తగా ఉండాలి ఆ వూళ్ళో ఉండాలి కూడా నువ్వు" అంది అమ్మ భయంగా. నేను మౌనంగా వింటున్నాను

అమ్మ నిట్టూర్చింది

"నాకు పక్కగా నొక్క కోరిక ఉంది రమ పుట్టినపుడు నీ పెళ్ళాం అనుకున్నాం అది నా కోడలవ్వాలని ఉంది ఆ కోర్కె తీరే గీత ఉందో లేదో—ప్—అసలు దాన్ని చూసే పదేళ్ళయింది" అంది అమ్మ కన్నీరు తుడుచుకుంటూ

* * *

విశాఖపట్టణం జేరాను అవధాన్లుగారు కుదిర్చిన రూములో చేరాను ఆ పూట ఆయన బలవంతంమీద వాళ్ళింట్లో భోజనం చేశాను భోజనం చేశాక, తిన్నగా రూముకువచ్చి, బట్టలు మార్చుకుని మామయ్య ఇంటికి బయల్దేరాను రమని చూడాలన్న ఉత్కంఠ, చూడబోతున్నానన్న ఆనందం నాలో ఎక్కువయ్యింది. గుండె దడదడలాడింది

వాళ్ళింటి గుమ్మం దగ్గర నిలబడ్డాను. తలుపు వోర వాకిలిగా తీసిఉంది తలుపు తొయ్యబోయేసరికి అవతలనుంచి ఎవరో తీశారు

"ఎవరు" అంటూ రమ వచ్చింది.

నా గుండె ఝల్లుమంది

రమ నన్ను చూసి సిగ్గు పడింది. ఆమె కళ్ళు మెరిశాయి పెదిమలు వణికాయి చెవుల జూకాలు వూగాయి.

జూకాలంటే నాకు భలే ఇష్టం.

రమ లోపలకు పరుగున వెళ్ళి అత్తయ్యను పిలుచుకు వచ్చింది. అత్తయ్య ఏ నవ్వుతో నన్ను చూసి, "రావోయ్! ఏమిటి అలాగ బయటే నిలబడ్డావు" అంది నేను లోపలకువెళ్ళి కుర్చీలో కూర్చున్నాను అత్తయ్య కుశల ప్రశ్న లన్నీవేసి, "పనిమీ దొచ్చావా? ఏమిటి విశేషాలు?" అంది అదీ చెప్పాను.

"బాగుంది మా వూళ్ళో నో నాలుగేళ్ళు ఉంటా నన్నమాట" అంది నేను నవ్వి వూరుకున్నాను. "ఒక్కనిముషం ఆగు కాఫీ చేసిస్తాను" అని లోపలకు వెళ్ళింది నేను తలఎత్తి రమకేసిచూశాను. నాకేసి చూస్తున్న ఆమె కళ్ళు సిగ్గుపడ్డాయి. తలవంచుకుని, గోడకి ఆనుకుని నిలబడింది.

"బాగా చదువుతున్నావా" అన్నాను. నా గొంతు అనుకున్నంత ఉద్ధృతంగా రాలేదు. రమ ఫక్కున నవ్వింది "ఇప్పుడేగా ఇంకా స్కూళ్ళు తెరిచింది. అప్పుడే ఏమిటి" అంది నేను నాలిక్కరుచుకున్నాను ఛీ అనుకున్నాను కాస్త తెలివిగా మసులుదాం, తెలివి తేటలు చూపిద్దాం అనుకున్నపుడే సుద్ద తెలివి తక్కువతనం బయట పడుతుంది అత్తయ్య కాఫీ చేసి పట్టుకొచ్చింది. అది తాగి, గ్లాసు నేలమీద పెట్టేసరికల్లా మామయ్య వచ్చాడు నన్ను చూసి, లాంఛనంగా ప్రశ్నలువేసి, లోపలకు వెళ్ళిపోయాడు అతని రాయసంచూసి నాకు ఒళ్ళు మండింది కాస్సేపలాగే కూర్చుని లేచి, "అయితే నేను వెళ్ళొస్తాను" అన్నాను

"మంచిది" అన్నాడతను అత్తయ్య తల వూపింది నాకేసి చూస్తున్న రమ కేసి చూసి, రూముకు వచ్చేశాను. ఇకనుంచి వాళ్ళింటికి వెళ్ళకూడదు అని ఘోరంగా నిర్ణయించుకోబోయి, అస్తమానూ వెళ్ళకూడదు అనుకున్నాను.

ఆరాత్రి చాలా సేపటివరకు నిద్ర పట్టలేదు.

రమను నేను ప్రేమించాను.

ఆరాధించాను.

'నా జీవితం ఆమెతో తప్ప మరెవరితోనూ పంచుకోలేను' అని నిర్ణయించుకున్నాను—

—ఆలోచనలో నిద్ర ఎప్పుడు పట్టిందో తెలియదుగాని, సుశీల లేపేసరికి ఉలిక్కిపడ్డాను. "రాత్రంతా కుర్చీలోనే పడుకున్నారా" అంది సుశీల

"లేదు తెల్లవారుఝామున పడుకున్నానంతే" అన్నాను అవసరమైనచోట్ల అబద్ధం ఆడటమనేది చాలా సునాయాసంగా జరిగిపోతుంది

రాత్రి గుర్తుకు వచ్చిన గతం నాలో నీరసాన్ని పోసింది యాంత్రికంగా కాలకృత్యాలు తీర్చుకుని, పేపరుచూస్తూ కూర్చున్నాను భోజనం చేశాక ఆఫీసుకు బయల్దేరాను మెట్లెక్కి మేడ మీదకు వెళ్ళేసరికి నా రూముముందు నిలబడి ఒకతను 'నమస్కారం సార్' అన్నాడు చేతుల జోడించి నేను తలతో నా నమస్కారం విషయం సూచించి, గదిలోకి వెళ్ళి కూర్చున్నాను. ఫ్యాన

సాఫల్యం

ఖా చిట తెచ్చి నా బల్లమీద పెట్టాడు. పేరు చదివాను.

"జాఫర్"

నా గుండె ఝల్లుమంది. వళ్ళు చల్లారిపోయింది పాతిక సంవత్సరాలకు ఆ పేరు అనుకోకుండా విన్నాను. "రమ్మను" అన్నాను. అతను వచ్చాడు మరోసారి నమస్కారంచేసి, కూర్చోమంటే ఓ నిముషం మసిగి అనక కూర్చున్నాడు.

"ఏం పనిమీద వచ్చారు" అన్నాను.

అతను కొంచెంసేపు నసిగి, తను వచ్చిన పని బయటపెట్టాడు తను బియ్యే ప్యాసయినట్టు ఎక్కడా తనకు ఉద్యోగం దొరకనట్టు, తండ్రి లేనట్టు, తల్లిని పోషించవలసిన బాధ్యత తనమీద ఉన్నట్టు చెప్పి, సభ్యతకోసం తన కనుకొలకుల్లో అతిగివున్న కన్నీటిని మధ్య వేలుతో తుడుచు కున్నాడు.

నా కళ్ళూ చెమ్మగిల్లాయి.

ఈ రకం గాథలు, కథలు నాకు కొత్తగాక పోయినా, అతను చెప్తున్నపుడు ఏదో ఒక రకమైన అనుభూతి కలిగింది నాలో. కారణం అతని పేరే నేమో! ఆ పేరుతో నా జీవితానికి కల సంబంధం, బాంధవ్యం అలాంటిది.

"సరే ఆలోచిస్తాను అప్లికేషను ఇచ్చివెళ్ళండి" అన్నాను. అతను టైపు చేయించి తెచ్చుకున్న అప్లికేషను ఫారం నా టేబులుమీద పెట్టి మరో సారి నమస్కరించి వెళ్ళిపోయాడు అప్లికేషను వైపు ఒకసారి చూసి దానిమీద పేపర్ వెయిట్ పెట్టాను. పక్కనున్న ఫైలుతీసి, ఆఫీసు పని లోకి జొరపడ్డాను నా బుర్ర మొద్దుబారింది ఆఫీసులో కూర్చో బుద్ధి కాలేదు రాత్రి గుర్తుకు తెచ్చిన గతాన్ని మళ్ళీ పునశ్చరణ చెయ్యాలని నా మనస్సు ప్రయత్నిస్తోంది

అదొక రకం మానసిక వ్యాధి.

నాకు అలాటపుడు పని చెయ్య బుద్ధి కాలేదు కుర్చీలోంచి లేచి, బయటికి వచ్చాను ఎకౌంటెంట్ వేసిన జోక్‌కి నవ్వబోతున్న వాళ్ళంతా నన్ను చూసి, తమ కార్యక్రమానికి అడ్డు వేసు కున్నారు. ఎకౌంటెంట్ ఇబ్బందిగా ముఖం పెట్టి, తను పనిలో నిమగ్నుడైనట్టు నటించి, "వాటీజ్ దిస్" అని ఒక ఫైలుని ప్రశ్నించాడు నేను తిన్నగా అతని దగ్గరకు వెళ్ళి, "నేను ఇంటికి వెళ్తున్నాను. ఏవైనా అర్జంటు కాగితాలుంటే ఇంటికి పంపండి" అని చెప్పి బయటికి వచ్చేశాను

ఇంటికి వచ్చి, బట్టలు మార్చుకుని పడ కుర్చీలో నేను వాల్చాను. మళ్ళీ నా మనస్సు స్వేచ్ఛగా గతంలోకి చొరబడింది.

"—నేను చేసుకున్న నిర్ణయం ప్రకారం మామయ్యలేని సమయాల పట్టిక తయారుచేసి, ఆ ప్రకారంగా వాళ్ళింటికి వెళ్లేవాణ్ణి. అత్తయ్య చాలా ఆదరణతో మాట్లాడేది ఆరోజు నేను వాళ్ళిం టికి వెళ్లేసరికి ఏదో పనిమీద మామయ్య రాజ మండ్రి వెళ్ళాడని చెప్పింది. అత్తయ్య ఆ పూట నన్నక్కడే భోజనం చేయమని బలవంతం చేసింది "ని కిష్టమైన కూరేదో చెప్పు చేస్తాను" అంది వెంటనే నేను "బెండకాయ" అన్నాను బోలెడు బెండకాయ కూరతో ఆనాటి భోజనం ముగి సింది. అదే నేను వాళ్ళింట్లో భోజనం చేయడం అదే ఆఖరిసారి కూడా అయ్యింది ఆరోజంతా వాళ్ళింట్లోనే గడిపి, రాత్రి సినిమాకి కూడా వాళ్ళతోవెళ్ళి, పదిన్నరకు ఇంటికి వచ్చాను అవ ధాన్లుగారు నాకోసం కుర్చీలో కూర్చొని ఉన్నారు "నీతో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడా లని వచ్చాను" అన్నారు నాతో మాట్లాడేదేమిటని ఆశ్చర్యపోయి, "చెప్పండి" అన్నాను.

"ఇది మీ గృహ సంబంధమైన విషయం అనుకో. అయినా మీ నాన్నగారికి నాకు ఉండే స్నేహంవల్ల కలగజేసుకోవలసి వచ్చింది" అంటూ ప్రారంభించారు

"నువ్వు మీ మామయ్యగారింటికి వెళ్ళడం తగ్గించాలి. తగ్గించడమేకాదు మానెయ్యాలి. మీ నాన్నగారు ఈ విషయంమీద నాకు ఇప్పటికి చాలా ఉత్తరాలు రాశారు. మీ నాన్నగారికోపం నీకు తెలియనిదికాదు. కోరి తలిదండ్రులతో వైరాలు పెంచుకోడాలు, పెట్టుకోడాలు మంచిది కాదు" అన్నారు. నాకు కోపం పెరిగిపోయింది. నన్ను అది చేయక, ఇది చేయి అనడానికియనెవరు అనిపించింది.

"ఈ విషయంలో నేను ఒక నిర్ణయానికి వచ్చానులెండి అసలు మా నాన్నగారికి, మామ య్యకు ఎందుకు వైరం వచ్చిందో మీకు తెలిస్తే చెప్పండి" అన్నాను.

ఆయన ప్రారంభించారు.

"ఆదిలో మీ మామయ్య, మీ నాన్నగారు పనిచేసే ఆఫీసులో గుమాస్తాగా ఉండేవాడు. మేనేజరుతో లాలూచీ అయి, మీ నాన్నగారిమీద ద్వేషం చూపించి, మేనేజరు మంచికోసం ఏవో చేసేవాడట. అవన్నీ నాకు సరిగా తెలియవు చివరికి వ్యక్తిదూషణ వరకూ వచ్చిందని మీ నాన్నగారన్నారు. ఆ తరు వాత మానేశారు అంతవరకు నాకు తెలుసు. నువ్వీ వూరు వస్తున్నపుడు నిన్ను మీ మామయ్య ఇంటికివెళ్ళనియ్యద్దని నాకు ఖండితంగా రాశారు. అందుకని కలగ జేసుకోవాల్సి వచ్చింది" అన్నా రాయన నేను ఇక ఆ విషయంమీద ప్రశ్నలు వేయకుండా వూరుకున్నాను

ఆ తరువాత కూడా వాళ్ళింటికి వెళ్ళడం మాన లేదు ఒకనాడు అత్తయ్య నాతో అంది ఆమాట ఇదివరకే అమ్మ అంది


"రమ పుట్టినపుడు మీ అమ్మగారువచ్చి, మా కోడలు పిల్ల ఏదీ అని, చూసి, చక్కగ ఉంది. నల్లగా ఉంటుందేమో మా అబ్బాయినివ్వం అంధా మనుకున్నాను. ఇక నాకే బెంగా లేదు మా వాడికి మంచి పెళ్లాం దొరికింది అన్నారు ఎప్పటికయినా ఆవిడ కోరిక, నా కోరిక తీరితే దేముడికి వెయి దండాలు పెడ్తాను" అంది అత్తయ్య నేను తల వూపి, వూరుకున్నాను

మరోసారి వాళ్ళింటికి వెళ్లేసరికి ఎవ్వరూ లేరు రమ ఏదో నవల చదువుతూ కూర్చుంది. నన్ను చూడ్డంతోనే కుర్చీలోంచిలేచి, "కూర్చోండి" అంది కూర్చుంటూ "మంచి నీళ్ళు కావాలి" అన్నాను. రమ లోపలకు వెళ్ళింది. మంచినీళ్ళు తెచ్చియిస్తూ, "మీ పెళ్ళటకదూ ఈ నెలం గుల్లో" అంది నేను ఉలిక్కిపడ్డాను. రమ కళ్ళల్లో నీరు నిలిచి ఉంది

"ఎవరన్నారు" అన్నాను.

"రాజమండ్రిలో సంబంధం చూశారట. మా నాన్నగారన్నారు" అంది. అందులో అబద్ధం లేదేమో ననిపించింది నాకు "చూస్తే చూడచ్చు. వాళ్ళు చూసినంతమాత్రాన్న మనం చేసుకోవాలని రూలుందేమిటి? నేను ఒకమ్మాయిని పెళ్ళి చేసు కోవాలనుకుంటున్నాను ఆమె ఒప్పుకుంటే చేసు కుంటాను. లేకపోతే అంతే" అన్నాను. రమ కళ్ళు

45 వ పేజీ చూడండి



7-5-1965 శుక్రవారం మొదలు 13-5-1965 గురువారం వరకు.

మేషం : ఆదాయం మామూలుగానే ఉన్నా, అన్ని వ్యవహారాలు మీరు అనుకొన్నట్లుగా నెరవేరడం వలన యీవారం సంతృప్తికరంగా ఉంటుంది ఇంతవరకు కొన్ని వ్యవహారాల చిక్కుల్లో ఉండి పోయిన డబ్బు యిప్పుడు చేతికి అందుతుంది వృత్తిలో పెద్ద ఆశలు పెంచుకొనడంవలన ప్రయోజనం లేదు. ఉద్యోగంలో మీపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి వ్యాపార రీత్యా చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి ఆరోగ్యం బాగానే ఉంటుంది మిత్రులను కలుసుకొంటారు

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు కొద్ది మార్పులతో నెరవేరుతాయి సాంఘిక వ్యవహారాల్లో ప్రముఖపాత్రను నిర్వహించగలరు

వృషభం : ఈవారం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది వృత్తి వ్యాపారాల్లో యెదురుచూడని ప్రోత్సాహం లభిస్తుంది వ్యాపారంలో ఆదాయము, వ్యయముకూడా పెరుగుతాయి. వృత్తిలో మీకు ముస్ముందు బాగా ఉపయోగించగల పరిచయాలు లభిస్తాయి ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నా, భారీ వ్యవహారాల్లో తొందరపడడం తగదు ఉద్యోగంలో యిదివరకు పైటివారితో యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి సాంఘిక వ్యవహారాల్లో మీశక్తి సామర్థ్యాలు పదిమంది దృష్టిని ఆకర్షిస్తాయి

స్త్రీలకు— ఆరోగ్యం యిదివరకటికంటే బాగా ఉంటుంది బంధువుల వ్యవహారాల్లో చికాకులు యేర్పడడంవలన మానసికాందోళన కలుగుతుంది

మిథునం : ఆదాయం బాగానే ఉంటుంది కాని ప్రతి వ్యవహారంలోను యేవో చికాకులు కలగడం వలన యీవారం అంతబాగా కన్పించదు భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి ఉద్యోగంలో మీపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది రాజకీయ వ్యవహారాల్లో మీ ఆశయాలు ఫలిస్తాయి ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది దైవకార్యాలు నిరాటంకంగా నెరవేరుతాయి

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాల్లో అనవసరమైన అడావుడి కలుగుతుంది సాహిత్యకళా రంగాల్లో మీకృషి రాణించడానికి అవకాశాలు లభిస్తాయి

కర్కాటకం : గ్రహబలం అనుకూలంగా ఉంది మీరుయిదివరకు యెంత ప్రయత్నంచేసినా నెరవేరని వ్యవహారాలు యిప్పుడు సులువుగా నెరవేరుతాయి వృత్తిలో పోటీవారితో పోటీ చాలవరకు తగ్గిపోతుంది వ్యాపారంలో ఆదాయమూ అంతస్తూ కూడా పెరుగుతాయి సాహసముతోకూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి కోర్టు వ్యవహారాల్లో ప్రతిపక్షాల వాదం బలహీనపడే సంఘటనలు జరుగుతాయి కొంతమంది వ్యక్తులు మంచిమాటలతో మిమ్మల్ని సమ్మంవచ్చే వ్యవహారాల్లోనికి దించడానికి ప్రయత్నం చేస్తారు సజ్జనసాంగత్యం లభిస్తుంది

మి	మే	శ్యా	మి
బు	శ కు	గు రా	
ర	వారఫలం		చం
	మహేష్		కు
	కే		

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది సంతానానికి సుఖసంతోషాలు లభిస్తాయి. అలంకార వస్తువులు కొంటారు

సింహం : వారం ప్రారంభంలో అంతబాగా ఉండదు కాని రానురాను అన్నివ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి వ్యాపారంలో క్రమాభివృద్ధిని సాధించగలరు వృత్తిలో కొన్ని వ్యవహారాలు లాభదాయకంగా కన్పిస్తాయి కాని వాటిని పూర్తి చేయడానికి చాలా శ్రమపొందవలసి వస్తుంది ఉద్యోగంలో అధికారులతో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా, తరువాత మీఅభిప్రాయాలే సరియైనవని రుజువుకావడంవలన యితోధికమైన గౌరవాన్ని పొందగలరు ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు ప్రయాణాలు లాభిస్తాయి

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి శుభకార్యాలు విషయంలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి

కన్య : ఈవారంకూడా అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు వ్యాపారంలో మీకు యింతవరకు సహాయంగా ఉన్న వ్యక్తులకు కొన్ని చికాకులు రావడంవలన మీకు కూడా యిబ్బంది కలుగుతుంది మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు కొంచెం అనుకూలంగా ఉంటాయి వారం మధ్యలో అనవసరమైన వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడివస్తుంది రాజకీయ వ్యవహారాల్లో ఊహించని సంఘటనలు జరగడంవలన మీకార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది కళాకారులకు మంచిసమయం.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉన్నా, కొంచెం బలహీనత కన్పిస్తుంది వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : వృత్తి వ్యాపారాల్లో కార్యసాధనకోసం మీకు అంతగా యిష్టంలేని వ్యక్తులతో సన్నిహితంగా ప్రవర్తించవలసిన అవసరం యేర్పడుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన లాభదాయకమైన వ్యవహారాలను కూడా వదలుకోవలసి వస్తుంది వృత్తిలో పోటీవారి పోటీ తగ్గగల సూచనలు ఉన్నాయి ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది సాహిత్యకళా రంగాల్లో మీకృషికి ఆటంకాలు రావచ్చును వారం ప్రారంభంలో చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. సంతానానికి అనారోగ్యం చేయువచ్చును.

ఈ వారం ధరలు

అపరాల ధరలు వారం ప్రారంభంలో తగ్గి వారాంతానికి కొంచెం పెరుగవచ్చును. బెల్లం ధరలో ఒడుదుడుకులు రాగల సూచనలు ఉన్నాయి. చింతపండు ధర పెరుగుతుంది. నూనె, నువ్వుల ధరల్లో పెద్ద మార్పులు రావు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది బంధుమిత్రులను కలుసుకొంటారు పుణ్యకార్యాలు చేస్తారు

వృశ్చికం : మీరు గత వారం ప్రారంభించిన వ్యవహారాలను యిప్పుడు పూర్తి చేయుగలరు. వ్యాపారంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభించగల సూచనలు ఉన్నాయి వృత్తిలో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడంవలన ఆదాయం పెరుగుతుంది ఉద్యోగంలో మీకు ముస్ముందు ఉపయోగించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి కోర్టు వ్యవహారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది పోటీవారిలో గౌరవం లభిస్తుంది విలాసవస్తువులు కొంటారు. ఉద్యోగినులకు యోగవంతమైన సమయం

ధనుస్సు : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడుతాయి గాని రానురాను అన్నివ్యవహారాలు అనుకూలంగా మారుతాయి వ్యాపారంలో యితరుల మీద ఆధారపడి యేవ్యవహారమూ ప్రారంభించడం తగదు అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాల్లో కొత్త సమస్యలు రావచ్చును ఉద్యోగంలో యితరులు చేసిన పొరబాట్లవల్ల మీరు కూడా యిబ్బంది పొందవలసి వస్తుంది సాంఘిక కార్యక్రమాలు మీరు అనుకొన్నంత బాగా ఉండవు.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఎవరితోను మాటపట్టింపులు పనికిరావు

మకరం : ఇతరుల దృష్టిలో యీవారం మీకు యోగవంతమైనదే కాని మీకు మాత్రం అంత సంతృప్తికరంగా కన్పించదు ఎప్పుడూ పదిమంది మీతో తిరగడం అందరూ మీమాటకు ఓహో

ఆపడం జరుగుతుంది కాని దానివల్ల మీకు ఒరిగేది యేమీ ఉండదు కొంతమంది మిత్రులు మీకు సహాయం చేద్దామని ప్రయత్నించినా, చేయలేని పరిస్థితి యేర్పడుతుంది వారాంతానికి మాత్రం అన్నివ్యవహారాల్లోను ప్రయోజనకరమైన మార్పులు వస్తాయి సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి సాహిత్యకళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉన్నా, మానసికాందోళన కలగవచ్చును సంతోషకరమైన వార్తలను వారాంతంలో వింటారు

కుంభం : వారం ప్రారంభంలో బాగా ఉన్నా వారాంతంలో చికాకులు యేర్పడతాయి కాబట్టి వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన కార్యక్రమాలు తొందరగా పూర్తి చేయడం మంచిది వ్యాపారంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి వృత్తిరీత్యా చేయవలసిన దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. మీరు యిదివరకు చేసిన వాగ్దానాల వల్ల ఆర్థికంగా యిప్పుడు ఒత్తిడి వస్తుంది ఉద్యోగంలో మీపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా

వారఫలం

ఉంటాయి ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కొంచెం కార్యభారం పెరుగుతుంది బంధువర్గాల్లో గౌరవం బాగా ఉంటుంది

మీనం : వృత్తి వ్యాపారాలు ప్రశాంతంగానే ఉన్నట్లు కన్పిస్తాయి గాని మీరు యేమాత్రం యేమరుపాటుగా ఉన్నా, నష్టం వస్తుంది ఆదాయం మామూలుగానే ఉన్నా రావలసిన డబ్బు సమయానికి అందడంవలన అన్నికార్యక్రమాలు సులువుగా నెరవేరుతాయి. సాహసముతోకూడిన వ్యవహారాల్లో యితరుల జోక్యంవలన నష్టం వస్తుంది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి భారీయెత్తున చేసే వ్యవహారాల్లో ప్రయోజనం కంటే ప్రయాస అధికంగా ఉంటుంది ఉద్యోగంలో మీపరిస్థితి వారాంతంలో బాగా ఉండదు స్వల్ప అనారోగ్యం చేస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది ప్రయాణాలోచనలు చేస్తారు దైవకార్యాలు నెరవేరుతాయి ★

జన్మదినఫలం

మే-7

కొన్ని వ్యవహారాల్లో యేర్పడే అనిశ్చిత పరిస్థితి వలన వృత్తి వ్యాపారాల్లో మీరు ఆశించినంత అభివృద్ధిని సాధించలేకపోయినా, మొత్తంమీద యీ సంవత్సరం గతసంవత్సరంకంటే అనుకూలంగా ఉంటుంది. వ్యాపారంలో సంవత్సరాంతంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందక సంవత్సరం మధ్యలో చాలయిబ్బందికి గురికాగలరు వృత్తిలో మీకు కొంతమంది మిత్రుల సహాయం లాభిస్తుంది ఉద్యోగంలో మీకు అనుకూలంగా చిన్నచిన్న మార్పులు వస్తాయి స్థిరాస్థి వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండవు ఆరోగ్యం బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి విహారయాత్రలు చేస్తారు విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు సాహిత్య కళారంగాల్లో కృషి చేసే వారికి మంచిసమయం.

మే-8

వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉన్నా, యింతవరకు మీకు సన్నిహితంగా ఉన్నవ్యక్తులతో భేదాభిప్రాయాలు రావడంవలన యీ సంవత్సరం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును వ్యాపారంలో మీకంటే పెద్దలుకూడా మీఅభిప్రాయాల్ని గౌరవిస్తారు వృత్తిలో నూతనావకాశాలు లభించవచ్చును వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకొన్నంత బాగా ఉండవు ఏదో ఒక విధంగా డబ్బు యెప్పుడూ చేతిలో ఉండడంవలన యిబ్బందిలేకుండా అన్నివ్యవహారాలు నెరవేరుతాయి ఉద్యోగంలో సాటివారి అసూయకు గురికాగలరు స్వల్ప అనారోగ్య సూచనలు ఉన్నాయి సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు

మే-9

ఈ సంవత్సరం మీరు జరిపే వ్యవహారాలవల్ల వెంటనే ప్రయోజనంలేక పోవచ్చును గాని ముమ్ముందు తగిన ప్రతిఫలాన్ని పొందగలరు వ్యాపారంలో మీమంచితనాన్ని ఆసరాగా తీసికొని కొంతమంది వ్యక్తులు అక్రమ లాభాన్ని పొందడానికి ప్రయత్నం చేస్తారు భాగస్వాముల తోకలసి చేసే వ్యాపారాల్లో సంవత్సరం మధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి ఉద్యోగంలో స్థానచలనమునకు అవకాశం ఉన్నది రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలను ప్రారంభించి విజయాన్ని సాధించగలరు ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో అనవసరమైన వ్యయం జరుగుతుంది తీర్థయాత్రలు చేస్తారు విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు అనుకూలంగా ఉంటాయి ఇంజనీర్లకు కళాకారులకు యోగవంతమైన సమయం

మే-10

ఇదివరకు యేవో కారణాలవలన కొంతమంది సన్నిహితులతో యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాల్లో మిత్రుల సహకారంతో అభివృద్ధిని సాధించగలరు వ్యాపారంలో సంవత్సరం మధ్యలో ఆకస్మిక ధనలాభం కలుగుతుంది వృత్తిలో మీరు దూర ప్రయాణాలు చేసి కార్యసాధన చేయగలరు ఉద్యోగంలో ఉన్నతస్థానం కోసం మీరు చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబంలో శుభకార్యాలమూలంగా ధనవ్యయం జరుగుతుంది. సంతానానికి సుఖసంతోషాలు లభిస్తాయి. విజ్ఞానిక రంగాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. విద్యార్థులు మంచిమార్కులతో కృతార్థులు కాగలరు

మే-11


ఈ సంవత్సరం అంతబాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. మీరు యెంతోకృషి చేసి ఒకదారికి తెచ్చిన వ్యవహారాల్లోకూడా ఫలితం చేతికి రాబోయేసరికి యేవో ఆటంకాలు రావడం వలన మీరు నిరాశ, నిస్పృహలకు గురికాగలరు. వ్యాపారంలో యిదివరకు మీవల్ల ఉపకారం పొందిన వ్యక్తులే యిప్పుడు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు వృత్తిలో కష్టం మీద యథాతథస్థితిని కాపాడుకొంటారు ఉద్యోగంలో అకారణంగా అధికారుల మందలింపులకు గురికాగలరు సంవత్సరాంతానికి మాత్రం కొంచెం అనుకూల పరిస్థితి యేర్పడుతుంది ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని కాలుజారి పడడం వంటి ప్రమాదాలు కలగవచ్చును విద్యార్థులు మొదటనుంచి శ్రద్ధగా చదవడం మంచిది.

మే-12

ఈ సంవత్సరం జీవితంలో చాలా ముఖ్యమైనది. దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి అన్నట్లుగా మీ భవిష్యదభివృద్ధికి తోడ్పడే దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు జరపడానికి అనువైన సమయం మీరు యెంత జాగ్రత్తగా ఉన్నా కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన వ్యయం జరుగుతుంది కాని మొత్తంమీద ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. భాగస్వాములతోకలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది ఉద్యోగంలో మీకు అనుకూలమైన మార్పులు వస్తాయి బంధువుల వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది విద్యార్థులకు క్లాసుమారగల సూచనలు ఉన్నాయి.

మే-13

ఈ సంవత్సరం శుభా శుభమిశ్రమంగా ఉంటుంది, ప్రయత్నించిన ప్రతి వ్యవహారంలోను యేదో ఒక ఆటంకం యేర్పడవచ్చును కాని సమయానికి కొంతమంది మిత్రుల సహాయం లభించడం వలన చాలవరకు అనుకూలతను సాధించగలరు వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా రానురాను ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందక అప్పుడప్పుడు యిబ్బంది కలుగుతుంది వృత్తిలో సంవత్సరాంతంలో నూతనావకాశాలు లభించవచ్చును. ఉద్యోగంలో మీపరిస్థితి సంవత్సరం ప్రారంభంలో కంటే సంవత్సరాంతానికి బాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో గౌరవం బాగా ఉంటుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది విద్యార్థులకు మార్చి పరీక్షలు అనుకూలంగా ఉంటాయి. ★



SHB2.NGB-89.TEL

శ్రుతి తప్పిన వీణ



గాలిపూడి రాజ్యలక్ష్మీ రాఘవ్

"ప్రాణనాథా ప్రభూ పాడూ
పాట నీ మనసూ కరుగువా!"

గాంధర్వాన్ని ఆలాపించటానికి వచ్చినా వెలిసిన శిలలా ఆమె నన్నని అతి మధురమైన కంఠం పలికింది. అప్రయత్నంగా తలెత్తి 11 వ నెంబర్ బెడ్‌వైపు చూశాను పాలిపోయిన చెక్కిళ్ళమీద బాష్పధారలు! కళ్ళల్లో అంతులేని వేదన!!

నా మనసు ఆర్ద్రమైపోయింది "ఆమె ఎవరు? ఎందుకలా కుమిలిపోతుంది?? ఆమె బాధ ఏమిటి??? ఆమె కెవరూలేరా????" ఇలాంటి ప్రశ్నలు నాలో నాల్గు రోజులనుండి చెలరేగుతున్నయ్. నాల్గు రోజుల క్రిందట ఉదయం డ్యూటీలో ప్రవేశిస్తూనే ఆమెని చూడగానే నాలో ఒక విధమైన సంచలనం కల్గింది పరీక్షగా చూశాను. ఆమె శరీరం తెల్లగా— అతి తెల్లగా ఉంది. విశాల సుందర నేత్రాలు ఏదో పోగొట్టుకున్నట్టు శూన్యంగా ఉన్నయ్ అతి బలహీనంగా— దీన మూర్తిలా ముడుచుకుని కూర్చుని ఉంది ఏవో ప్రశ్నలు అడగాలనిపించింది సమయం కాదను కుని మిన్నకున్నాను ఏవో జ్ఞాపకాలు తెచ్చు కోవటం, వివరీతంగా దుఃఖించటం, మధ్య మధ్య దగ్గు తెరలు— వీటి నడుమ వీనుల విందుగా— అతి మధురంగా పాటలు! చిత్రం చూస్తున్న దానిలా నాలో అంతులేని ఆశ్చర్యం ఆమె ప్రవర్తన నాలో కుతూహలాన్ని రేపింది నా ఆలోచనలకు అంతరాయం కల్గింది

"కనుల నీరు నిండెనోయి
కాంచలేను నీ రూపము
కనుల కొక్కసారి నీవు
కనుపించుము దేవదేవా!"

పాటతో మనసు లీనమయింది శరీరమంతా ఒక రకమైన విద్యుత్తు ప్రవహించింది ఆ గొంతులో ఎంత తియ్యదనం! పాటలో ఎంత కమ్మదనం!!

ఆమె సమీపానికి వెళ్లాను ధైర్యంచేసి సాధ్యమైనంత మృదువుగా అడిగాను "చూడండి! మీ పేరేమిటి?"

"ప్రవీణ" అన్నది సహజంగానే.

"మీకెవరూ లేరా?" అనువయంగా అడిగాను

ఆమె నయనాల్లో నీళ్ళు చిప్పిల్లాయ్.

"లేరు!"

ఆమె కన్నీళ్ళుచూసి నా మనసు చివుక్కుమంది గతం జ్ఞప్తికితెచ్చి బాధ పెట్టానేమోనని!

ఏదో అడగాలని నోరు విప్పబోయాను ఎడ తెరపిలేని తుఫానులా, సుడిగాలిలా, ప్రాణాల్నితోడే దగ్గు ఆమెను ఉక్కిరి బిక్కిరి చేసింది నీరసంగా కళ్ళు మూసుకుంది కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచిపోయినయ్ మళ్లీ పాట మొదలు పెట్టింది తిరిగి ఆమెవైపు పరిశీలనగా చూశాను పిక్కిన చెక్కిళ్ళు, బలహీనంతో మరీ పెద్దవైన నేత్రాలు! ఎంతమంది పేషంట్లు లేరు? ఎందుకలా నన్ను ఆకర్షిస్తోంది! ఏమిటీ అనుబంధం!" ఆలోచనల్లోంచి తేరుకుని డ్యూటీలో లీనమయ్యాను మర్నాడు నాకు నైట్ డ్యూటీ

ఆమెకు మందు ఇచ్చాను నిశ్శబ్దంగా త్రాగింది. అందరూ నిద్రలో జోగుతున్నారు. కుర్చీ కిటికీ ప్రక్కగా వేసుకుని ప్రకృతిని తిలకిస్తూ కూర్చున్నాను. వెన్నెల విశ్వ ప్రపంచాన్ని మత్తుతో తడుపుతోంది. తెల్లబడి—బరువెక్కిన—విసురుగా కదిలే మేఘాల్ని దాటుతూ ఆకాశం నడుమ రంగ వల్లికలా మెరుస్తోంది చందమామ దూరాన చెట్లకొమ్మలు మైకంగా కదులుతున్నయ్ వెన్నెలకిరణాలు ఫౌంటెన్స్ జలలు కొడుతున్న నీటిలో ప్రతిఫలించి వింతగా మెరుస్తున్నయ్ వెన్నెల మనస్సు నాహ్లాదపరుస్తోంది.

"ఈ వెన్నెల నీడలో
నీ కన్నుల జాడలో"

కోకిల స్వరంతో ఆమె తన్మయత్వాన్ని వెద జల్లుతూ పాడుతోంది నా చూపు లామె వైపు మరలినయ్ ఆమె నిద్రించటంలేదు జాలీను నానుకుని కిటికీలోంచి బయటకు చూస్తూ మధురంగా పాడుతోంది అంతలోనే గుండెలదిరేటట్లు, ప్రక్కటెముకలు కదిలేటట్లు, గొంతు బొంగురు పోయేటట్లు— ఖంగ్ ఖంగ్! దగ్గు ముమ్మరంగా వచ్చింది చైర్ ఆమె బెడ్ సమీపానికి వేసుకున్నాను. ఆమె హృదయాన్ని మృదువుగా నిమిరి ఉపశమన కల్పించాను "మీ రిలా బాధతో పాటలు పాడవద్దు! మనశ్శాంతికోసం ప్రయత్నించండి. వెనుకటివన్నీ ఒక కలలా భావించుకోండి! సాధ్యమైనంత ప్రశాంతత అలవర్చుకోండి! పాటలుపాడి ప్రయాస పడవద్దు!" మృదువుగా మందలించాను ఆమె నా వంక జాలిగా— దీనంగా చిరుకోపంగా చూసింది "మీరూ ఆ మాటే అంటారా? వద్దనకండి! పాటలు పాడకుండా ఉండలేను. అది నాకు అసాధ్యం! నన్నలా నిర్బంధించకండి!"

ఏదో వేదన తొంగిచూసిందా మాటల్లో

"ప్రవీణా! నీ బాధ ఏమిటమ్మా?"

"వింటావా నర్స్! నా విషాద గీతాల్లోని అప శ్రుతులు విని భరించగలవా? లేదు—నిన్ను బాధ పెట్టలేను!" బాధతో అనహాయంగా అన్నది

"ఆవేశం చెందకు ప్రవీణా! నీకు చెప్పాలని అన్పిస్తే చెప్పు!"

ప్రవీణ నవ్వింది. నీరసమైన ఆ నవ్వులో ప్రత్యేకమైన అందం ఉంది. ఆమె చెప్పిన కథ! తన జీవిత వ్యథ!! ఇది—

* * *

రేడియోలో మధురంగా పాడుతోంది ప్రవీణ! ఆసక్తిగా వింటున్నాడు కరుణాకరం

"ఎక్సలెంట్! సుపర్బ్!! మార్వలెస్—" అతని నోటినుండి అప్రయత్నంగా వెలువడుతూన్న ఈ మాటలు— కొన్ని నిమిషాలు వెనక్కు నడిచాయి

మధుర స్రవంతి ఆగిపోయింది "ఇంతవరకూ పాడినవారు ప్రవీణ" రేడియో చెబుతోంది

"ప్రవీణ! ఎంత చక్కని పేరు! పాటల్లో ఎంత ప్రావీణ్యం ఉన్నదీ మనిషెలా ఉంటుందో! కోకిలలా పంచమ స్వరంలో ఎంత తీయగా పాడింది" ఆమె గురించి ఆలోచించకుండా ఉండలేకపోయాడు.

"ప్రవీణగారు రాత్రి 8 గంటలకు మరికొన్ని పాటలు పాడుతారు"

రేడియోలో పలికింది ఓ కంఠం!

"ఆ సమయంలోవెళ్లి తను కల్సుకుంటే? కంఠంలా మనిషి కూడా అద్భుతంగా ఉంటుందేమో? వెళ్లాలి! తప్పకుండా వెళ్లి ఆమె పరిచయం చేసుకోవాలి! ఎన్ని పాటలు వినలేదు! ఈమె గొంతులోని మార్దవం ఎవరికున్నది ఒక్క క్షణంలోనే తన్ని ఎంతగా ఆకట్టుకున్నది"

రాత్రి 8 గంటలైంది. అతను రేడియో స్టేషన్‌కు వెళ్ళాడు తన్మయత్వంతో వింటూ కూర్చున్నాడు ఆమె కార్యక్రమం ముగించుకొని వచ్చింది

"కంగ్రాట్యులేషన్స్! చాలా అద్భుతంగా పాడారు!!" అభినందనల వర్షం కురిపించారు అక్కడవున్న మరికొంతమంది అందరికీ కళ్ళల్లో కృతజ్ఞతను చిందిస్తూ "థాంక్స్!" అన్నది ఆమెవెంట మరో సుందరి ఉన్నది

వారిరువురు బయల్దేరారు!

వాళ్లను వెంబడించాడు కరుణాకరం

ప్రసంగం ఎలా ప్రారంభించాలా అని కొన్ని క్షణాలు తత్తరపడ్డాడు ధైర్యం కూడదీసుకొని మెల్లగా అన్నాడు ప్రవీణతో—

"మిమ్మల్నెలా అభినందించాలో అర్థం కావటం లేదు మీకు మంచి భవిష్యత్తు ఉన్నది మీ స్వరంలోని తియదనం ఇంతవరకు నే నెక్కడా వినలేదు!"

"మెనీ థాంక్స్!"

కొన్ని క్షణాలు మౌనంగా నడిచారు

ప్రవీణ ప్రక్కనవున్న అమ్మాయి అన్నది

"ఈ మాటలు చెప్పటానికి చాలాదూరం శ్రమపడి వచ్చినట్లున్నారే?"

"శ్రమ ఏముంది? నా మనసులోని ఉత్సాహం— ఆత్రం నన్నలా రప్పించింది ఇంతకీ మీరు ఆమెకు ఏమవుతారు?"

"ఫ్రెండ్‌ను నాపేరు నర్మద"

"నన్ను కరుణాకరం అంటారు. బాంక్‌లో పని చేస్తున్నాను" తన్ను తనే పరిచయం చేసుకున్నాడు

ప్రవీణ పెదవులమీద నవ్వని చిరునవ్వు లీలగా కన్పించి మాయమైంది

"దయచేసి మా ఇంటికివచ్చి మా ఆతిథ్యం స్వీకరిస్తారా?" అతను ఆహ్వానించాడు

ఆశ్చర్య పరిపూర్ణ వదనంతో అతనివైపు చూసిం దామె ఆమెను నిశితంగా పరిశీలించాడు కరుణాకరం బంగారుకాంతులీను శరీరం— విశాల విస్ఫారిత నేత్రాలు ఇంతకంటే ప్రత్యేకమయిన ఆకర్షణ వేరే ఏమీలేదు తను అనుకున్నట్లు మెరుపు వెలుగుకాదు! బొద్దుగాఉంది నర్మదను పరికించాడు గులాబిరంగు ఛాయ, చారడేసి కన్నులు, తీరైన ముక్కూ, చిదమ గొట్టినట్లువున్న పెదాలు అత్యంత సౌందర్యవంతంగా ఉన్నదామె నర్మద అతన్ని చురుగ్గా చూడటం గమనించి చూపులు మరల్చుకున్నాడు

"నా మాటకు సమాధానం చెప్పనేలేదు"

"మీ అడ్రస్ ఇవ్వండి! మాకు వీలున్నప్పుడు వస్తాం!" నర్మద

"నెక్స్టువర్సెంట్ వచ్చే ఆదివారం వస్తాం లెండి" ప్రవీణ అన్నది.

"థాంక్స్!"

దారి చీలింది.

* * *

శ్రుతి తప్పిన వీణ

అన్న ప్రకారం—ప్రవీణా, నర్మదా, కరుణాకరం ఇంటికి వచ్చారు. అంతమటుకూ వాళ్ళ కోసమే వెయిట్ చేస్తున్న కరుణాకరం వాళ్ళ ఇంట్లోకి ప్రవేశించగానే వికసించిన వదనంతో ఆహ్వానించాడు. ముగ్గురూ సోఫాల్లో ఆసీనులయ్యారు.

"నా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు మీకు ఎలా కృతజ్ఞత తెలియపరచాలో......"

"ఏమీ ఫరవాలేదు." ప్రవీణ చిరుదరహాసంతో అడ్డు వచ్చింది. కొద్దిసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు.

"మీరేం చదువుతున్నారు?"

"పి. యు. సి. ప్యాసయాము ఇద్దరమూ—వీణ చదువు ఆర్థిక ఇబ్బందులవల్ల అంతటితో ఆగిపోయింది. నేను బియస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను" నర్మద అన్నది.

కరుణాకరం లోపలి కెళ్లివచ్చాడు. కొన్ని క్షణాల తర్వాత నీరజ ట్రేలో కాఫీ—టిఫెన్ పట్టుకుని వచ్చింది. నీరజని వాళ్లకు ఇంట్రడ్యూస్ చేశాడు. "మా కజిన్ సిస్టర్! ఎం. బి. బి. యస్. ఫోర్త్ ఇయర్ కాకినాడలో చదువుతూంది. శెలవులకు హైద్రాబాద్ చూసిపోదామని వచ్చింది."

ఇద్దరూ నమస్కరించారు.

వాళ్లిద్దర్నీ పరిచయం చేశాడు నీరజకు.

ప్రతివందనంచేస్తూ అన్నది నీరజ.

"గ్లాడ్ టు మీట్ యూ."

కొన్ని నిమిషాలు మౌనంగా దొర్లాయి.

నీరజ ప్రవీణని పాట పాడమని కోరింది. ప్రవీణ మొహమాట పడలేదు— ఒక చక్కని గీతం ఆలపించింది.

కోకిల పాటా, సెలయేటి కలవరం—వెన్నెల చల్లదనం—మల్లెపువ్వు పరిమళం—సవరించిన వీణా తంత్రుల మోతా—గంగా ప్రవాహ ధ్వనీ—లేకువ నవ్వడీ—అన్నీ కల్పి—కాకపోతే విడి విడిగా—మధురంగా— మనోజ్ఞంగా— తేనె సోనలా ఆమె కంఠం మెలికలు తిరిగింది. నీరజ చటుక్కున లేచి ప్రవీణ చేయి పట్టుకుని, "అద్భుతం! సాక్షాత్తూ మీరు అపర సరస్వతే!" మన్నితంగా నొక్కుతూ అభినందించింది. ప్రవీణ మనస్సు నేదో స్వచ్ఛత ఆవహించినట్లయింది. నీరజ మృదు వచనాలు ఆమెకు ఎంతో హాయిగా ఉన్నయ్. మెరిసే కళ్లతో కృతజ్ఞత తెల్పింది.

ఇరువురూ నిష్క్రమించారు.

ఆ తర్వాత కరుణాకరం ప్రవీణనీ— ఆమె కంఠస్వరాన్నీ మర్చిపోలేకపోయాడు. దానికి తగ్గట్లు ఆమె ఒకసారి పబ్లిక్ గార్డెన్స్‌లో— మరోసారి గండికోట చెరువువద్ద తటస్థించింది. వారిద్దరి మధ్య చనువు ఏర్పడింది. సన్నగా తెల్లగాఉండే కరుణాకరం ఆమెని ఆకర్షించాడు. ఒకరోజు పబ్లిక్ గార్డెన్స్‌లో అడిగాడు. "ఇవాళ సాగర్‌లో మంచి హిందీ పిక్చర్ ఆడుతోంది. వెళ్దాం. వస్తారా?"

ఆమె ఏమాత్రం సంకోచించలేదు. ఇద్దరూ సినిమాకెళ్లి ఒకే రిక్షా ఎక్కివచ్చారు. ఆమెని ఇంటి వద్ద దింపి అతను వెళ్లిపోయాడు.

ఇదంతా గమనిస్తున్న నర్మద ఒకరోజు నిలదీసి అడిగింది—"నీ ప్రవర్తన నీకేమైనా అర్థమవుతోందా? ఇదంతా అనాలోచితంగా చేస్తున్నావా? కావాలనా? ఎంతమటుకూ ఉండాలో అంతవరకే! ఇలా సినిమాలూ— షికార్లూ ఏమిటి ప్రవీణా?"

"ఇష్టపడి కావాలనే చేస్తున్నాను. నే నతన్ని ప్రేమించాను!"

"ప్రేమా? ప్రేమంటే ఏమిటి? ఇలా అనటం అందరికీ రివాజయిపోయింది."

"ఏమిటి అంటే ఏం చెబుతాను? అనుభవైకవేద్యం."

"పిచ్చిగా మాట్లాడకు! ప్రేమంటే పుస్తకాల్లోదీ—సినిమాల్లోదీ కాదు! అవి కేవలం వినోదం కోసం సృష్టించబడ్డవి. ఇది నీ జీవిత సమస్య! నీకు నీ తండ్రి ఉన్నాడు. ఆయన ఉద్దేశంతో పనిలేదా?"

"నాన్న నా మాట ఎన్నటికీ కాదనరు! హర్షిస్తారు."

"నీకోసం వేరెవరుని వెతికి ఉంచారేమో?"

"నా ఇష్టంలేకుండా నాన్నేమీ చేయరు. అయినా ప్రతి మనిషికీ స్వతంత్రం ఉన్నది—ఆలోచించుకునే శక్తి ఉన్నది—నిలబడగల ధైర్యం ఉన్నది—అన్నిటినీ మించిన ఆత్మ విశ్వాసం ఉన్నది. తన మనసుకు నచ్చిన వ్యక్తిని వివాహమాడటం అనుచితం కానేరదు. గుడ్డిగా తల్లిదండ్రులకు నచ్చిన వరుని పెండ్లాడటానికి ఇప్పుడెవరూ పసికందులు కారు."

"తల్లిదండ్రులు చేసిన పెళ్లిళ్లు గుడ్డిగా ఉన్నాయా! ఈనాటి ప్రేమ వివాహాలు సవ్యంగా ఉన్నాయా ?—ఈ విషయంలో నా మనస్సు చాలా రోజులనుంచి ఆలోచిస్తోంది. పాత— క్రొత్తల— విభేదం గురించి విశదంగా యోచిస్తే ఈనాడు ఘనకార్యం చేశాం అనుకునేవారే తప్పటడుగు వేస్తున్నారు. పూర్వులు అనగా కొన్ని దశాబ్దాల క్రిందట— నీ వన్నట్లు పసిపిల్లలకే పెళ్లిళ్ళు చేసేవారు. అది అన్యాయమే !— ఆ అన్యాయాన్ని కొందరు మహాపురుషులు నిషేధించారు. కొన్నాళ్లకు ఆ చట్టం సమసిపోయింది. ఆ తర్వాత కన్యకు యుక్తవయసు వచ్చాకనే వివాహాలు జరుగుతున్నయ్‌గా, ఆ వివాహాల్లో ఏది అపసవ్యమో ఉదహరించు ! తల్లిదండ్రులు బిడ్డల క్షేమం ఆశిస్తారని అనుకోవటంలో ఏమాత్రం సంశయం లేదు !— ఈమాట నీవూ ఒప్పుకుంటావు. తన బిడ్డ సుఖపడాలనే ఆశతోనే తమకు నచ్చిన సంబంధము చేస్తారు. అలాగే సుఖపడుతున్నారు కూడా! —ఈనాడు ప్రేమంటూ బయల్దేరిన వారంతా అంతకంటే ఏ ఆనందం అనుభవిస్తున్నారు ? కొంచెం విపక్షత, విచక్షణతో ఆలోచిస్తే వాళ్లకున్న అన్యోన్యత ఇప్పటివారిలోనే లోపిస్తున్నది—దీని కంతకూ కారణం ఏమిటో తెలుసా?—

పెద్దలు ఆశీర్వదించి—పెళ్లిచేసిన యువతీ యువకులు పెళ్లి చేసుకున్న తర్వాత ప్రేమించుకుంటున్నారు. ఆ ప్రేమ స్థిరమైనదీ, ఎన్నటికీ చెదరనిదీ, అతి నిర్మలమైనదీని. మనసు ఒకే ఒక వ్యక్తికి హృదయపూర్వకంగా అర్పిస్తారు !— ఆ మనసులో మరొక వ్యక్తికి స్థానం ఉండదు. ఈనాడో ? అందరిలో అతితెలివి ప్రబలింది. "ప్రేమించాం" అంటారు. నిజంగా మనోవాక్కాయకర్మలా అతన్ని ప్రేమిస్తున్నారా ? ఆమాట వారి ఆలోచనల్లోకి దూరదు ! ఒక అందమైన యువకుడి అందానికి తమ హృదయం అర్పిస్తారు. మరొక ఉన్నత విద్యావంతుడి విద్యకు

ఆమె హృదయంలో స్థానం లభిస్తుంది ఆగర్భ శ్రీమంతుడి 'శ్రీ' కి తమ మనసును కైంకర్యం చేస్తారు. ఇలా రకరకాలుగా తమ హృదయాన్ని కొన్ని ముక్కలుచేసి తలా కాస్త పంచి ఇస్తారు సర్వస్వం ఒకే వ్యక్తికి ఇచ్చామనుకుని తృప్తి చెందుతారు. నిజానికి ఇది జరిగేది ! ఉన్న హృదయం కాస్త ముక్కలైపోగా ఆమెకు మిగిలింది ఏమిటి ? శూన్య హృదయం

ప్రతి మనిషికీ ఏదో ఒక లోపం ఉండటం సహజం స్త్రీ కోరుకున్నట్లు ఒక మనిషిలోనే అందం, సమయం, విద్య, అనురాగం, సహృదయత, హోదా, సంపద ఉండవు కదా ! చివరకి ఆమె ఏదో క్వాలిఫికేషన్ ఉన్న వ్యక్తినే చేపట్టక తప్పదు ఆమె కోరుకున్నవీ, అనుకున్నవీ అతనిలో శూన్యం పెళ్ళికాకముందు తన స్థితి మరిచి కలలు కంటుంది ఆ కలలు స్వేచ్ఛగా విశ్వమంతా వ్యాపిస్తాయి తీరా ఆమె నిజ పరిస్థితిలో అడుగు పెట్టేసరికి సామాన్య సంసారజీవితం !—ఇంత తేడా ఆమె సహించనేరదు ఫలితం మనస్పర్ధల బ్రతుకూ, నిలకడలేని జీవితం, చంచల మనస్తత్వం !— ఇవీ మిగిలేవి దీని కంతకూ మూల కారణం చెప్ప మంటావు ? ఈనాటి స్వేచ్ఛ ?" వూపిరికోసం ఆగింది నర్మద నవ్వింది ప్రవీణ "నీమాటలీవేళ వింతగా ఉన్నయ్"

"నగ్నసత్యాలు ఈ రోజుల్లో ప్రతి మనిషినీ వణికిస్తున్నయ్ !— అవి నిజమని ఒప్పుకోరు ఎందుకో తెలుసా ? గౌరవభంగం ! చిన్నతనం !! అందరి మనస్తత్వాలూ క్రొత్త మోజులో మునిగి ఉన్నందువల్ల—తమమీద దండెత్తగలరనే భయం వల్ల !"

"స్వేచ్ఛ స్త్రీకి అవసరం లేదంటావ్ ! అంతేనా నువ్వు చెప్పేది ?"

"అవసరంలేదు ! గట్టిగా చెబుతున్నాను పైగా అనర్థదాయకం కూడా ! "స్వేచ్ఛ!" అసలు స్వేచ్ఛంటే ఏమిటి ? ఏమైనా ఆలోచించారా ? స్వేచ్ఛ ఏ రూపంలో ఉంటుందో అర్థం తెలుసా? నాలుగు గోడలమధ్య స్వేచ్ఛ ఉండదా? స్వేచ్ఛంటే ఒంటరిగా ఎడారిలో నిల్చుని చుట్టూ నిరామయంగా కన్పించేదే స్వేచ్ఛా ? నాలుగు గోడల మధ్య బందిఖానానా ? అది మాత్రం స్వేచ్ఛ కాదని రుజువేమిటి ? స్వేచ్ఛకు పరిమితం, పరిధి ఉన్నదా ?

బాల్య వివాహాలు అన్యాయం అక్రమం—అయినా దానివల్ల ఒక సుగుణం లేకపోలేదు ఆ అయిదేళ్ల పిల్లకు ప్రపంచజ్ఞానం తెలియదు తీరా వారికి ప్రపంచం— మనుషులు అర్థమయే ఈడుకు ఆపిల్ల ఆశలన్నీ ఒకే ఒక వ్యక్తిమీద కేంద్రీకరించబడి ఉంటయ్ అతడు ఆమె భర్త ! అతనితో తప్ప వేరే పరపురుషునితో సంభాషించకూడదు ? తల్చుకోకూడదు అలాంటి కట్టుబాట్లు ఉండటం వల్లనే ఆనాటి స్త్రీలు, పతివ్రతలు, పవిత్రులు, సతులుగా పేరుపొందారు సంసారంలో ఏవిధమైన పొరపొట్లు, మనస్పర్థలు లేకుండా ఒదిగి కాలం దొర్లించారు నీ భాష ప్రకారం వారికి స్వేచ్ఛ లేదనే అనుకుందాం ! అయినా వారికి వచ్చిన లోటేమిటి ?—సరే, అది అలా వది లేద్దాం !

నేటి స్త్రీలు స్వేచ్ఛ సంపాదించామంటున్నారు సమాన హక్కులు పొందారు పురుషులతో సరి సమంగా ఉద్యోగాల్నూ, బాధ్యతలూ స్వీకరిస్తున్నారు బాగానే ఉన్నది కాని పురుషుల దృష్టిలో ఎంత హీళనైపోయారో గమనించావా ? "పెళ్ళికాని యువతి పవిత్రంగా ఉన్నదని నమ్మకం ఏమిటి?" అనే శంకలు ఉద్భవిస్తున్నయ్

స్త్రీ అస్వతంత్రగా ఉన్నప్పుడు ఆమె ఆలోచనలు భర్త, పిల్లలు, తన సంసారం, భవిష్యత్ తీర్చిదిద్దటం, వీటి చుట్టూ పరిభ్రమించేవి స్వతంత్రం వచ్చాక "తన అందం ఇతరుల నాకర్షించటం, అతి చనువు, తెగింపు, తనకు కాబోయే మన్మథుడు, అతనికి బానిసగా వ్యవహరించకుండా ఉండటానికి తగ్గ ప్లానులు !" ఇవీ ఆలోచనలు దీనివల్ల నాడు పరస్త్రీ అంటే గౌరవంగా, మర్యాదగా ప్రక్కకు తప్పుకునేవారు అంతకంటే వినయంగా ఒదిగి వెళ్ళేవారు ఆడవారు నేడు బజార్లో అమ్మాయి కన్పించిందే ఆలస్యం దేబిరి చూపులు, వెకిలినవ్వులు, పిచ్చికూతలు, వెలువడుతున్నయ్ స్త్రీలలో కూడా అందుకు తగ్గట్లే వస్త్రధారణ, నిర్లక్ష్యం ప్రబలిపోయింది ఇదంతా ముఖ్యంగా స్వేచ్ఛవల్ల కలిగిన ఫలితం— స్త్రీకి మొదటి శత్రువు స్వేచ్ఛ! స్వతంత్రం "ఇన్ని మాట లంటున్నావ్ నీ మాటల ప్రకారంగా నీ జీవితాన్ని మలుచుకుంటున్నావా ?" అని నన్నడగ వచ్చు ! నే నొక్కదాన్నీ ప్రయత్నించి ప్రయోజన మేమిటి ? నా చుట్టూ ఉన్న మనుష్యుల్లో మార్పులేందే నేనేం చేయగలను ?— నాకు సాధ్యమైనంతవరకు ఆచరణలో పెట్టాలనే నా ఆవేదన !"

"డిబేట్‌లో పాల్గొంటావు కాబోలు ! అనర్గళంగా ఉపన్యాసం దంచుతున్నావ్ !"

"అంతే ప్రవీణా ! నా మాటలు నీ తలకెక్కవ్! అది సరే, నీవంటే అతనికి ఇష్టమేనా ? అతని తల్లి, దండ్రి అనుమతి అవసరంలేదా ? అడిగావా ?"

"అడగలేదు ! అతని చర్యలవల్ల గ్రహించాను. ఆయనకి తల్లీ దండ్రీ లేరు అతను ఒక్కడే !"

"ఎక్సలెంట్ ! అతని అభిప్రాయం తెల్సుకోకుండానేనా ఈ మాటలు !"

"అతనికి ఆమోదమే ! నాకు తెలుసు"

"చాలా సంతోషం ! అతని పూర్తి అభిరుచులను అడిగి తెల్సుకో నీ మనస్తత్వానికీ, అతని ఉద్దేశాలకూ సరిపడతాయో లేదో యోచించు. నీ హాబీస్ అతనికి నచ్చుతాయో లేదో అడుగు !— అన్నీ నీకు సంతృప్తికరంగా ఉంటేనే నీవు సుఖపడగలవు! నీ శ్రేయోభిలాషిగా నేను చెప్పేది ఇది మాత్రమే!—"

"నాకు తృప్తి అన్పిస్తేనే పెళ్ళి, అంతదాకా నీ కనుమానం అవసరంలేదు"


చంద్రుడు నిశ్శబ్దంగా వెన్నెలను వర్షిస్తున్నాడు ఇద్దరూ ఆలోచనల్లో పడ్డారు

* * *

పిండారబోసినట్లు వెన్నెల !— సర్వ ప్రకృతి వెన్నెల్లో మెరిసిపోతోంది అందమైన ప్రకృతి మధ్య ప్రణయజీవుల్లా ప్రవీణా— కరుణాకరం ! ప్రవీణ తన తలను అతని ఒడిలో పెట్టుకుని పడుకుని ఉన్నది కరుణాకరం ఆమె కన్నుల్లోకి చూస్తూ కూర్చున్నాడు

"నీవు నాదాన వవుతావని కలలో కూడా అనుకోలేదు ప్రవీణా !"

"అనుకోకుండా ఎలా చేసుకున్నారో ?"



శ్రుతితప్పిన వీణ

"నీ కంఠం విన్న మరుక్షణమే నా హృదయం నీకు అంకితమయింది. నీవు నాలో ప్రతిష్ఠితమైపోయావు! నిన్ను చూసేదాకా నా మనసు ఆగలేదు. రేడియోస్టేషనుకు పరిగెత్తుకొచ్చాను"

"అలాగా పాపం! ఎంత శ్రమపెట్టాను రిక్షా దొరకలేదా?" నవ్వును పెదాలతో నొక్కిపెడుతూ చిలిపిగా అన్నది.

"ఇంత చిలిపితనం ఇన్నాళ్ళూ ఎక్కడ దాచుకున్నావు? మాట్లాడితే ముత్యాలు రాల్తాయేమో అని మూతి బిగించి కూర్చునేదానివిగా"

నవ్వును ఆపుకోలేక కిలకిల లాడింది ఆ మంజుల స్వనానికి తన్మయత్వం పొందాడు

"నీలాంటి మధురగాయని నా భార్య కావటం నా అదృష్టం!" ఆమె చెంపలను మృదువుగా స్పృశించాడు

పుచ్చపువ్వుల్లాంటి వెన్నెల— మనోహర ఏకాంత ప్రదేశం, అందమైన ప్రకృతి, చల్లని పిల్ల వాయువులు, ప్రియుని పరిష్వంగం— ఆమెనుత్తేజపరిచినయ్. చెవుల్లో రహస్యం చెప్పినట్లు అన్నది— "పాట పాడనా?"

"ఇలాంటి మధుర సమయంలోనా? వద్దు, వద్దు! నన్నిలాగే ఉండనియ్ నిన్నిలా చూస్తూ జన్మజన్మాలూ ఉండిపోగలను" కించిత్ విస్మయపడ్డది ప్రవీణ "తన కంఠస్వరానికి ముగ్ధుడయినట్లు చెప్పి—ఇలా వద్దంటా డేమిటి? కోకిల కన్నా మిన్న అని అభినందించి ఇలా నిరాకరిస్తా డేమిటి?" ఆమె గొంతులో తపన ఆగలేదు పాట ఆమె పెదాలమీద నర్తించింది సర్వ ప్రపంచం ఆమె కలకల స్వనానికి ముగ్ధగా స్తంభించిపోయింది రాత్రి నిశ్శబ్దం వళ్లో నిద్ర పోతోంది ఆకాశం వెన్నెల వెలుగులో వింతగా మెరుస్తోంది అనిర్వచనీయమైన ఆనందం చుట్టూ వ్యాపించి ఉన్నది ఆమె గంధర్వగానాన్ని చెవులు రిక్కించి వింటున్నది ప్రకృతి

ఆకాశం నీలిమా, వెన్నెల చల్లదనం, పువ్వుల్లో పరిమళం, కంఠంలో తియ్యదనం, కరుణాకరాన్ని ఏవేవో లోకాలకు తీసుకుపోతోంది

పాట ఆగిపోయింది

స్తంభించిన ప్రకృతిలో చలనం కల్గింగి

ప్రవీణ పరవశత్వంతో మూసుకున్న కళ్ళు విప్పి అతనివైపు చూసింది కన్నులతోనే అడిగింగి "బావుందా?" అని

ఆమెని హృదయానికి గట్టిగ అదుముకుని తన అభినందనలను వ్యక్తపరిచాడు

*　　*　　*

"వీణా! త్వరగా వంట కానీయ్! లేటైపోతోంది క్విక్!"

వంట ఇంట్లోంచి సన్నని రాగం మాత్రం వినిపిస్తోంది —జవాబులేదు

"అబ్బబ్బ! ఈ పాటలతో చచ్చిపోతున్నాను బాబూ!" విసుక్కున్నాడు నెమ్మదిగా

కూనిరాగం తీసుకుంటూ వచ్చింది ప్రవీణ "పిల్చారా?"

"అవును! ముందర నీవా పాట ఆపి నా మాటలు సావకాశంగా విను!"

"చెప్పండి!"

"వంట అయితే నా కింత పారేయ్! నే ఆఫీసుకు పోయాక నీ ఇష్టమొచ్చినంతసేపు పాడుకో!"

"నాపాట మీకు చాలా యిష్టంకదూ?"

"ఇష్టమే! దానికీ ఒక సమయం— సందర్భం ఉంటుంది"

"ఏం చేయమంటారు? నా కలా అలవాటు అన్ని వేళలా నా నోట్లో పాట మెదులుతూనే ఉంటుంది"

"ఆ అలవాటు మానుకో, నేను సగం బ్రతుకుతాను"

ఆశ్చర్యంగా చూసింది— ఎర్రబడింది వదనం

"నా పాట మీకంత ప్రాణాంతకంగా ఉన్నదా?"

నవ్వుతూ "అబ్బ! అప్పుడే వీణాదేవికి కోపం వచ్చిందే! నేను తమాషా కన్నాన్లే! అలా సీరియస్‌గా తీసుకోకు"

ఆమె నిట్టూర్చి వంటఇంట్లో కెళ్లింది.

*　　*　　*

బాలుడు: (స్టాంప్ వెండరుతో) సార్! 4 ఐదు పైసల స్టాంపులు, 8 రెండు పైసల స్టాంపులు, 6 పది పైసల స్టాంపులు, 2 యాభై పైసల స్టాంపులు మొత్తం ఎంత అవుతుంది సార్!

స్టాంప్ వెండరు: నూటతొంభై ఆరు పైసలు అవుతుంది అబ్బాయి!

బాలుడు: నాకు స్టాంపులు వద్దు సార్! మా స్కూలులో ఇంటిలెక్క ఇచ్చారు అందుకని.

వెంకటేశ్వరన్ (అనంతపురం)

"వీణా!"

"ఊఁ!"

"వెన్నెల వచ్చినట్లుంది—డాబామీది కి పోదామా?"

"అలాగే స్వామీ!"

వెండి వెన్నెల వెలుగులో మనసులో ప్రశాంతత ముప్పిరిగొనగా ముగ్ధగా ఆకాశంవైపు చూస్తూ కూర్చున్నాడు కరుణ

"నిజంగా వెన్నెల ఎంత అద్భుతమైంది! ఎంత అందమైంది!! ఎలాంటి బాధనైనా— తేలికగా తీసివేసే ఈ హాయి ఇలాగే శాశ్వతంగా ఉంటే ఎంత బాగుండును!" ప్రవీణ వైపు చూశాడు ఆమె ఈ లోకంలో లేదు నిమీళిత నయనాలతో అస్పష్టంగా గొణుగుతున్నది పాట

అతని వదనం ఒక్క క్షణం చిన్నబోయింది వెంటనే కోపం ఆక్రమించుకుంది

"ఏయ్ మొద్దూ! ఎప్పుడూ అలా పాడక! ఆరోగ్యప్రదం కాదు"

"నా పాటలంటే అప్పుడే మీకు విముఖత్వం కల్గిందే?"

"పొరపాటు! నీ పాటంటే ఎప్పటికీ యిష్టమే దాన్ని అమూల్యంగా పాడుకోవాలి అపురూపంగా చూసుకోవాలి సర్వవేళలా చెవులకు సోకుతుంటే దానికి విలువ ఏముంటుంది?"

"ఏవిటో ఈ అలవాటు మానుకోలేను నా ప్రమేయం లేకండానే, నా ప్రయత్నం లేకుండనే అది అలా సాగుతుంటుంది దాన్ని అరికట్టలేనేమో?"

"తెలియనివార పిచ్చి అనుకుంటారు వీణా!"

వీణ ముఖం అరుణిమ దాల్చింది "పెళ్ళికి ముందు మీరూ అలానే అనుకున్నారా?—అయితే చాలా పొరపాటు చేశారు పిచ్చిదాన్ని చేసుకుని"

"అబ్బ! నీ కంఠంలోనే కోపం వస్తుంది ఎలా నచ్చచెప్పాలో తెలియటంలేదు"

కొన్ని క్షణాలు మౌనంగ పరిస్థితిలో కల్పినయ్.

"రేపు నాకు రేడియో ప్రోగ్రాం ఉన్నది" ప్రసంగం మార్చింది

"అలాగా!"

"సినిమాలో కూడా ఛాన్సు రావచ్చుని అంటున్నారంతా!"

"అంతా అంటే ఎవరు?"

"నా కంఠం విన్నవాళ్ళు — మీరు తప్ప!"

"నర్మద రావటం లేదేం?"

"పరీక్షలకు శ్రద్ధగా చదువుతోందిట!"

అతను కళ్ళు మూసుకుని ప్రక్కకు తిరిగి పడుకున్నాడు

*　　*　　*

అతను నవలను చదువుతున్నాడు మంచి పట్టులో ఉంది ప్రవీణ వచ్చింది నోటవెంట పాట తళుకు బెళుకులతో అవిరళంగా వినవస్తోంది తమలపాకులు చిలుస్తూ కూర్చుంది.

"కొంతసేపు పాట ఆపు వీణా! నవల అర్థం కావటంలేదు"

ఆమె మాట్లాడకుండా లేచి వెళ్ళిపోయింది.

అతని నవల పూర్తయింది

వీణ కన్పించలేదు ఇల్లంతా వెతికాడు వంట ఇంట్లో పడుకుని నిద్రపోతోంది చెక్కిళ్ళమీద కన్నీటి చారికలు! అతని హృదయం ద్రవించింది. ఆమె చెంపలు నిమురుతూ ఏవో గొణుక్కున్నాడు ఆమెని చేతుల్లోకి తీసుకొని గదిలో మంచంమీద పరుండబెట్టాడు

ఆమెకు మెలకువ వచ్చింది

కళ్ళు విప్పలేదు!

అతను నిద్రపోయాడు

ఆమె లేచింది కిటికీ దగ్గరున్న కుర్చీలో కూర్చుంది కటిక చీకటి చిక్కని నిశీథి రాత్రి నీడలో నిద్రపోతోంది అంధకారం ఆక్రందన చేస్తోంది ఆ నిశీథి నిశ్శబ్దం మధ్య గుండెలు పగులగొట్టుకునే కీచురాళ్ళ రొద ఉధృతంగా వినవస్తోంది

"మీ కంఠం అద్భుతంగా ఉంది!"

"కొంచెం పాట ఆపు వీణా!"

ఆమె చెవుల్లో ఈ మాటలు ప్రతిధ్వనిస్తున్నయ్. నర్మద మాటలు గుర్తుకొచ్చాయ్ నిట్టూర్చింది. "ఏమిటో, అప్పుడే జీవితమంటే విసుగుపుడ్తోంది.

తన కంఠాన్ని విని ప్రేమించి పెళ్ళిచేసుకున్న కరుణాకరం ఇప్పుడు తన గొంతునే సహించలేకపోతున్నాడు అతను నిజంగ తన్ను ప్రేమించాడా ? తన పాటలమీద అతనికి అభిమానం ఉన్నదా ? తన్ను మోసగించలేదు కద ! లేకపోతే ఇంతలోనే ఎంత మార్పు ! ఇప్పుడు తన కర్తవ్య మేమిటి ? లోపం తనలోనే ఉన్నదా ? ఈ అలవాటు మాన్పుకోగలదా? సాధ్యమా ! ఎలా ? తన ప్రమేయం లేకుండా దొర్లుకొస్తుందే ! ఆ ప్రవంతి నెలా అరికట్టడం ? అతని మనస్తత్వంలో మార్పు సంభవించిందా, లేక తనే పొరపాటు చేస్తోందా ?—పెళ్ళికాని క్రితం కూడా కాదు కాదు తను పుట్టినప్పటి నుంచీ పాట తన ప్రతిధ్వని ! తన నీడ !! తనని కన్నవాళ్ళు—తన పై ఎలాంటి విసుగునూ ప్రదర్శించలేదే !" —ఆమె బాధగా వెనక్కి జారగిలబడి కళ్ళు మూసుకుంది "ఈ మనోవేదనకు ఉపశమన మేమిటి ? — తన బాధనంతా అతనిముందే కడిగివేస్తే ?—నవ్వుతాడా ? అది తన అసమర్థత క్రింద జమకట్టి హేళన చేస్తాడా ?"—ఏ నిర్ణయానికీ రాలేక—అసంతృప్తిగా పడక చేరింది ప్రవీణ

* * *

రేడియోలో క్రికెట్ టెస్ట్ మాచ్ పై కామెంటరీ వస్తోంది ఉత్సాహంగ, ఆసక్తిగా వింటున్నాడు కరుణాకరం అలని ఉత్సాహం క్రమక్రమంగా అధికమౌతోంది ఈలలు కొడుతున్నాడు ప్రవీణ వచ్చింది !

ఆమె పెదవులపై పాట లీలగా మెదులుతూనే ఉంది !!

"ఒక్క అరగంట ఇక్కడనుంచి వెళ్ళు ! నన్ను డిస్టర్బ్ చేయకు !" విసుగ్గా అన్నాడు

తెల్లబోయింది "నేనేం చేశాను "

"లక్షసార్లు చెప్పాను అస్తమానం పాడవద్దని ఛ ఛ ! వేళాపాళా లేకుండా పాడు అలవాటు !!"

మాట్లాడలేకపోయింది ప్రవీణ "తనమీద ఇంత అసహ్యం ఏర్పడిపోయిందా ? ఇంత రోత పుడ్తోందా అతనికి ?" కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగినయ్ అవమానంతో ఎదురుదిరిగి కదలబోయింది ఎదురుగా నర్మద !

గుమ్మంలో నిల్చుని దీనంగా ఆమె వైపే చూస్తోంది

రెండు క్షణాల్లో తమాయించుకుని చిరునవ్వు తెచ్చిపెట్టుకుంటూ పలకరించింది "ఈ ఘటన నర్మద చూడలేదు కదా !" మనసులో పీకుతూనే ఉంది ఇద్దరూ డ్రాయింగ్ రూంలో కూర్చున్నారు

"ఎలా ఉన్నావేం వీణా ?"

"బాగా ఉన్నాను !"

"నీ మనసులో ఏ బాధా లేదా ? నిజం చెప్పు"

"బాధ ! బాధెందుకు ?" నీరసహాసం చేసింది

"దబాయించకు హృదయాంతర్గత భావాలు అవి ఎలాంటివైనా సహజంగా దాచుకుండా ప్రస్ఫుటమౌతాయ్ ! మనస్సుకు దర్పణం లాంటిది మోము ! నీలో ఉత్సాహం చాలామటుకు తగ్గిపోయింది ఏదో వేదన అనుభవిస్తున్నావు నాదగ్గర దాపరికం దేనికి ?"

"చాల్లే ! నీమాట లెప్పుడూ ఇంతే నాకు వేదన ఏమిటి ? చాలా సంతోషంగా ఉన్నాను చాలా చాలా సుఖంగా ఉన్నాను !!"

ఇంకా తరచి—తరచి అడగలేక వూరుకుంది నర్మద టాపిక్ మరోదారి పట్టింది కాలేజీ విషయాలు, పరీక్షలు, ఫ్రెండ్స్ గురించి ప్రవాహంలా కొంతకాలం గడిచిపోయింది

"నీరజ శలవులకు వస్తుందా ?"

"రాదుట ! ఆమెకు పెళ్ళి నిశ్చయమైంది" మౌనం దాల్చింది నర్మద

"నీ పెళ్ళెప్పుడు ?"

"అందులో నా ప్రసక్తి ఏమీలేదు పూర్తిగా నా తల్లిదండ్రులకు వదిలివేశాను"

తప్పుచేసినదానిలా మరి మాట్లాడలేకపోయింది ప్రవీణ కరుణాకరం వచ్చాడు నర్మదను పలుకరించాడు ఆమెతో నవ్వుతూ—ఆసక్తిగా మాట్లాడుతున్న అతన్ని చూసి ఒక్క క్షణం అసూయతో దహించుకుపోయింది ప్రవీణ హృదయం మరు క్షణమే తన అపార్థానికి సిగ్గుపడి నిందించుకుంది

నర్మద వెళ్ళిపోయింది

మౌనం మిగిలింది అంతటా !

* * *

"చూడు వీణా ! నా మాటలు నిదానంగా అర్థం చేసుకో పిచ్చి పిచ్చి ఆలోచనలతో ఆరోగ్యాన్ని పాడు చేసుకోకు నీవా పాటలు పాడటం ఆపితే నీకు సగం స్వస్థత చేకూరుతుంది"

"నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకూ పాట ఆగిపోదు !"

"అదే నేను చెప్పేది నీ మొండి పట్టుదల మాను సంతోష సమయాల్లో ఎప్పుడైనా ఆహ్లాదంగా పాడుకోవాలి ఇలా అస్తమానం పాడితే వినేవాళ్ళకు విసుగు—పాటంటేనే అసహ్యం వేస్తుంది"

"అది సహజమేలెండి క్రొత్తొక వింత—పాతరోత నా పాటంటే చెవి కోసుకుంటావని ఆనాడు ప్రగల్భాలు పలికిన మీరు—చివరికి నా పాడే గిట్టకుండా ఉన్నారు ఇప్పుడు నాకు బాగా అర్థమైంది అది ప్రేమకాదు—మోజు !" దగ్గు తెర అడ్డువచ్చింది

"నీ ఆరోగ్యం బాగా లేనప్పుడు ఆ రేడియో ప్రోగ్రాం లెందుకు ?"

"నేను మానను మానుకోలేను ఇప్పుడు ఆ రేడియో వల్లనే మనకు పరిచయమైన సంగతి మీకు గుర్తేనేమో ?"

"అవన్నీ గతించిపోయిన మధుర క్షణాలు ! అవి మళ్ళీ మన జీవితాల్లో ప్రవేశిస్తాయనుకోవటం పొరపాటేనేమో !"

"నిజంగా మీరేనా ఈ మాటలు మాట్లాడేది ? ఒక్కసారి మీ ప్రవర్తనను సమీక్షించుకుని ఆలోచించండి ఎవరిది పొరపాటో స్పష్టంగా తెలుస్తుంది"


కరుణాకరం వదనం కోపంతో కందింది

"వీణా ! సహనానికి పరీక్ష పెట్టకు ! కోపం వస్తే నా ప్రవర్తన నాకే భయంకరంగా ఉంటుంది"

రెచ్చిపోయింది ప్రవీణ మొండిధైర్యం వచ్చింది

"ఏంచేస్తారు ? చావ బాదుతారు అంతేనా ? ప్రస్తుతానికి అది ఒక్కటే మిగిలిఉంది. అన్ని ముచ్చట్లు తీరినయ్ కొట్టటం ఒక ఘనకార్యం అనుకుంటున్నారా ? ఈ రోజుల్లో వేతలాని ప్రతి పురుషుడూ చేసే పని అదే ! అలా కొట్టకుండా ఉండటమే ఒక ప్రత్యేకత ! అసలు కొట్టినంత మాత్రాన మనసులోని భావాలను చెరిపివేయగల్గుతారా ? తమ అధిక్యతను వెల్లడించుకున్నట్లు అవుతుంది అంతే !"

"ఎందుకలా ఆవేశపడ్తావ్ ? అసలు నీవు పూర్తిగా మారిపోయావు ప్రవీణ ! నా మాటంటే లక్ష్యం పోయింది నీకు"



"మారిందీ నేనా ? మీరా ?? తిరిగ్గా మననం చేసుకోండి !" రోష కషాయితనేత్ర అయింది

ఈ మాటలు అతని మనస్సును కుదించినై ఇక అక్కడ నిలువలేక తన గదిలోకి వెళ్లిపోయాడు ఆమె దగ్గుతున్న సవ్వడి విని సన్నగా నిట్టూర్చాడు "ఇది తన లోపమా ? ప్రవీణ తొందర పాటా ?" మనసు ఆలోచనల పుట్టయింది.

"తన తప్పు ఏముంది ? మొదటినుండి సౌమ్యంగా చెప్తూనే ఉన్నాడుగా అన్నీ అపార్థం చేసుకుని ఈ సాధింపేమిటి ? నచ్చ చెప్పటం ఎలా ? డాక్టర్ ఆమెకు పూర్తి విశ్రాంతి ఇవ్వమన్నాడు చెప్తున్నది అర్థం చేసుకోదేం ? మన మీద ఇంత ద్వేషం పెట్టుకుని ఇకముందు ఎలా సంసారం చేస్తుంది? తనమీద సదభిప్రాయాన్ని పూర్తిగా పోగొట్టుకుంది అసలు తను చాలా పొరపాటు పడ్డాడు బాధగా కణతలు నొక్కుకున్నాడు

ఆవేదనతో అలమటిస్తోంది ప్రవీణ "తను చాలా మోసపోయింది సహృదయుడు, అందంగా ఉన్నాడు తనంటే ప్రాణం విడుస్తాడు—ఇంత కంటే స్త్రీకి ఏం కావాలి ? అతి సంతోషంతో పెళ్లికి ఒప్పుకుంది ఆ సంతోషంలో నర్మద మాటలు చెవి కెక్కలేదు— చివరి కిలా పరిణమించింది జీవితం సర్దుకుపోవాలని తను ఎన్ని సార్లు ప్రయత్నించలేదు ? తన ప్రాణంలో ప్రాణం— 'పాట'—అతని కిష్టంలేదు ! మన స్సుకు విరుద్ధంగా అనాడు అలా నాటకం ఆడటం దేనికి ? ప్రతి వ్యక్తికి నోటివెంట కూనిరాగం వినిస్తూనే ఉంటుంది తనూ అంతే ! అది లోపమెలా అవుతుంది ? ఉల్లాసంగా పాడుకోవడం తప్పా ? ఇంత చిన్న విషయాన్నే సహించలేని అతనికి తను గాయని అని ముందే తెలుసుగా ! తెలిసి తన గొంతు కోయటం ఎందుకు ? ఇప్పుడీ మనస్పర్థలు దేనికి ?—పూర్తిగా సౌమ్యత నశించి కోపం మిగిలిందతనిలో తనని ఎన్నిసార్లు చీదరించుకున్నా— అర్థంచేసుకోవటానికి ప్రయత్నించింది తనమీద ఎన్నిసార్లు అధికారం చలాయించినా సహజం అని మౌనం ధరించింది ఇవన్నీ తెలియవా అతనికి ? ఎందుకు తెలియవు ? కావాలనే చేస్తున్నాడు !— స్త్రీ విలాసవస్తువు అనుకున్నట్లున్నాడు తనమీద మోజు తీరింది దులపరించుకుని తిరుగుతున్నాడు అసలు ఎవరికీ కాక గాని తన జీవితం మాత్రం ఎందుకు ? తను పోయాక తన ప్రవర్తనలోని లోపాన్ని తెలుసుకుంటాడా ? కనీసం రెండు కన్నీటిబొట్లయినా విడుస్తాడా ? తన పిచ్చి గాని అతని మనసు ఎందుకు కరుగుతుంది ? పాషాణ సదృశం ! ఆ రాతి నెవరు కరిగించగలరు ?" విరక్తిగా అనుకుంది.

* * *

డాక్టర్ టెస్ట్ చేశాడు. ఏవో మందులు రాసి యిస్తూ ప్రవీణతో అన్నాడు "మీరు ప్రశాంతంగా ఉండాలి. ఆలోచనతో బాధపడ్తుంటే నా మందులు పనిచెయ్యవు సరికదా ఇంకా ఎక్కువవుతుంది. టి. బి. ఇంకా మొదట్లోనే ఉంది మీకు ! మీరుకూడా నాతో సహకరిస్తే త్వరలోనే మీరు స్వస్థత పొందుతారు"

ప్రవీణ ఏమీ మాట్లాడలేదు. శూన్యంగా

చూసిందతని వైపు డాక్టర్ వెళ్లిపోయాడు

"ఆయన చెప్పిన మాటలు విన్నావా ? మనసులో శాంతిని దూరం చేసుకోకు !" కరుణాకరం అన్నాడు

"నాకంత అదృష్టంలేదు ఎలా రాసిపెట్టి ఉంటే అలా అవుతుంది.

"వేదాంతానికి ఇదా సమయం ? నన్నడుగుతే నువ్వు పాటలు పాడటం ఆపితే సగం శాంతి లభిస్తుంది"

తోక తొక్కిన త్రాచులా కస్సుమంది ప్రవీణ

"నేను పాడుకుంటాను నా ఇష్టం ! నాకా మాత్రం స్వాతంత్ర్యం లేదా ? మీకంత కష్టంగా ఉంటే చెప్పండి మీకు దూరంగా వెళ్లిపోతాను"

మాట్లాడి ప్రయోజనం శూన్యమని అతను పూరుకున్నాడు

రంగారావు : యీ గ్రంథాలన్నీ చాలా గొప్పవే కాకుండా చాలా ఖరీదైనవి. కాని యిటువంటి పుస్తకాలని మీరు యిలా కిటికీలలోనూ, నేల మీద నూ పడేసి వుంచటం మంచిది కాదు, మంచి బీరువాలలో జాగ్రత్త పర్చాలి.

శాస్త్రులు : మీరు చెప్పింది మంచి సలహా, చదివి జాగ్రత్తగా యిస్తానంటే, పుస్తకాలిచ్చే తెలివి తక్కువ వాళ్ళు వున్నారు. కాని, నమ్మి బీరువా లిచ్చే బుద్ధి తక్కువ వాళ్ళు యీ వూళ్లో లేరు.

వనజ (తాడేపల్లిగూడెం)

"ఆమాట ఎత్తితేనే మండిపడ్తోంది ! తన శ్రేయస్సునేగా తను కాంక్షింది ! తనతో మాట్లాడటమే మానివేసింది ఏమిటీ బాధ ! ఎలా సాగుతుందీ సంసారం ? ఎందుకిలా మారిపోయింది వీణ? అబ్బ ! కావాలనే తెచ్చుకున్నా నీ కుంపటిని!" వ్యథా మనస్కుడై అనుకున్నాడు

ప్రవీణ నాన్న హఠాత్తుగా గుండె ఆగి మరణించాడు ఈ అఘాతాన్ని ఆమె హృదయం తట్టుకోలేకపోయింది "చిన్నతనం నుంచి తన అభివృద్ధిని శ్రేయస్సునీ కాంక్షించిన నాన్నమాటను త్రోసి— తను ఈ వివాహం చేసుకుంది తనమాట కాదన్నాననే కోపం కూడా మనసులో పెట్టుకోలేదు పెళ్లిముందు ఆశీర్వదించారు 'నీ కన్నివిధాలా సుఖపడ్తావనే నమ్మకం ఉంటే నా అభ్యంతరం ఏముంది తల్లీ ! నీ శ్రేయస్సుకన్నా నాక్కావల్సింది ఏమీ లేదు. నీ ఇష్టప్రకారమే కానీ !' అని ! కానీ నాన్నా ! నా బాధ నీకెలా తెలుస్తుంది !" వెక్కి వెక్కి ఏడ్చిందామె ! "తన కెవరున్నా రింక ? తల్లి దండ్రి వెళ్లిపోయారు అమ్మ ! ఆమె ఎలా ఉంటుందో తనకు తెలియదు తను పుట్టగానే పోయింది నాన్న మళ్లీ వివాహం చేసుకోకుండా తన్ని అల్లారుముద్దుగా పెంచాడు ఇప్పు డాయనా తనతో బంధం త్రెంపుకున్నాడు భర్త ప్రవర్తన ఈ రీతిగా ఉంది ఇక దేన్ని చూసుకుని బ్రతకాలి ? అసలు తను లేకపోతే ఎవరికి నష్టం? ఈ నరకం కంటే చావే సుఖం !"

ఆమెలో ఒకవిధమైన నైరాశ్యత, నిర్లిప్తత ఆవరించింది మనోవ్యథతో టి బి ముదిరింది. ఇంట్లో ఉంచడం కంటే ఆస్పత్రిలో చేర్చడం మంచిదన్నారు డాక్టర్ ! అప్పటికే ప్రవీణంటే విసిగి ఉన్నాడు కరుణాకరం ఆమెని శానిటోరియంలో చేర్పించి తన ఉద్యోగాన్ని రిజైన్ చేసి ఎటో వెళ్లిపోయాడతడు నర్మదకు పెళ్లయి అత్తగారింట్లో ఉంది చివరకు మిగిలింది ప్రవీణా! ఆమె పాటా !!

* * *

నా కళ్లల్లో నీళ్లు నిండినయ్ ఒక చిన్న విషయం మనిషి జీవితాన్ని ఎంత మార్పు చేస్తుందో ఎంత తారుమారు చేస్తుందో !! ఆమె పాట వినుగు కలిగి సహించలేకపోయా డతడు.

అతడు వద్దనటం సహించలేకపోయిం దామె !

ఫలితం !—మనస్పర్థలతో చెరొక దారి చీలిపోవటం !

ఇద్దరిలోనూ ఓర్పు తక్కువే !

ప్రవీణ వైపు చూశాను

ముడుచుకుని మంచుముద్దలా పడుకుని ఉన్నది.

చల్లని రొజ్జగాలి వీస్తోంది

నిశ్శబ్దంగా కూర్చుండిపోయాను

* * *

తూర్పున వెలుగురేఖలు విచ్చుకుంటున్నయ్ అలసటగా ఇంటికెళ్ళిపోయాను పగలంతా ప్రవీణే గుర్తుకొచ్చింది ఆమె మాటలు పాటల పదే పదే మనసులో మెదిలినయ్ ఆరోజు కూడ నైట్ డ్యూటే ! త్వరగా డ్యూటీలో ప్రవేశించాను. వస్తూనే ప్రవీణ బెడ్ వైపు చూశాను.

శూన్యంగా ఉంది !

మనసు ఆశంకలతో కంపించింది

"ఆమె ఏమైంది ?" పక్క బెడ్ పైన ఉన్న ఆమెను అడిగాను

"ఆమె చచ్చిపోయింది !"

"ప్రవీణ చచ్చిపోయింది సుఖదుఃఖాలకు అతీతురాలైంది చావుతో సుఖాన్ని తెచ్చుకుంది." నోట మాట రాక పెదవులలోపలే ఈ మాటలు ప్రతిధ్వనించాయి మనసులో బాధ ఆవరించింది. నిన్న నాతో మధురంగా సంభాషించింది ఈరోజు ప్రవీణ అనే వ్యక్తే లేదు ఈ లోకంలో ఎవరో అన్న మాటలు గుర్తుకొచ్చాయ్ ఓ మొగ తొడగడం, రేకులు విచ్చుకోవటం, ప్రకృతితో కలిసి నవ్వటం, రాలిపోవటం, ఓ పువ్వు పూసిందన్న జ్ఞాపకం తప్ప ఇంకేమీ మిగలకపోవటం— ఇదీ జీవితం !

ముఖ్యంగా స్త్రీది.

★

వనితాలోకం

ఇతరుల వస్తువులు

జయలక్ష్మి

అరువు సొమ్ము బరువు చేటు అన్నారు మన పెద్దలు అరువు సొమ్మును అతి భద్రంగా వాడుకొని, తిరిగి ఇచ్చి వేయాలనుకొనే వారికి ఈ సామెత మాటికి మారుపాళ్ళు నిజమనిపిస్తుంది కాని పరాయి వస్తువును ఇష్టమొచ్చిన రీతిగ వాడుకొని, అవసరం తీరిన ఆరు నెలలకు దానిని గుర్తుపట్టలేని విధంగా మార్చి వస్తువు కలవారికి పట్టుకెళ్లి ఇచ్చేవారికి ఈ సామెత ఏమాత్రం అన్వయించదు.

ప్రక్కింటికి కనీసం పిసిమెత్తు వస్తువుకైనా వెళ్ళకుండా జరుపుకొనేవారు, జరుపుకోగలవారు—చాల తక్కువమందే ఉంటారు సాధారణ కుటుంబీకులు అందరూ సకల వస్తువులతో సలక్షణంగా కాపురాలు చేయలేరు గదా? ఏదో ఒక సమయంలో అవసరానికి ఇరుగు పొరుగు వద్ద, స్నేహితుల వద్ద ఏదో ఒక వస్తువు తెచ్చుకొనవలసుంటుంది అసలు ఇటువంటి వస్తువుల అవసరాలు ఇరుగు పొరుగుల మధ్య ఆడవారికే కలుగుతుంటయ్ పుస్తకాల దగ్గర నుంచి జంతికల గొట్టం వరకూ గల చిన్న చిన్న వస్తువులు ఏదో ఒక సమయంలో తెచ్చుకొనవలసి ఉంటుంది ఐతే ఈ తెచ్చుకొన్నవి ఎంత జాగ్రత్తతో తిరిగి వారికి యిస్తారనేదే అసలు సమస్య. సామాన్యంగా మన స్నేహితులూ మనవంటి పరిస్థితిలోనే ఉంటారు. సమస్తం ఆకాశమంటే ధరలు గల ఈ రోజులలో మధ్య తరగతి కుటుంబీకులు, రోజు కూలి తెచ్చుకొనేవారు జీవితాలు ఎలా గడుపుతున్నారో వారికే తెలుసు ఇటువంటి పరిస్థితిలో ఏ వస్తువైనా ఆ గృహిణి ఎంతో ప్రయాస మీద కొనవలసివుంటుంది అవసరానికి మనకు వస్తువు ఇవ్వడమే గాక దానికయే రిపేర్ ఖర్చులు భరించమనిగాని లేక మొత్తం నాశనమైతే క్రొత్తది కొనమన్కోమనిగాని ఎంత కష్టంగా ఉంటుందో ఒక్కమారు ఆలోచించాలి పోనీ, విరిగిన వస్తువుకు బదులు క్రొత్తది తీసుకొనేందుకు గాని, లేక కనీసం 'బాగుచేయించి పెట్టండి' అని కాని అనలేము ఎందుకంటే అదే ఇరుగు పొరుగుల మధ్య ఉన్న సున్నితమైన సంబంధం ఇచ్చిన వస్తువు ఏ రూపంలో తిరిగి వచ్చినా సరే, పైకి నవ్వుతూ 'సరవాలేదులెండి' అంటూ తీసుకొని లోలోపల బాధపడవలసిందే 'ఇదెందు కిలా అయింది' అని అనగల ధైర్యం మటుకు ఉండదు

ముఖ్యంగా పుస్తకాల విషయంలో మరీ బాధ—ఏమీ తోచడంలేదని వినయవిధేయతలతో పట్టుకెళ్లిన పత్రిక తిరిగి మరో వారానికి వాళ్ళబ్బాయి చేత పంపేటప్పుడు దానికి ఏ కాలానా అట్టమీది బొమ్మగాని, అట్ట చివరి బొమ్మ కాని ఉండనే ఉండవు. ఒకవేళ ఖర్మజాలక ఉన్నా పెన్సిలు గీతలో, పెనా గీతలో, సిరా మరకలో ఇలా వేషం వేసుకొని ఉంటుంది పుస్తకం ఇచ్చిన మనమే ఒకటికి రెండు మార్లు కబురుపెడితే "ఇంకొక్క కథే ఉంది", "ఇంకొంచెం చదవాల"నో అన్న తల్లి ఇంకోమారు పంపించామంటే "బంగారమా భాగ్యమా?" అనో, "కొరుక్కు తినేస్తామా?" అనో ఏవో నాలుగు అక్షింతలు వేసి మళ్లీ వారంది అడిగి రమ్మంటుంది ఏమాత్రం కొంచెం సంస్కారం కల వారయినా జరిగిన పొరపాటుకు కొంచెం నొచ్చుకుంటూ, మరికొంచెం సిగ్గుపడుతూ తప్పు ఒప్పేసుకుంటుంది అదీలేని మహాతల్లి దర్జాగా ఇచ్చినంపి, మళ్లీ క్రొత్తది పట్టుకురమ్మంటుంది "ఇవ్వను" అని అనే ధైర్యంలేదు గనుక (అంటే తద్వారా వచ్చే ఆశీర్వచనాలను భరించే శక్తిలేక) మనసులోనే దిగులుపడుతూ, కొడుకుని యుద్ధానికి పంపే తల్లిలాగా ఇచ్చేయాలి ఈ పైని రాసింది కేవలం పుస్తకాలే అనుకోకండి ఇచ్చినది తిరిగి పవ్యంగారాని ప్రతి వస్తువును గురించన్న మాట

ఇక కొంచెం విలువైన వస్తువుల విషయం చూద్దాం—ఫ్లాస్కు, థర్మామీటర్, ఐస్‌బేగ్



అందమా్, ఆకర్షణా!

—ప్రభాకర్ మహాత్రే

హోల్డార్, టీసెట్, విలువైన పుస్తకాలూ— ఇవే కావనుకోండి—ఇటువంటి తెగకు చెంది, సాధారణ గృహస్థులకు చాల విలువైనవిగా కనుపించే వన్నమాట. ఇటువంటివాటికి ఆడవారు సామాన్యంగా రారు. మగవారే వస్తారు సరాసరి వారినే అడుగుతారు ఇక ఆ బ్రహ్మాస్త్రానికి తిరుగేలేదన్న మాట. మనకున్నదేదో, అడిగేరు గనుక, అవసరం గనుక తప్పకుండా ఇచ్చితీరాల్సిందే. (తిరిగి అది ఏ రూపంలో వచ్చినా ఆ విషయం ఇపుడు అనవసరం) వస్తువు ఉన్నది గావున ఇవ్వాల్సిందే. ఈరోజు మనమిస్తేనే రేపు మన కిస్తారు. నిజమే. ఇవ్వాల్సిందే కాని, ఇచ్చేముందు ఆ ఎదుటి వ్యక్తి జాగ్రత్తనుబట్టి, సభ్యతనుబట్టి ఇవ్వాలని నా అభిప్రాయం. ఎప్పుడైతే ఒకటికి రెండుసార్లు తనకు వస్తువు పుట్టలేదో, అపుడే ఆ యింటివారు కాస్త జాగ్రత్త అయినా నేర్చుకొంటారు— లేదా అడగడంమాని కొనుక్కోనయినా కొనుక్కొని తమ ఇష్టం వచ్చినట్లుగా విరగ్గొట్టుకుంటారు కాని గృహిణి యొక్క ఈ తర్క వితర్కాలన్నీ వంటింట్లో నాలుగు గోడలకు మొరపెట్టుకోవలసిందే. ఒక కప్పు కాఫీతోపాటు, ఆ వస్తువును సంతోషపూర్వకంగా స్నేహితుని కిచ్చి అంతదూరం సాగనంపి మరీ ఇంటికొచ్చే శ్రీవారు, అది తిరిగి ఎన్నాళ్లకు ఏ రూపంలో వస్తుందోననే దిగులుతో చిన్నబోయిన శ్రీమతిగారి ముఖాన్ని ఏమాత్రం లక్ష్యపెట్టరు పెట్టాల్సిన అవసరం గూడ లేదంటారు

అసలీ వ్యాసాన్ని నాచేత వ్రాయించింది, మా ఫ్లాస్క మూడు నెలలు నేను లేని సమయంలో పట్టుకపోయి వాడుకొని, మరలా నే నొచ్చాక మావా రెళ్లి అడుగుతేగాని అది మాకు చేరలేదు అది మాకు చేరేనాటికి దాని పరిస్థితి ఎలాగుంది అంటే—బిరడా పోయిందేమో, దానికి పట్టని బిరడా వేరే ఒకటి పెట్టేరు అతి శ్రమమీద. లోపల తళతళ మెరవవలసింది పోయి అమావాస్య చీకటిలాగా, నల్లగా పేరుకపోయింది పేరుకున్న ఆ పదార్థ మేంటో మా కిప్పటికీ తెలియదు. ఎన్ని విధాల కడిగి నానబెట్టినా, ఇసుమంత కూడా ఊడి రాలేదు ఏం పోసినా నిముషాలమీద దబ్బుగా విరిగి పొయ్యేవి ఇక ఎందుకని అంతా బాగు చేయించుకుని తొమ్మిది రూపాయలు వదిలించుకొన్నాము. అయితే నా బాధంతా ఏమిటంటే డబ్బు ఖర్చయినందుకు కాదు—కనీసం మాట మాత్రమన్నా ఇలా జరిగింది అని చెప్పకుండానే వారి స్నేహితులు ఆ ఫ్లాస్కను పైన శుభ్రంగా తుడిచి, 'దొంగకు తేలు కుట్టినట్లు' అనే సామెతలాగా గప్‌చిప్‌గా ఇచ్చేశారు. ఇంటికి వచ్చి పాలు పోసుకొందామని విప్పితే ఇదీ కథ ఎం ఏ చదివిన మావారి స్నేహితులయొక్క సంస్కారం నేను చెప్పకుండానే మీకు అర్థమయివుంటుంది ఐతే ఇక్కడ సంతోషించదగినదేమంటే ఆయన మళ్లీ మా ఇంటికి మరో వస్తువుకి రాలేదు పాపం!

అందుకే—ఇతరుల దగ్గిర ఏమైనా తెచ్చుకొంటే "నొప్పించక, తానొవ్వక" అన్నట్లుగా ఇచ్చిన వారికి, పుచ్చుకొనేవారికి—ఇద్దరికీ బాధ లేకుండా అతి జాగ్రత్తగా వెంటనే తిరిగి ఇచ్చివేయడం ఎంతైనా అవసరం అంతేగాని మన అవసరం తీర్చడమే గాక, దాని ద్వారా వచ్చే కష్టనష్టాలను గూడ వారిచే భరించమనడం మరీ అన్యాయము. ఈ వ్యాసం ఎవరినైనా బాధించి ఉంటే క్షమించ గలరని భావిస్తున్నాను. ★

ప ం తు లు :

గులాబ్ జామ్

దీనికి కావలసిన వస్తువులు —

మద్రాసు పడి అయితే ఒకటి, మామూలు శేరుతో అయితే ఒకటిన్నర చిక్కని గేదెపాలు.

ఒక శేరు అంటే 20 తులా. తాజా మైదాపిండి

అర్ధవీసె చక్కెర

అర టీ స్పూన్ సోడాఉప్పు.

ఒకటి, లేక ఒకటిన్నర తూకం శేర్ల నెయ్యి

మంచి చిక్కని గేదెపాలు తెచ్చి పొయ్యి సెగన ఉంచి కలుపుతూఉండి, కోవా తయారు చేసుకోవాలి అంటే పాలు గట్టిగా ముద్దగా అయ్యే వరకు పొయ్యిమీదనేఉంచి, నిలపకుండా కలుపుతుండాలన్నమాట. అలా ఉంచేస్తే కోవా అడుగంటుతుంది. కనుక కలియ బెట్టడం ఆపకూడదు. ఇలా తయారు చేయడం ఓపికలేక కొట్లో కోవా దొరికే అవకాశం ఉంటే ఒక శేరు అంటే 20 తులాలు కోవానే తెచ్చుకోవచ్చు. ఏకంగా మంచి పాలతో గనక తయారుచేస్తే ఈ కోవా సరిగ్గా శేరూ ఉంటుంది


మైదా ముక్క వాసనదిగాక, తాజాది తెచ్చి, శుభ్రంగా జల్లించుకోవాలి ఈ మైదా తూకం కోవా తూకం ఒక్కటిగా ఉండాలి గులాబ్‌జామ్ సరైన పాకంలో రావాలంటే ఈ తూకం విషయంలో జాగ్రత్తపడడం అవసరం ఎలాగయినా తాము సంపాదించి తూచుకోవడం ఉత్తమం

ఈ తాజా మైదాని, కోవాని ఒక వెడల్పాటి గిన్నెలోవేసి బాగా కలపాలి. అంటే ఏ మాత్రం కోవా కనుపించకుండా పిండిలో సమానంగా అయిపోవాలన్నమాట. అప్పు డందులో అర్ధ టీ స్పూన్ సోడావేసి మరొకమారు బాగా పిండిగా అయ్యేట్లు కలియబెట్టాలి.

పొయ్యిమీద పాత్రఉంచి అందులో అర్ధవీసె చక్కెరవేసి $1\frac{1}{2}$ గ్లాసుల నీళ్లు పొయ్యాలి ఈ చక్కెరంతా కరిగేసరికి కొంచెం వేడెక్కుతుంది ఇలా అంతా కరగగానే అందులోనుండి $\frac{1}{4}$ కప్పు పాలు వేరుగా తీసి చల్లారబోయ్యాలి బాగా చల్లారక, అది పిండిలో పోసి బాగా కలిసేటట్లు కలిపి, తర్వాత కొద్దిగా పాలుగాని, నీళ్లుగాని చిలకరిస్తూ పిండిని గట్టిగా ముద్దగా కలపాలి ఈసరికి పాకం ఉడుకుతుంది దీనికి తీగె లా పవసరంలేదు లేత పాకం ఉడుకుతున్నట్లు తయారు కాగానే దించి, ప్రక్క కుంపటిలో రెండు నిప్పులు వేసి దానిపైన ఉంచాలి పిండిని మనకు కావలసిన. సైజులో గులాబ్‌జామ్‌లు చేసి ఉంచ కోవాలి పొయ్యిమీద మూకుడు ఉంచి అందులో నెయ్యి పోసి కాగ నివ్వాలి. మరీ పొగలు వచ్చేట్లు గాక, మామూలుగా మరగగానే పొయ్యిమీదనుండి దించి ఒక్క నిమిషం చల్లార నివ్వాలి తర్వాత దొండకాయ ఆకారంలోగాని, లేదా పొడుగ్గాగాని చేసి ఉంచుకున్న గులాబ్‌జామ్‌లని అందులో 3, 4 వెయ్యాలి. నెయ్యి మనకు కావలసిన వేడిలో ఉండాలి. ఎక్కువైందా అని తెలుసుకోవడాని కొక గుర్తు చెప్తాను. నేతిలో జామ్‌లని వెయ్యగానే అవి పొంగి తేలకూడదు. మెల్లిగా అడుగునుండి బుడగలు రావడం ప్రారంభం కావాలి అప్పుడు మూకుడుని పొయ్యి (కుంపటైతే మరీ మంచిది) మీద ఉంచి, క్రింద సెగంతా బాగా తగ్గించెయ్యాలి. అంటే అతి సన్నని సెగమీద తాపీగా వేయించాలన్నమాట. కాస్త దోరగా వేగగానే పళ్లెంలోకి తీసుకుని తిరిగి మూకుడు దించి కొంచెం చల్లారనిచ్చి మరొక వాయ వెయ్యాలి. ప్రతిసారీ మూకుడుదించి ఆరనిచ్చి జామ్‌లు వెయ్యాలని మాత్రం మరువకూడదు తీసి ఉంచిన జామ్‌లని రెండు నిమిషాలపాటు చల్లారనిచ్చి పాకంలో వేసి రెండు నిమిషాలు నాననిచ్చి వేరే వెడల్పాటి పాత్రలో తీసి ఉంచాలి. ఇలా ఏసారి కాసారితీసి వేస్తూ రావడంవల్ల మిగిలినవి కూడా చక్కగా పాకం పీల్చుకునే అవకాశం ఉంటుంది ఇలా అన్నీ తయారయ్యాక వెడల్పాటి పళ్లెంలోగాని పేర్చి మిగిలివున్న పాకాన్ని అందులోపోస్తే అవ్వి సమంగా పాకం పీల్చుకుని, రుచిగా తయారవుతాయి గులాబ్‌జామ్‌తోపాటు ప్లేటులో రెండు స్పూన్ల పాకాన్ని కూడావేసి సర్వ్ చేస్తే బాగుంటుంది

ఇవి చెయ్యడంలో కొన్ని మెలకువల్ని పాటించాల్సి ఉంటుంది పిండి, కోవా మొదట కలపడం బాగా ఎక్కువసేపుచేస్తే బాగుంటుంది. పాకం పిండిలో చప్పగా చల్లారాక కలపాలి ఏమాత్రం వేడిగా ఉండగకూడదు చక్కెర పాకం మరీ చిక్కగా ఉండకూడదు అలా ముదిరేటట్లు కనిపిస్తే మరి కాసిని నీళ్లు పొయ్యొచ్చు ఇష్టమైన వాళ్లు మిఠాయి రంగు పాకంలో కలుపవచ్చు ఈ అన్నిటి కన్నా కాల్చడం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపడం పైనే గులాబ్‌జామ్ రుచి ఆధారపడి ఉంటుంది. చెప్పిన పద్ధతి ప్రకారం చెయ్యక కాస్త హడావుడి చేశారంటే గులాబ్‌జామ్ మధ్యని కాస్త గట్టిగా నిలిచిపోయే అవకాశం ఉంది ఈ సూచనల్ని మరువకచేస్తే చెడుతుందనే బాధేలేదు ఒక్కసారి ప్రయత్నించి చూడండే!

—టి. భూమాదేవి ★



In a man's world
MONARCH
AFTER SHAVE LOTION

వరుస తీర్చడము వల్ల ప్రయోజనమ్మో



వైజ్ఞానిక గాథాశతి

17

డాక్టర్

బంగారము, వెండి, ఇనుము, బొగ్గు, పాద రసము ఆక్సిజను, హైడ్రోజను, వంటి రసాయనిక మూలపదార్థాలు అధిక సంఖ్యలలో తెలిసిన తొలి రోజులలో రసాయనికులు మూలపదార్థాలను వర్గములు (గ్రూప్స్) గా విడదీసే యత్నము చేశారు లోహములూ అలోహములూ అన్నది తొలివిభజన లోహములు మెరుగూ, తంత్రీకరణీయతా, సాగుడూ వంటి గుణాలతో గంధకము, బొగ్గువంటి అలోహములకు భిన్నవర్గముగా తోచాయి ఈ వింగడింపు విశాలమై పోయింది డోబరీనరు—క్లోరీను, బ్రోమీను, అయొడీను, వల్ఫరు, సెలీనియము, టెల్లూరియము, రాగి, వెండి, బంగారము, అంటూ మూడు మూడు మూలకాల్ని గుంపుగా విడదీశాడు అన్ని మూలకాలకంటే తేలికైన హైడ్రోజను పరమాణు భారము ఒకటి అనుకుంటే మూలపదార్థాల తారతమ్య భారాలు లెక్కగట్ట వచ్చును ఆక్సిజను పరమాణుభారము 16 అనుకుని లెక్కగట్ట వచ్చును ఈ రెండో పద్ధతిలో కనుక్కున్న పరమాణుభారాలు—పై మూడు మూడు గుంపులవి క్రమంగా సమమైన మెట్లవలెనే పెరుగుతున్నవని చెప్పి, డోబరీనరు ఒక వరుసనుకూడా చూపించాడు

1864లో న్యూలెండ్సు మూలపదార్థాలను వాటి పరమాణు భారాలవరుసలో వ్రాస్తే, ఏ మూల పదార్థము నుంచేనా ఎనిమిదోది ఆ మొదటి మూలకము గుణాల్నే చూపుతుందన్నాడు స్వరాలలో ఎనిమిదోది పైస్థాయి స్వరము కావడము వల్ల ఈ సూత్రానికి స్వరస్థాయి సూత్రము అని పేరుకూడా పెట్టేడు

మెండలీఫు అనే రష్యను విజ్ఞాని "పరమాణువుల భారానికీ వాటి ధర్మాలకూ సంబంధముండి ఉండాలి కనక పరమాణువుల భారములూ వాటి విజ్ఞాత ధర్మాలూ వ్రాసి చూసుకుంటే ఆ సంబంధము తెలుస్తుంది" అని తర్కించుకుని, పరమాణువుల భారాలూ వాటి ధర్మాలూ ఒక్కొక్క దానికి ఒక్కొక్క కార్డు ఉపయోగించి రాశాడు వాటినన్నిటినీ వరుసగా పేర్చి పరిశీలిస్తే "పరమాణువుల ధర్మాలు వాటి పరమాణుభారాల వరుసలోనే మారుతున్నాయని వాటిని పరమాణు భారాలను బట్టే కొన్ని వరుసలుగా ఏర్పరచవచ్చునని" తేలింది అప్పటికి తెలిసిన పరమాణువుల్ని పరమాణురాధిక్యముతో అడ్డ వరుసలుగా తీర్చి, మొదటి వరుసలోని పరమాణువుతో పోలికలు గల బరువు పరమాణువుల్ని వాటికి దిగువన నిలువు గళ్లలో వచ్చేటట్టు ఏర్పరిచాడు


హైడ్రోజను హీలియములు మొదటి అడ్డ వరుస లిథియము, బెరీలియము, బోరానూ, కర్బనము, నైట్రోజను, ఆక్సిజను ఫ్లోరీను, నియానులు రెండో అడ్డ వరస లిథియముమీద హైడ్రోజనూ నియాను మీద హీలియము వ్రాయాలి. సోడియము, మెగ్నీషియము, అల్యూమినము, సిలికను, భాస్వరము, గంధకము, క్లోరీను, ఆర్గానులు మూడో వరస ఇలాగ 10 అడ్డ వరసలూ, 16 నిలువు వరసలూ గల గళ్ల పథకము (Table) లో అప్పటికి తెలిసిన మూలకములన్నిటినీ ఇమిడ్చి వ్రాశాడు ఈ వరుసలలో (1) నిలువుగళ్ళ లోని మూలకాలు పోలికల్ని చూపేయి (2) అడ్డ గళ్లలోని ఏ మూలపదార్థము గుణాలైనా దానికి ఇటూ అటూవున్న మూలకాల గుణాలకు సగటు ధర్మాలు కనపర్చేయి (3) మెండలీఫుకి ముందు మూలకధర్మాల్ని బట్టి తొలిరోజుల రసాయనికులూ డాబరీనర్, న్యూలాండ్సు వైజ్ఞానికులూ చెప్పిన గుంపులన్నీ ఈ మెండెలీఫు పథకములో చక్కగా ఇమిడి పోయాయి విశేషించి మెండెలీఫు వరుస పద్ధతివల్ల అంతవరకూ తెలియని మూలకముల ధర్మాలను అంచనాకట్టి చెప్పడానికి వీలయింది ఈ క్రిందిది మెండెలీఫు పథకములోని ముక్క.

బె9	బో11	కా12	నై14
మె24	అ27	సి28	భా31
కే40	—	టై48	వె51
జిం65	—	—	ఆ75

మూలకాల్ని వరుసలలో వెయ్యడములో 'కే' అన్న కేల్షియము తర్వాతా, 'జిం' అన్న జింకు తర్వాతా ఖాళీలు వదలవలసి వచ్చింది, నిలువుగళ్ల లోని మూలకముల పోలికను పరిపాలించడానికి మెండలీఫు ఈగళ్లలోని మూలకాలు భవిష్యత్పరిశోధనవల్ల తెలుస్తాయన్నాడు, వాటికిటూ అటూ వున్న మూలకాల ధర్మాల సగటును అంచనాకట్టే ఈ అజ్ఞాతమూలకాల గుణాలు ఇవీ అని జోస్యము చెప్పేడు ఆ మూడు మూలకాలూ—స్కేండియము, గెలియము, జెర్మేనియములు— 1879, 1875, 1886 సంవత్సరాలలో నిల్సను, బోయిబాడ్రన్, వింక్లర్లు కనిపెట్టేరూ, వాటి ధర్మాలు మెండెలీఫు చెప్పిన వాటితో సరిపోయినాయి


వస్తు బాహుళ్యమూ, ధర్మభేదమూ కానవచ్చినప్పుడు మెండెలీఫు చేసిన వరుస పేర్పుడు పద్ధతి పరిశోధకులకు చక్కగా పనికి వస్తుంది తెలుగునాటి బౌద్ధక్షేత్రాల్ని రాష్ట్ర పటములో గుర్తించి, ఆనాటి బౌద్ధుల రహదారులు నిర్ణయించారు కె ఆర్ సుబ్రహ్మణ్యంగారు తేదీలు తెలియని జైన విగ్రహాల వెనుక రాతిపలక క్రమంగా తరిగిన వరుసలో ఆ విగ్రహాలను పరిశీలిస్తే వాటి కాలాలు చూచాయగా తెలిశాయి, కనబడ్డ జైన విగ్రహాలన్నీ ఈ వరసలో ఇమిడి పోయాయి

భారతదేశము నుంచి చీనాదేశానికి వెళ్లే రహదారులలో బౌద్ధ యుగమునాటి శిథిలస్థూపాలు—ఎడారి ఇసుకలో కప్పబడి పోయినవి— కనిపెట్టే యత్నంతో అర్ ఎల్ స్టీను, దూరంగా వున్న స్థూపాలమధ్యని ఇసుక గుట్టలు వెతికి కొత్త స్థూపాల్ని తెరచి చూపించడు తెలిసిన వరుస మ్యాపులో వేసినందువల్లనే అతనికి కప్పబడిన స్థూపాలు ఇక్కడిక్కడ ఉండవచ్చునని అనుమానం కలిగింది. ★



([illegible])

[illegible]



సంపెంగలూ సన్నజాజులూ



అవసరాల రామకృష్ణారావు

జరిగిన కథ

మంజుల వివాహం అవుతుంది. సహృదయం గల అన్న చెల్లెల్ని చదువుకోమని సలహా యిస్తాడు. ఆరేళ్ళు గడిచేప్పటికి బి. య్యే. పట్టాతో బాటు వాలు గొళ్ళ మధురిమను కూడా పొందుతుంది మంజు. ఎం. ఏ. పరీక్షకు బలవంతంచేసి భర్తని ఒప్పిస్తుంది. కానీ ఆమె పాసవుతుంది, భర్త ఫెయిలవుతాడు. తనకు చదువు మీద శ్రద్ధ లేదని చెప్తాడు. మంజు అన్నయ్య సంసారం కుంటువడుతుంది. భర్తకు తెలీకుండా తన నగను అమ్మి అన్నయ్య అప్పును తీరుస్తుంది. అన్నయ్య సంసారంగురించి, ఆరోగ్యంగురించి తెలియకపోవడం వల్ల ఆందోళన పడుతుంది మంజు. అక్కడికి వెళ్ళిచూద్దామన్నా వీల్లేకపోతుంది. భార్యా భర్తల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. ఎం. ఏ. సెకండ్ క్లాస్‌లో పాసవుతుంది మంజు. హరిగోపాల్‌తోచేరిన మంజుల భర్త ప్రవర్తన రోజురోజుకీ విపరీతంగా తయారౌతూ ఉంటుంది. అన్నయ్యకు ప్రమాదంగా ఉందని తెలిసి భర్తకి చెప్పకుండా ప్రయాణమవుతుంది మంజు. అన్నయ్య ఆరోగ్యం పూర్తిగా పాడైపోతుంది. కంటి చూపు కూడా దెబ్బతింటుంది.

20

డాక్టరుగారి దగ్గిరుండి ఇంజక్షనుమీద ఇంజక్షను ఇచ్చినా అన్నయ్య స్థితి ఏమాత్రం మెరుగవలేదు. ఆఖరి ప్రయత్నంగా తగినంత డోసుతో మార్ఫియా ఇచ్చేశారు. మరొక అయిదు నిముషాలకి అన్నయ్య కూర్చున్నట్టే కూర్చుని ఒక పక్కకి తలవాల్చి నోరు తెరుచుకుని నిద్రకి ఉపక్రమించాడు.

కరుణాకరంగారు వదిననీ, అప్పన్ననీ అన్నయ్య దగ్గిర కూచోపెట్టి నన్ను వీధి గదిలోకి పిల్చేరు.

'అమ్మా, నాకు తెలిసిన అన్ని రకాల మందులూ వాడి చూశాను. రెండు మూడు వారాలైకోర్సు మార్చి చూశాను. డోసు కూడా ఎక్కువ చేశాను. దగ్గుపోటు తగ్గడానికని మందిస్తే వేడిచేసి నిద్ర పట్టడంలేదు. నిద్రకి మాత్ర లిస్తే జీర్ణం దెబ్బ తింటోంది. ఇదొక విష వలయంలా తయారైంది. రోగం తగ్గుతున్నమాట అటుంచి ఏరోజుకారోజు ఎక్కువైన లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.'

'డాక్టరుగారూ! మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పిలిచినప్పుడల్లా వచ్చి వెంటనే మందు ఇవ్వబట్టి గాని మేం ఏమైపోదుమో? ఇంతకీ మందులు కొనుక్కోవడం తప్ప మీ శ్రమకు ఏవిధమైన పారితోషికమూ ఇంతవరకు ఇవ్వనేలేదు!'

'రోగం తగ్గుముఖం పట్టనపుడు పుచ్చుకోడానికి మాత్రం మాకు మనసెలా ఒప్పుతుంది తల్లీ! మీ ప్రసాద్‌నేకాదు, ముకుందరావుగారిని కూడా నేను బాగా ఎరుగుదును! ఏం పాపం చేసుకున్నారని అంత మంచి కుటుంబం ఇలా తయారైందో నాకు అర్థంకాదు. విజృంభించినపుడు ఏవో ఇంజక్షన్లు ఇచ్చి రోగాన్ని బలవంతాన అణగద్రొక్క గల్గుతున్నానుగాని మొదలంటా తీసెయ్యడంగాని, కనీసం చికిత్స చెయ్యడంగాని నావల్ల కాకపోతోంది. ఇలా ఎన్నిసార్లు అణిచి పెట్టడానికి సాధ్యమా అని కూడా అనిపిస్తోంది.'

'అయితే ఏమంటారు డాక్టరుగారూ?'

'నా ఆయనకి వెంటనే వైరిచ్చి పిలిపించు తల్లీ.'

అణచిపెట్టుకున్న దుఃఖం కట్టలు తెంచుకుని ప్రవహించింది.

'దుఃఖపడి ఏం లాభం తల్లీ' మన చేతుల్లో ఏముంది?'

'మన చేతుల్లో ఏముందని శాస్త్రం చదువుకున్న వైద్యులే వేదాంతం మాట్లాడుతుంటే ఇంక మాకు దిక్కేముంది డాక్టరుగారూ! మధ్యలో ఇలా మమ్మల్ని దుఃఖసముద్రంలో ముంచి వెళ్ళిపోతారా? చివరిదాకా వ్యాధితో పోరాడ్డం మీ బాధ్యతకాదా?'

ఆయన మనస్సుకి ఏం నొప్పి కలిగిందో తెలీదు. తలపట్టుకుని కుర్చీలో కూలబడ్డారు. పది నిముషాలు ఆలోచించారు. హృదయానికి సంబంధించిన వ్యాధుల్ని కుదర్చడంలో ప్రత్యేకత సంపాదించిన వైద్యుడొకడు ఉన్నాడట. ఆయన ఎడ్రసు ఇచ్చారు. ఒక్క ఎల్లోపతియేకాక, హోమియోపతీ ఆయుర్వేదమూ కూడా ఆయన ఉపయోగిస్తాడట. డబ్బేమీ పుచ్చుకోడట. ఎటొచ్చి ఇంతమందీ ఆయన దగ్గిరకు వెళ్ళి అక్కడ కొన్నాళ్ళు ఉండడానికి తగిన సొమ్ముందో లేదో చూసుకోడం, అన్ని విధాలా బాధ పడుతున్న రోగిని అక్కడికి తీసికెళ్ళే సాహసం బాధ్యతతో స్వీకరించడం, ఇవి బాగా ఆలోచించుకుని నిర్ణయానికి రావలసిన విషయాలు.

'నేను కేవలం ఒక మార్గం మాత్రమే సూచిస్తున్నాను. ఇది ఒక ఆశాలేశం మాత్రమే. దీని మీద పూర్తిగా ఆధారపడకండి. రోగం నా చేతిని దాటిపోయింది. కనుక నాకు నమ్మకమున్న మరొక డాక్టరిపేరు సూచిస్తున్నాను. అంతే. మరి నేను వెడతాను. భగవంతుడు మీకు మేలు చేకూర్చుగాక!' డాక్టరుగారు గబగబ నడిచి వెళ్ళిపోయారు.

ఆశాలేశం అన్నమాట వినగానే నిరసమైన నవ్వొచ్చింది నాకు. ఆడే ఆడించే ఆ మాయా మానుష విగ్రహుడి లీలలతో వెర్రివాడైన మానవుడు దేన్ని చూసి బతుకుతున్నాడు? రేఖా మాత్రమే కావచ్చు లేశప్రాయమే కావొచ్చు. జీవన సర్వస్వమైన ఆశ విలువ ఎంతని!

లోపలికి వెళ్ళాను. అన్నయ్య దగ్గిర అప్పన్న మాత్రమే ఉన్నాడు. ఇంకా లోపలికి వెళ్ళాను. వదిన దేముడికి దండం పెట్టుకుంటోంది.

'ఆయన బాధలు నేనే చూడలేకుండా ఉన్నాను, దయామయుడవైన నువ్వెలా చూస్తూ వూరుకున్నావు? ఈ బీదరాలు నీ దగ్గిరకు రాలేదు. కానుకలూ, మొక్కుబడులూ చెల్లించుకోలేదు. త్రికరణశుద్ధిగా నిన్ను ప్రార్థించడం తప్ప ఈ దీనురాలు యింకేమీ చెయ్యలేదు. తండ్రీ వెంకటరమణమూర్తీ, మమ్మల్ని క్షమించి, రక్షించవా?'

కనుకొలుకులు పమిటచెరగుతో తుడుచుకుంటూ వదినను యివతలికి పిలిచాను. నేను డాక్టరు దగ్గిర విన్నదంతా ఆమెకు చెప్పవలసిన అవసరం లేకపోయింది. ప్రక్కనుండి ఆమె అంతా వినవే విందిట, ఆతృత అలాంటిది!

'సమయం వచ్చినపుడే మనుషుల మంచి చెడ్డలు తెలిసేది. ఆపదలు వచ్చినపుడే మన ధైర్య స్థైర్యాలు ప్రదర్శించేది వదినా! కూచుని కుమిలిపోడానికి మన కిక టైం ఏమీ మిగలలేదు. అవకాశం ఉండీ కూడా అన్నయ్యలాంటివాడు ఆర్థిక యిబ్బందులకు లోనై అన్యాయంగా అంకితం అయిపోడం నా కిష్టంలేదు. డబ్బులేక వాడికి ట్రీట్‌మెంట్ చేయించలేకపోతే బతికున్నన్నాళ్ళూ ఏడవవలసి ఉంటుంది.'

మనుషుల ఆలోచనలు చిత్రమైనవి! 'దృష్టి లేని బ్రతు కెందుకు?' అని ఒకప్పుడు అనుకున్నాం. 'దృష్టి లేకపోతే ఆదే పోయె వాడలా కుర్చీలో కూచుంటే అంతే చాలు. బ్రతికుంటే అదే పదివేలు!' అని యిప్పుడనుకుంటున్నాం.

నే నింకేమీ ఆలోచించలేదు. మెళ్ళో గొలుసు తీసేశాను. కుడిచేత్తో ఎడంచేతి గాజులు తీస్తున్నాను. వదిన నా రెండు చేతులూ గట్టిగా పట్టుకుంది.

'ఇదివరకే జీవచ్ఛవంలా బతుకుతున్నాను. ఇంకా నా ప్రాణాలు తియ్యొద్దు. ఆయనే కాదు నేనే ఇది భరించలేను. ఎంతమాత్రం సహించలేను.'

'అవును నేనే సహించగలను. మీ హృదయాలే నవనీతాలు. నే నొక బండరాయిని. ఇంత పిల్ల చేతి నుంచి కూడా నువ్వు గాజులు తీసేస్తుంటే, ఆపిల్ల హృదయ విదారకంగా ఏడుస్తుంటే బతికుండి భరించవలసినదాన్ని నేనే. ఆశయాలూ, ఆదర్శాలూ మీకే ఉన్నాయి. నాకేం లేవు. నేనొక కఠిన శిలాఫలకాన్ని. కదూ?'

పదిని మాట్లాడలేదు. తల దించుకు కూచుంది.

'పట్టుదల ఉంటే గాని పనులు జరిగేలా లేవు వేనిప్పుడే వెళ్ళి ఒక్క నగ లేకుండా టమ్మకు వచ్చేస్తాను అవసరం వచ్చినప్పుడు కాకపోతే లదుక్కుతినా? మళ్ళీ ఒప్పుకోవూ, నగలన్నీ తీసి మూటగట్టి మాలితో విసరేస్తాను, అంతే'

నాకంటే కఠినంగా ధృడంగా వదిన జవాబు చెప్పింది.

'ఎద్దు మళ్ళీలాంటి పనులు చేశావో, నేనే ముందు మాటిలో ఎడతాను. నా ఇష్టం లేకుండా నా గురించి నీ యిష్టం వచ్చినట్టు తీర్పు పెట్టడానికి నీ కెవడిచ్చాడు, అధికారం?'

'ఇది స్త్రీ ధనం. నా యిష్టమొచ్చినట్టు ఖర్చు పెట్టుకుంటాను'

'స్త్రీయే యింకొకరి ధనం అయినప్పుడు స్త్రీ ధనం అంటూ వేరే ఉందా? అబల అయిన స్త్రీ నుండి బలవంతు లెవరూ డబ్బు లాక్కో కుండా యీ మాయ తెర కప్పేరు స్త్రీ విత్త మధమాధమమ్ అని పేరుపెట్టి ఆ డబ్బు ఎవరూ ముట్టుకోకుండా మనవాళ్ళు కట్టుడి చేశారు కాని, స్త్రీ తన సొత్తు భర్తకు యివ్వకా తప్పలేదు, అపవిత్రమైనా యీ వాదా తప్పలేదు!'

'అప్పను అందుకనే చెబుతున్నాను. నేనా కట్టుబాట్లకి లొంగి ఉండనని ఆ శృంఖలాలు తెంపి పారేస్తానని మాంగల్యం తప్ప నన్ను గెలిచేది మరేదీ లేదని వదినా, అన్నీ తెలిసుండీ, ఆడదానివై యుండీ కూడా నన్నందుకిలా ఆటంక పరుస్తావు? నేక అన్నయ్యకు వెళ్ళొల్లిగాక తమాషా అయితే ఇదే డబ్బు అదమాధమం కాక అత్యుత్తమం అయిపోదా? ఆడదాన్నయి పుట్టటమే అగౌరవమా? మన ఇలవేల్పు నాగవారి లక్ష్మి కాదా?'

'మంగా! ఇలాంటి మన్నించరాని ప్రశ్నలు వేసి అవమానాలు ఎప్పుడూ రానీయకూడదమ్మా! భగవంతుడు మన కిచ్చిన దీనిని ఏ పరిస్థితుల్లోనూ శంకించకూడదు కూడా మీవారితో చెప్పకుండా వెనక నువ్వు నగ అమ్మడం అదీ మహా ఎకారణ [illegible] ఆ ఉపకారంవల్ల ఉద్ధరింపబడిందెవరు? ఎవరు మాటాడవేం, మవ్వా, మీ ఆయనా? నేనా, మీ అన్నయ్యా? మంగా, పడుతున్న బాధలు చాలక క్రొత్త క్రొత్త కోతలు కొని తెచ్చుకోడం దేనికి?'

నేను వాదీ చూశాను. ఎనిమిదిన్న రయింది పిల్లలు పడుకున్నారు. అన్నయ్య అలాగే భారంగా వూపిరి పీలుస్తూ, [illegible] వంతగా విశ్రాంతి [illegible] అలస్యం [illegible]

'[illegible] ఉంది [illegible] అడుగు తాను కాదగా [illegible] [illegible] కారంగరు [illegible] అన్నగార్ని [illegible] ఎక్కడికీ వెళ్ళవుగా? [illegible] ఇక్కడే ఉండి [illegible] అని [illegible] ఉండగా నే ఎక్కడి [illegible]'

వెంటనే బయలుదేరి [illegible] ముందు [illegible]గారింటికి చేరుకుని తలుపు కొట్టను [illegible] ఆ అమ్మాయి అంత రాత్రివేళా [illegible] తెరిగింది పోవర్టిసు చేసి యిచ్చింది

'అదేమిటక్కా, ఈ రెండు నాలాలకే మరీ అంత గుర్తుపట్టలేనంతగా అయిపోయావ్?'



అన్నయ్యా హార్టెప్పు కొస్త విరిపొదిగా ఉందికదా! నేను జరిగినదీ, వచ్చిన పనీ క్లుప్తంగా త్వరగా చెప్పేను. ఆయన్ని గురించి వివరా లడిగేను

'బావంతా అదోరకం మనిషక్కా! నాలుగ్గైదు రోజులపాటు క్యారియరు పంపించాను తరువా తేమో వద్దనేశారు. ఈయన్నేత కూడా చెప్పిం చాను. ఒప్పుకోందే ఏం చేసేది చెప్పు? ఫ్రండ్సు, హోటళ్ళూ, పేకాటా నువ్వుకూడా లేవు, అడిం దాటగా పాడింది పాటగా ఉంది చెప్పేదేమిటి? కీడులో మేలు ఆ వారిగోపాల్ వూళ్ళో ఉన్నట్టు లేదు రాత్రి ఇక్కడుండి ప్రొద్దుట వెళ్ళ కూడదూ?'

'ముందు అక్కడికే వెళ్ళవలసినమాట చెప్పే మగా, అన్నయ్యను నేను ఏ పరిస్థితిలో వదిలి వచ్చానో అందుకనే మధురమను వదిలేసి కూడా వచ్చేను మళ్ళీ వెంటనే వెళ్ళిపోవాలి'

వరళ మాయింటి గుమ్మందాకా వచ్చింది

'నీకు ఏమాత్రం సహాయం కావలసి వచ్చినా సంతోషంగా చెయ్యడానికి నే ఉన్నానని మరచిపోకు నేనేకాదు, ఆయన కూడా'

వీధి తలుపు తట్టేను ఆఫీసుబాయ్ తలుపు తీసి నన్ను చూసి, నాకూడా వాప లేకపోవడం చూసి, గతుక్కుమన్నాడు 'ఏందు కలా ఆశ్చర్యపోతావ్, నేనే. పైన బాబుగారేం చేస్తున్నారు? అడిగే దేమిటి? వినబడుతూనే ఉంది పేకాడుతున్నారు కాబోలు వెళ్ళ నే వొచ్చానని చెప్పు' వాడు కళ్ళు నులుపుకుంటూ, నావైపు తిరిగి తిరిగి చూస్తూ, మేడమీదికి పరుగెత్తేడు అయిదు నిమిషాల్లో తిరిగి వచ్చాడు తాళాల గుత్తి తెచ్చేడు 'ఈ తాళం గుత్తి మీ కిమ్మన్నారు' తలుపులవైపు చూశాను అన్నీ తాళాలు వేసిఉన్నాయి తీసుకుని పడుకోమని అభిప్రాయం కాబోలు

'ఇది ఆయన దగ్గిరే ఉంచుకోమను ముఖ్య మైన పనుందిట, మాట్లాడాలిట, రమ్మన్నానని చెప్పు'. నా కళ్ళల్లో ఎరుపు చూసి వాడికి దడ పట్టుకున్నట్టుంది మళ్ళీ పైకి పరుగెత్తేడు పావుగంటపైగా అలా మెట్లవైపు చూస్తూ నిలు చున్నాను ఆయన రాలేదు సరిగదా, కుర్రాణ్ణి కూడా రానియ్యలేదు! భర్త పక్కని కూచుని పరాయి మొగాళ్ళతో డబ్బేసి పేకాడే మహిళా మణుల్ని నేనెరుగుదును. నా మటుకు నాకు ఆ చుట్టు పక్కల ఉండడానికి మనస్కరించదు కాని, ఏం చెయ్యను, ఎంతకని వేచిఉండను? నెమ్మదిగా మేడ మెట్లెక్కి పైకి వెళ్ళాను 'అయ్యా బాబోయి, అమ్మగారు యిక్కడికే వచ్చేశేరు' అన్నాడు బాయ్ ఎర్రని నా కళ్ళూ, నల్లని నా జుత్తూ, తెల్లని నా చీరా చూసి ఆ అర్ధరాత్రివేళ వాళ్ళల్లో భక్తే రగిలిందో, భయమే కలిగిందో నాకు తెలీదు. ఎవరి మటుకు వాళ్ళు తొందర తొందరగా ముందున్న నోట్లనీ, చిల్లరనీ మూట గట్టుకుని ఆఫీసుబాయ్‌తో సహా గుట్టుచప్పుడుగా మేడదిగి వెళ్ళిపోయారు! ఇలాంటి సమయంలో వారు సిగరెట్‌ని ఆశ్రయించడం నాకు తెలిసిన విషయమే రెండు పీల్పులు పీల్చి, లేని ఉత్సాహం తెచ్చుకుని యిలా అన్నారు

'వూరునుంచి రావాలంటే యింతకన్న మంచి వేళా, నన్ను కలుసుకోవాలంటే యింతకన్నా మంచి జాగా నీకు తోచలే దనుకుంటాను' వెనుదిరిగి గబగబ మేడమెట్లు దిగి కిందకి వచ్చేశాను 'అరెరె, లదేమిటి?' అంటూ ఆయన సిగరెట్టు అవతల విసిరేసి నాకూడా క్రిందికి వచ్చేశారు

నన్ను చెయ్యి పట్టుకుని ఒక కుర్చీలో కూచో పెట్టి తను ప్రక్కకుర్చీ దగ్గిరగా లాక్కుని కూచున్నారు బలవంతాన నా గెడ్డం పట్టుకు పైకెత్తేరు

'అదేమిటి, ఏదో సరదాకి అన్న మాటకి అంతగా నొచ్చుకుంటావనుకోలేదు అయాం వెరీ సారీ చాలా రాత్రయిపోయింది పడుకుందాం పద అన్నట్లు మీ అన్నయ్యకిప్పు డెలా ఉంది? మధురాని తీసు కొచ్చేశావు కాదేం?'

నేను ఆ బుగ్గా ఈ బుగ్గా తుడుచుకుని ఆయన మొహంలోకి సూటిగా చూశాను, చెప్పుకోవలసిందీ, ఆశించవలసిందీ యింకా అక్కడేమైనా మిగిలి వున్నదా అని

'ఏమిటలా చూస్తున్నావ్? ఏం జరిగిందంటే మాటాడవేం? మీ అన్నయ్యకెలా ఉంది?'

మరుక్షణంలో ఆయన భుజంమీద తల వాల్చేసి ఉన్నాను బొటబొటమని నా కళ్ళమ్మట నీళ్ళు కారి పోయాయి కొంచెంసేపు ఆగి జరిగిన విషయా లన్నీ ఒక్కముక్క దాచకుండా చెప్పేను తరువాత అడిగేను

'మిమ్మల్ని రమ్మని రాశాను జవాబేనా రాయ మని ప్రార్థించాను నా విషయంలో మీరెందు కంతా నిర్దాక్షిణ్యంగా ఉన్నారు? ఉత్తరమ్మక్కేనా ఎందుకు రాయరు?'

ఆయన జవాబు చెప్పలేదు. నావైపు చూస్తూ కూచున్నారు

ఆయన వూరుకున్నా నా మనసు ఉండబట్ట లేదు

'ఒక్క కార్డుముక్కేనా రాయకపోడానికి మీ కేమిటి అడ్డొచ్చింది? కష్టసమయంలో నన్ను కాదని తిరిగితే మిమ్మల్నెలా అర్థంచేసుకోమంటారు? మీనుంచి నాకు కావలసిన జాలీ, సానుభూతీ, ప్రేమా లేకపోతే నన్నెలా బతకమన్నారు? అఖరికి ఈ కష్టైను ఏం చేసుకుంటారు!'

'ఈ విషయం నే వింత సీరియస్‌గా తీసుకో లేదు మంజూ. మీ అన్నయ్యకు యింతగా వ్యాధి ముదిరిందని కూడా నాకు తెలీదు జరిగిందానికి చాలా విచారంగా ఉంది'

ప్రేమ సుడిగాలి లాంటిది దానిముందు మా మామూలు గృహ కలహాల మేఘమాలికలు ఎటు వంటివి? క్షణం క్రితం రసాతలంలో ఉన్నట్టు బాధపడిన నాకు అప్పుడు హిమాలయంమీద ఉన్నట్టు అనిపించింది!

'నేను కూడా మిమ్మల్ని బాధపెట్టినదాన్ని అయాను ఈ నాలుగు రోజులకే ఎంతో నీరసంగా కనిపిస్తున్నారు నా కళ్ళకి మీరు!'

ఒక పావుగంటయాక ఆయన యిలా అన్నారు.

'అంతగా వ్యాధి ముదిరిపోయిందని చెబు తున్నావ్, అనవసరంగా అంత శ్రమపడి డబ్బు ఖర్చు పెట్టి ఆ వూరు తీసికెడితే మాత్రం వ్యాధి కుదురు తుందా అని!'

'ఇదేనా మీరు చెప్పవలసిన ధైర్యం? అందో కవి, ప్రాణం పోతుంటే చూస్తూ కూచుంటావా?'

'అదికాదు, ఇప్పుడంత డబ్బు ఎక్కడ తేగలమా అని?' నేనా అవకాశాన్ని దుర్వినియోగం చేసుకో దల్చుకోలేదు నా నగలు చూపించాను

'ఇదివరకు మిమ్మల్ని అడక్కుండా తొందర పడ్డాను, క్షమించండి ఇప్పుడు మీ అనుజ్ఞ తీసు కుని అమ్మదల్చుకున్నాను, దీవించండి' ఆయన కళ్ళలో నాకు కావలసిన భావమేమీ కనబడలేదు.

'నీ వంటిమీద సొమ్ము ఏవిధంగానూ అమ్ము కోవడం నా కిష్టంలేదు.'

'అయితే?'



'మరోకవిధమైన ప్రయత్నం చేద్దాం. కిళ్లు వారని తొందరపడకు ఇప్పుడు నేను నీకు తోడున్నా నుగా ! మరేం భయపడకు '

ఆయన మాటల్లో దేవుడు కనిపించాడు ఆ పది హేను రోజులకీ ఆ అయిదారు గంటలే విశ్రాం తిగా నిద్రించా మనుకుంటాను.

పదకొండు గంటలకి ఆయన జీప్‌మీద వచ్చేరు 'మా ఆఫీసర్ని బతిమాలగా యిదిచ్చాడు సొమ్ము మాత్రం మూరు రూపాయలు మించి అప్పు పుట్ట లేదు ప్రస్తుతావసరానికి చాలుగా !' ఇంతకుమించిన వరమేముంది ? తొందరపడి ఆయన్ని అపార్థం చేసుకున్నందుకు నేనే సిగ్గుపడ్డాను

'నేనే వద్దను కాని, యిప్పుడు ఆడిటింగ్ జరుగుతోంది ఏమాత్రం అవసరమని తోచినా టెలిగ్రాం యియ్యి' అన్నారు కూడా

జీప్‌లో కూచుని యింటికి వస్తూంటే పడ్డ కష్టాలన్నింటినీ మరచిపోయినట్లయింది అన్నయ్యకు కుదిరిపోయినట్లు, కంటిచూపు వచ్చేసి నట్టు, ఎప్పట్లా మేం ముగ్గురం 'అయిదు మూడు కొళ్లు' ఆడుతున్నట్లు అనిపించింది

* * *

డాక్టరు నిరంజనరావుగారు అన్నయ్యను బాగా పరీక్షించిన మీదట నాతో అన్నారు.

'అన్నివిధాలా శరీరం బాగా దెబ్బతింది తల్లీ బతికి బాగుండే అవకాశాలు బహు తక్కువ నిజంగా మరో కేసయితే పరీక్షించగానే పంపేసిఉందును కాని, ఇన్నివిధాల బాధలను భరించే శక్తి, ఇంకా బతకాలనే ఆసక్తి గల మీ అన్నయ్యను చూసినా— అతడికోసం అహోరాత్రాలు కష్టపడే మీ పట్టు దల చూసినా భగవంతుడు మీకు సాయం చెయ్యక పోతాడా అనిపిస్తోంది అతితమైన ఆ ఆశవల్ల తప్ప వైద్యశాస్త్రం అంగీకరించి కాదమ్మా యీ కేసు తీసుకోడం !'

ఎలా అయితేనేం ? ఆశాపూరితమైన మరో మలుపు ఉత్సాహపూరితమైన మరో పిలుపు. ఆయన అలా అనడానికి కూడా ఆరోజు అన్నయ్య మాటలే కారణ మనుకుంటాను

ఆ ప్రైవేటు ఆసుపత్రి ఎత్తుగా కట్టబడి ఉంది మా కిచ్చిన గది పెద్ద పెద్ద కిటికీలతో విశాలంగా ఉంది అన్నయ్య మంచాన్ని కిటికీకి సరి పడే ఎత్తులో వేశారు అది సముద్రతీర స్థలం అవడంవల్ల కిటికీ తలుపులు తెరవగానే ఒక్కసారి మంచి గాలీ, పెద్ద వెల్తురూ, హోరుమనే చప్పుడూ కలిగాయి అవి చూసి ఒళ్లు తెలియని ఆనందంతో గెంతేరు పిల్లలు అందరికంటె ఎక్కువ ఆనందించింది అన్నయ్య !

'నా దృష్టి దెబ్బతిన్నా నా కంటికి యింకా రంగుల్ని పోల్చే శక్తి తగ్గలేదు అలా ఆ నల్లని సముద్రం, ఆ తెల్లని నురుగూ, ఆ నీలం ఆకాశం, అప్పుడప్పుడు ఎగిరే ఆ రంగురంగుల పక్షులూ చూస్తూ ఎన్నాళ్లయినా కూచుంటాను ఎన్ని బాధలయినా భరిస్తాను వాటికోసమైనా బతుకు తాను కరుణామయుడైన భగవంతుడు మీ రూప ములో నన్నిక్కడికి తీసుకొచ్చి పడేశాడా డాక్టరు గారూ ! నాకు మంచి మందియ్యండి డాక్టరు గారూ .. ఎన్నిసార్లు ఇంజక్షన్లు యిచ్చినా ఎంత చేదుమాత్రలయినా యిక అల్లరి పెట్టనండి డాక్టరుగారూ ! నన్ను బతికించండి డాక్టరు గారూ !'

అక్కడ మేము ఒక వారం రోజులపాటు ఉన్నామను కుంటాను ఆ వారం రోజులలోనూ నాకూ అన్న య్యకూ మధ్యనున్న అనుబంధం మరింత దృఢమూ, పవిత్రమూ అయేది.

నేను మఠం వేసుకు కూచుని, నా ఒళ్లో ఎత్తుగా తలగడలు పెట్టుకుని వాటిమీద మా అన్నయ్య నిద్ర రాకపోయినా నెమ్మదిగా కళ్లుమూసుకు పడుకుంటే, నేను వాడి కుడిచెయ్యిమీద నెమ్మదిగా కొడుతూ జోడుతూ ఉంటే, అన్నయ్య స్థానంలో నాకు సీత కనిపించేది

'ఏమే, ఎన్నిసార్లు గుడ్డ ఉయ్యాలలోంచి బుర్ర యివతలికిపెట్టి చూస్తావ్ ? నీకేం వేళాకోళంగా ఉందా, వేషంగా ఉందా ? నేను పాడుతున్నానో లేదో, వూపుతున్నానో లేదో, జోకొడుతున్నానో లేదో అని అజమాయిషీ కాబోలు ! బాగుంది వరస!

ఒక సన్మానసభలో ప్రసంగిస్తూ బెర్నార్డ్‌షా, "మీలో సగం మంది శుద్ధ తెలివి తక్కువ వాళ్లు" అని అన్నాడుట సభికుల నుద్దేశించి. వెంటనే అందరు ఆయన్ని కొట్టడానికి సిద్ధమయ్యారు. పరిస్థితి గమనించి సమాయించుకున్నట్లు నటిస్తు "ఆఁ కాదు. మీలో సగంమంది తెలివైనవాళ్ళు" అన్నాడుట. అందరు ఆయన్ని పూలమాలలతో సత్కరించారు.

బాపూజీ (ఏలూరు)

ఏమన్మోయ్ వదినా, మీ అమ్మాయికి ఎవర్తి కోడ లుగా వస్తుందో యిక బతికి బాగుపడ్డట్టే !'

బార్లీ నీళ్లలో గ్లూకోజు వేసి ఒక్కొక్క చెమ్చా చొప్పున అన్నయ్య నోట్లో పోసి మంచిమాట లాడి తాగిస్తున్నపుడు అన్నయ్య స్థానంలో నాకు మధురిమ కనిపించేది

'మంచిదానవుట కదూ, మా తల్లివిట కదూ, మా వీధి వీధంతా నీపేరే చెప్పుకుంటున్నారట కదూ, ఈ ఒక్క గుక్క తాగెయ్యమ్మా' అని పాలు పట్టేటప్పుడు నే ననడమూ 'అబ్బబ్బ, నా కడుపు నిండిపోయింది నే నింక తాగలేను బాబూ, నన్ను వదిలెయ్యి రేపు మళ్లీ తాగుతానుగా ?' అని మా మధురిమ నానా గోలా పెట్టి 'బుళుక్కుమని' కావాలని ఉమ్మెయ్యడమూ, నేను దాని మూతి తుడిచి, గిన్నె చూసుకుని పోనీ, సగమైనా తాగింది కదా అని సంతుష్టిపడడమూ జ్ఞాపకానికి వచ్చేవి 'రోగం కంటే, ఇలా మురికి పోడుతూ ఉంటే ఎన్ని జబ్బులేనా వస్తాయి' అని అన్నయ్య మొహం తడిగుడ్డతో తుడిచి, పౌడరువేసి, తల దువ్వుతూ ఉంటే అన్నయ్య స్థానంలో నాకు మా ముకుందం కనిపించేవాడు.

'ఒరే, అసలే నీలమేఘశ్యాముడివి, పైగా ఒంటి మీది మురికి అంతా ఎవరో ఎత్తుకుపోతారేమో అన్నట్టు జాగర్త చేసుకుంటావేం ? జుట్టుమీద దువ్వెన పెట్టనియ్యవేం ? నీ వేషాలు నా దగ్గిర కాదు. నీ అమ్మ ననుకున్నావేమో ముద్దించడానికి నాలుగు అంటించగలను జాగర్త. ఇటు తిరుగు '

ఈ పనులన్నిటికీ మునపట్లా అన్నయ్య అడ్డు గొట్టేవాడు కాదు అన్ని పనులకీ కృతజ్ఞతగా నా చెయ్యి తన రెండు చేతులతోనూ తీసుకుని గుండెలమీద పెట్టుకునేవాడు అప్పుడప్పుడు ఆ చెయ్యి ముద్దు పెట్టుకునేవాడు అతి పవిత్రమైన ఆ రక్త స్పర్శకు నా నరనరాలూ పులకించేవి మరు క్షణం నా కనులు కన్నీ రొలికించేవి భుజంమీద మొహాన్ని రాసి కన్నీరు తుడుచుకునేదాన్ని.

తనకి ఏమాత్రం నిద్రపట్టినా హఠాత్తుగా కెవ్వని అరిచి లేచిపోయి భయంకరంగా మూలిగే వాడు ఒళ్లంతా ఒణికిపోయేది ఒక పావుగంటలో సద్దుకునేది

'ఎందుకురా అన్నా, అలా భయపడిపోయావ్ ?'

'ఏముంది, ప్రాణం మీద తీపి! ఇన్నిన్ని బాధలు పడుతున్నా ఈ శరీరం మీద వదలని వ్యామోహాల కబుర్లలోనే నిలిచిపోయిన సార్థ్యం!'

కారు చీకట్లు ముంచుకొచ్చి వస్తున్నట్లని పించింది నాకు

'భాగవతంలో ఆఖర్ని శుకుడు పరీక్షిత్తుకి చెప్పిన పద్యం నీకు వొచ్చేసుకదూ, ఒకసారి చదువు'

నాకా పద్యం బాగా జ్ఞాపకం ఉంది కాని ఆ పరి స్థితుల్లో చదవడానికి భయం వేసింది కాని చదివే దాకా వాడూరుకోలేదు ఇలా చదివాను

'నీవు మృతుండ నౌదునని యింత భయంబు మనంబు లోపలన్ మానుము సంభవంబుగల మానవకోట్లకు చావు నిక్కమేగాన హరిం దలంపు మిక గల్గదు జన్మము నీకు ధాత్రిపై మానవనాథ పొందెదవు మాధవ లోకనివాస సౌఖ్యముల్' అన్నయ్య అన్నాడు

'అన్ని జీవులలోనూ మానవుడు ధన్యుడు. ఆ మానవుల్లో ప్రజల్ని ఎరిపాలించే రాజు గొప్పవాడు. ఆ రోజుల్లో పరీక్షిత్తు శ్రేష్టుడు ఆ పరీక్షిత్తు వారంరోజుల్లో భాగవత రహస్యమంతా వినగలిగిన విద్యాంసుడు శుకుడంతటి శ్రోత్రియుడి దగ్గిర శ్రోత అయినా, చావుపుట్టుకల రహస్యాన్ని మూల గొన్నా, చీమకూడా దూరడానికి వీల్లేకుండా కట్టు బాట్లు చేసుకున్నా పరీక్షిత్తులాంటి వాడిలోకూడా ఆఖరికి మిగిలిపోయిందేమిటి? మృత్యుభీతి!'

'లేదు అలా ఎక్కడుంది? నీ అభిప్రాయం తప్పు '

'మరి ఇప్పుడు నువ్వు చదివిన పద్యం అర్థం ఏమిటే ? చెప్పవలసిన విషయాలన్నీ చెప్పి వెళ్లి పోయేముందు శుక మహర్షి పరీక్షిత్తుకు చెప్పిన దిది భాగవతంలోని ఆఖరు స్కంధంలోని శుక ముఖతః వచ్చిన ఆఖరి పద్యం ఇది : అంతటి వాడు ఆ పరీక్షన్మహారాజుకే ధైర్యం చెప్పవలసి వచ్చినపుడు సామాన్యుల మాట చెప్పే దేమిటి ?'

(సశేషం)

ఫొటోలు: ప్రభాకర్



మనచుట్టూ ప్రపంచం

తోటమాలి జీవితం

ఉద్యోగం తోటమాలే అయినా, అప్పుడప్పుడు ఇతరులకు కూడా సాయపడ్తాను!

"ఆ తరువాత ఏం జరిగింది?"

"ఏముంది?... ఏం లే దు... నేనూ, నా వుద్యోగం మిగిలాము. సర్కారు వారిచ్చిన పది రూపాయిలతో పొట్టపోసుకుంటూ వున్నా. ఆ పదిరూపాయిలే కొంచెం, కొంచెంగా పెరిగి ఇప్పటికి డెబ్భయి రూపాయిలయాయి." అన్నాడతను

"డెబ్భయి రూపాయలు. ఫరవాలేదన్నమాట?"

"ఆ ..ఏం ఫరవాసామీ, ఆరోజుల్లో పది రూపాయి లొచ్చినా ప్రాణం హాయిగా ఉండేది... ఈనాడు మూద్దామా అంటే అన్నీ కష్టాలే" అన్నా డతను

అతని చేతిలోఉండే బక్కెట నీళ్ళను చిమ్ము తూనే ఉన్నది. ఆ నీళ్ళతో అక్కడి మొక్కలన్నీ తడిసిపోతున్నాయి. తడిసిపోయిన కొన్ని పూలు చూడటానికి ఎంతో ముద్దు ముద్దుగా ఉన్నాయి.

ఎంతో మంచివాడులా కనిపించాడు అతను. వృత్తిధర్మం ప్రకారం అతను తోటమాలి మహా నగరంలోఉండే అందమయిన ఒక పెద్ద నందన వనం—పేరు మై లేడీస్ గార్డెన్—కు అతను రక్షకుడన్నమాట. జీవిత గ్రంథంలో నాలు గింట మూడు వంతుల పుటలను అప్పుడే తిరగ వేశాడు మిగిలిన కొద్ది పేజీలలో కొన్ని చిరిగి పోయి ఉన్నాయి, మరికొన్ని శిధిలావస్థలో ఉన్నాయి. పేరు వరదరాజం.

అతనికి ఆ ఉద్యోగం దొరకటం కూడా చిత్రమే. దాదాపు 40 సంవత్సరాలక్రితం దగ్గర్లోఉండే పల్లెటూరునుంచి నగరానికి వచ్చాడు పెద్దింటి ఆసామీ ఒకర్ని మచ్చిక చేసికొని, మన్నన సంపా దించాడు ఆ ఆసామీ ద్వారానే 18 సంవత్సరాల వరదరాజానికి తోటపనివాని ఉద్యోగం వచ్చింది. పది రూపాయల బత్తెం.

చూస్తూండగానే అతనిముందు 40 సంవత్స రాలు గడిచిపోయాయి. అతనికే ఆశ్చర్యం కలిగించి

కథనం
వాశిరాజు ప్రకాశం

50 సంవత్సరాల చరిత్రకు ప్రత్యక్ష సాక్షి!
ఎనిమిదిమంది పిల్లలతండ్రి: ఒంటిపూట భోజనం!!

వంతటి మార్పు ఈ దేశానికి వచ్చింది ఇదంతా ఒక కలలా ఉందంటాడతను.

మన చుట్టూ ప్రపంచంలో ఎవరెవరున్నారో, ఎంద రెంద రున్నారో తెలిసికొనేందుకు బయలు దేరిన వ్యాసకర్తకూ, ఫోటోగ్రాఫర్‌కూ వరద రాజం అకస్మాత్తుగా తారసపడ్డాడు

ఒకనాటి సాయంత్రం మెజెస్టిక్ గార్డెన్ దగ్గర గేట్లో కూర్చొనివున్న అతను మమ్మల్ని లోపలికి వెళ్లనివ్వలేదు. "ససేమిరా, వీల్లేదు" అన్నాడు

"ఇది గవర్నమెంటు తోటకదా, నీ సొమ్మేం పోయింది?" అడిగాం

"ఇప్పుడు పూల మొక్కలు పెంచుతున్నాం ఎవరినీ లోపలికి పంపకూడదు గవర్నమెంటు ఆర్డరు" అన్నా డతను

"గవర్నమెంటు అంటే మనమేకదటయ్యా ఇక మనం పోవటానికేం?"

అతనికి కోపం వచ్చింది గవర్నమెంటు అంటే వేరే ఉన్నదన్నాడు ఆ ఎదురుగా ఎచ్చని 'బిల్డింగ్'లో కూర్చొనే తెల్లబట్టలాయనే గవర్నమెంటు—అతని దృష్టిలో

వరదరాజానికి చదువు సంధ్యలు లేకపోయినా విశేషమయిన అనుభవాన్ని సంపాదించాడు తన ముందు 50 సంవత్సరాల చరిత్ర నడిచిందనే గర్వం అతనిలో కనిపిస్తుంది చరిత్ర కెక్కిన సంఘటనలకు అందరితోపాటు అతనూ ఒక సాక్షి

మా కెన్నో సంగతులు చెప్పాడు దేశం మునుపు ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉన్నదీ అతను విడ దీసి చెప్పాడు స్వాతంత్ర్యంకోసం దేశం ఎలా తెల్లవారిని ఎదిరించిందో చెప్పాడతను అతను గాంధి మహాత్మణ్ణి కూడా చూశాడట—ఎంతో గొప్పగా చెప్పుకొన్నాడు

* * *

మెల్లిగా నవ్వుతూ "మొత్తం ఎనిమిది మంది ... ఆరుగురు మగ పిల్లలు ఇద్దరు ఆడపిల్లలు; పైగా నేనూ, నాభార్యా వున్నాం మొత్తం పదిమందికి తిండి గడవాలి" అన్నా డతను ఎటో దిక్కులు చూస్తూ.

"నీకీ వూళ్లో సొంత ఇల్లు ఉందా?"

"అయ్యో! నా మొఖానికి అంత అదృష్టం కూడానా! రెండు పూటలా తింటానికే తిండి లేదు ఇక ఇల్లా? మేం ఉండేది పూరికొంప దానికితోడు ఆరు రూపాయిల అద్దె" అన్నా డతను దీనంగా

"ఏం నీ సంపాదన నీ కుటుంబానికి సరిపోదా?'

"ఎక్కడ సరిపోవటం?" నా మటుకు నేను ఒకపూటే అన్నం తింటాను మధ్యాహ్నం హోటలో టీ తాగుతాను రాత్రెప్పుడో భోజనం చేస్తాను

తోటలోనే కాసేపు విశ్రమిస్తాను!



వృత్తి ధర్మ నిర్వహణలో....

నా ఇంట్లో ఎవరు తింటారో, ఎవరు తినరో నాకు తెలియదు" అన్నాడతను

వరదరాజం పనిచేసే గార్డెన్‌కూ, అతనింటికీ ఆరుమైళ్ల దూరం ప్రతినిత్యం కాలినడకన్నే ప్రయాణం చేస్తాడు బస్సులో వెళ్లాలంటే పోను 22 పైసలు, రాను 22 పైసలు కావాలి

కాని అతనికి ఆ స్తోమతలేదు. ఫలితంగా ఉదయం ఆరుమైళ్ళు, సాయంత్రం ఆరు మైళ్లు నడుస్తూంటాడు కార్లన్నీ అతని ప్రక్కనే 'రంయ్' మని పోతూఉంటే, వాటి ధాటికి అతను భయపడి, తప్పుకొంటూ ఉంటాడు

తను ఎక్కడ పుట్టాడో అతనికి తెలియదు. మొన్న మొన్నటిదాకా అమ్మ ఉండేదట తండ్రి చిన్నప్పుడే పోయాడట అతనో పెద్ద కుటుంబ రావు తనతో కలిపి పదిమంది జీవితాలను నడిపించ వలసినవాడు దీనికితోడు ఉద్యోగధర్మం పైగా, జీవితంలో ప్రతి క్షణంలో ఎదురయ్యే సమస్యలు!

తను ఈ జీవితాన్ని పట్టించుకోడు సమస్యల తోను, చికాకులతోను అతని జుత్తు పండిపో యింది తన సంగతికాని, తన పిల్లల సంగతిగాని అతనికి అక్కర్లేదు జీవనంమీద వైరాగ్యం ఏర్ప డింది!

ప్రొద్దున్నే ఐదు గంటలకే నిద్ర లేస్తాడు. కాలకృత్యాలు ముగించుకొంటాడు కాలినడక సాగి స్తాడు గార్డెన్‌కు చేతిలో డబ్బులుంటే ఇంట్లో ఇస్తాడు లేకపోతే ఆ ప్రసక్తేలేదు గార్డెన్‌కువచ్చి, ప్రక్కనేవున్న 'టీ' అంగట్లో కొద్దిగా రొట్టె తిని, టీ తాగుతాడు తోట కెళ్తాడు మొక్కలను ఒక్కమారు తేరిపార చూసుకొంటాడు. నేలంతా ఏదును చేస్తాడు నీళ్ళు పోస్తాడు

మధ్యాహ్నం కాగానే మళ్లీ 'టీ' అంగడికి వెళ్తాడు. ఏదైనా తింటాడు టీ నీళ్లు గొంతులో పోసు కొంటాడు తిరిగి తోటకువచ్చి కాస్త విశ్రమిస్తాడు.

"మరి పై సంపాదనంటూ ఏమీలేదా?" అని అడిగాం



తోటవాని జీవితం


"ఏం సంపా...య్యా ఎవరైనా మారాజా వచ్చి, తోట చూసి పావల్డబ్బులిస్తే ఇచ్చె లేకపోతే లేదాయె ఇంతేగా మా బతుకులు" అన్నాడు వరదరాజం.

* * *

"మరి జీవితంలో నీకేమీ ఆశలు లేవా వరదరాజం?"

ఇద్దరు మగపిల్లలకు పెళ్ళిళ్ళు చేశాడట. ఒక కూతుర్ని కూడా అత్తవారింటికి పంపాడు. మరో అమ్మాయి పెళ్ళికి సిద్ధంగా ఉందట. ఎదిగిన మగపిల్లలు కూడా చదువులేకపోగా, పని కూడా లేక వీధులెంబడి తిరుగుతున్నారట.

అతనికి మరే ఆశలూ లేవు మరో సంవత్సరంలో ఉద్యోగంనుంచి విశ్రమిస్తాడు ఆ తరువాత ఏం చేయాలో, ఏం చేస్తాడో అతనికీ తెలీదు, నాకూ తెలియదు!



ఆనాటికి పని అయిపోయింది.

"ఆశలంటే...?"


"ఆశలంటే పెద్ద పెద్ద మేడల్లో వుండటం, యీ తోటంత తోట మీ ఇంట్లోనే వుండటం...అలాంటి వన్నమాట!"

వరదరాజం నవ్వాడు! "అయ్యో, మా మొహాలకు తోడు అంతంత ఆశలా?" అన్నాడతను "మధ్యాహ్నం పూట కూడా తిండి దొరికితే అదే గొప్ప" వరదరాజం దృష్టిలో.

అతను పనిచేసే తోటనిండా ఈనాడు నిండుగా, మెండుగా పూలు పూసి ఉన్నాయి మొన్నొకరోజున వెళ్ళి చూసి వచ్చాం కూడా 'ఫ్లవర్ షో' జరుగుతున్నది

రకరకాల పూలు, రంగు రంగుల పూలున్నాయి అక్కడ! కాని అతని జీవితంలో పూలు ఎప్పుడు వికసిస్తాయో! ★

వయస్సు



వై. వి. రామారావు

'మాస్టారూ' అన్న స్వరం విని తల ఎత్తి చూచేను స్టాఫ్‌రూం గుమ్మంవద్ద వైదేహి నిలబడిఉంది తరువాత క్లాసులో ఇవ్వవలసిన లెక్చరును గురించిన ఆలోచనలు అంతటితో ఆపి 'రా అమ్మా' అన్నాను వైదేహి గదిలోనికి వచ్చింది ఎదురుగా నిలబడి కళ్లను క్రిందకు దించింది కొన్నిక్షణాలు మౌనంగా గడిచిపోయేయి

'కూర్చో' అన్నాను ఎదురుగా కూర్చుంది కళ్ళు మాత్రం ఇంకా నేలమీద దేనినో వెతుకుతున్నాయి

'ఏమిటమ్మా విశేషం' మౌనాన్ని భంగపరచేను

ఒక్కమారు కళ్లెత్తి చూచి మళ్లీ దింపుకుంది చకితుడనయ్యాను ఆమె కళ్లలో రెండు బరువైన నీటిబొట్లు

'ఏం జరిగిందమ్మా' మళ్లీ నేనే ప్రశ్నించేను

'నన్ను సర్వనాశనం చేసేవరకూ శ్రీధర్ శాంతించడు మాస్టారూ. ఇన్నాళ్లనుండి సాధించిన కక్షతో అతను తృప్తిపడలేదు నాకు మళ్లీ రిజిస్టర్డ్ లెటర్ వ్రాసేడు' గాద్గదిక స్వరంతో పలికింది.

'ఏదమ్మా నన్ను చూడనియ్' అంటూ చెయ్యి ముందుకు చాపేను

'లేదు మాస్టారూ—నేను తీసుకోలేదు త్రిప్పి పంపించేసేను'

'ఏం?' అర్థం కానట్లు చూచేను

'ఇంకెన్నాళ్ళు మాస్టారూ ఇలా నలిగిపోవడం. ఏదో ఒకటి తేలిపోతేనే మంచిది మనసులకూ, బాధ్యతలకూ మధ్యపడి ఎంతకాలం ఇలా క్షోభించగలను?—ఈ భయం నేనున్నంతకాలమూ ఉండేదే' ఏదో నిస్పృహయొక్క పరాకాష్ఠ ప్రతిధ్వనించింది.

'అందుకని'

'ఏం చెయ్యదలచుకున్నాడో అదే చెయ్యనియ్యండి. రోటిలో తలదూర్చిన తరువాత వెరవడమెందుకూ!'

ను క్విటిబొట్లు నా ఎదుట ఇల్లమీదనున్న ఫలకంమీదపడి నా మీదకు త్రుళ్లేయి.

'నువ్వు చెప్పే పాఠాల్లో—నీకూ విద్యార్థు ఉండే సంబంధంలో మాకు స్థానమేలేదా?'

ఆ అశ్రువులు ప్రశ్నించేయి

'సరేనమ్మా నేను శ్రీధర్‌తో మాట్లాడతాను వ్వమీ కంగారుపడకు' అంటూ ఆమెకు ధైర్యం ప్పను.

నావద్దకు రావడంలోనే వైదేహి తన అభ్యర్థనను బుచ్చింది నా విద్యార్థినిగా చేరిననాటినుండి నన్ను నిజమైన గురువుగా భావించుతూ ంది అధ్యాపకునిగా రెండు దశాబ్దాల జీవితం చిన నేను ఈ వృత్తిలో ఎంతవరకూ కృత క్యుడనైనదీ వితర్కించుకుంటే-వైదేహి, శ్రీధర్‌ల టి సమస్యతే సమాధాన మివ్వాలి.

*   *   *

యూనివర్శిటీ చదువు ముగించి అక్కడే అధ్యా నిగాచేరే అవకాశం లభించినపుడు ఏవేవో హాలు ఉద్రూత లూగేయి నాలో నావనిని సామర్థ్యంతో నిర్వహించగలనన్న ధైర్యం ందునుండీ ఉండేది సులభమైనదీ, జీవనంలో ద్దిగా విరామాన్ని ఇచ్చేదీ ఐనందున అధ్యాప గ్వాన్ని అభిలషించేవాడిని చేరిన తరువాత అక పు చేసుకున్న విషయాన్ని విద్యార్థులకు అవగాహ య్యేట్లు చెప్పే రక రకాల విధానాలను అన్వేషించ లో కొంతకాలం గడచిపోయింది పైవారినుండి ప్పులు పొందాలనే తాపత్రయం నన్నావహించి ండేది ఆకాలంలో. కొద్దికాలంలో, ఆ మెప్పులకన్నా రుతరమైనది బాధ్యత అనీ పైవారి మెప్పులకన్న ద్యార్థుల మెప్పు పొందినప్పుడే ఆ బాధ్యతను రవేర్చిన వాడిని కాగలనని అనే ఉద్దేశ్యానికి వచ్చేను తే కాలపరిణతిలో ఈ దృక్పథం కూడా మార్పు ందింది జీవితంలో ముఖ్యాతిముఖ్యమైన వరి నామ దశలో ప్రవేశించే విద్యార్థుల వ్యక్తిత్వానికి రవడిపెట్టే బాధ్యత కూడా అధ్యాపకునిదే అన్న ర్ణయానికి వచ్చేను రక రకాల మనస్తత్వాలను యాడు నాలుగు సంవత్సరాలలోనూ అర్థం చేసు ని వాటిని సరిదిద్దడమన్నదే ఉపాధ్యాయునికి క్ష ప్రశ్న

విద్యార్థులందరిపట్లా ఎంత సమభావం ప్రక టిద్దామనుకున్నప్పటికీ కొందరిపట్ల ప్రత్యేకాభి మానం దానంతట అదే కలుగుతుంది ఈ అసం కల్పితభావం అనివార్యమైనది కూడా

అటువంటి వ్యక్తిత్వాలలో వైదేహిది ఒకటి చేరిన మొట్ట మొదట రోజునే ఆమెలో ఏదో ప్రత్యేకత గోచరించింది పాఠాలపట్ల ఆమె చూపే శ్రద్ధ ఆమెపట్ల సదభిప్రాయాన్ని దృఢతరం చేసింది తెలివైన ప్రశ్నలు తీసుకువచ్చి స్టాఫ్ రూంలో చెప్పించుకునేది

ఆమెతోపాటే చేరిన శ్రీధర్ కూడా నా దృష్టిలో పడ్డాడు కాని, వేరొక కోణంలో జీవితాన్ని అతి తేలి కగా గణించే ప్రవర్తన శ్రీధర్‌ది క్లాసులోనూ, బయటా నిర్లక్ష్య ప్రవర్తన, అన్య విషయాలలో జోక్యం కలిగించుకోవడం మొదలైనవి నేను గమ నిస్తూనే ఉండేవాడిని శ్రీమంతుని పుత్రుడు శ్రీధర్

రోజులు గడచేయి. క్రమ క్రమంగా శ్రీధర్ ప్రవర్తనలో మార్పు కన్పించింది క్లాసులకు తరచూ రాపాగేడు గొడవ తగ్గించేడు. అతనిమీద అమ్మా యిల రిపోర్టులు కూడా తగ్గేయి అంతలో వైదే హిలో మార్పు వచ్చింది. క్లాసులకు వస్తున్నా మునవటిలాగు అనుమానాలను నివృత్తి చేసుకో డానికి నా వద్దకు రావడం తగ్గించింది చదువు పట్ల శ్రద్ధ తగ్గినట్లు గ్రహించి కొంచెం బాధ పడ్డాను ఎందుకంటే

వైదేహి తండ్రి బహు సామాన్య కుటుంబీ కుడు, తెలివికల దైనందున ఆమెను కాలేజీలో చేర్పించి బరువుగా నెట్టుకు వస్తున్నాడు సంసార భారాన్ని ఆమె గొప్పగా ఉత్తీర్ణురాలైతే చూచి మురిసిపోదా మని అతని ఆశ అదికాక అతని మేనల్లుడు ఉన్నత ఉద్యలకు విదేశం వెళ్లేడట తిరిగి వచ్చేసరికి అతనికి తగిన అర్థాంగిగా వైదేహిని తయారు చేయాలని అతని తాపత్రయం.

తరువాత ఒకనాడు క్లాసులోనే పాఠం చెప్తూం డగా చూచేను పాఠం పెడచెవిని పెట్టి ప్రక్క వరుసలో కూర్చున్న శ్రీధర్‌ను చూస్తోంది వైదేహి క్లాసునే మరచినట్లు శ్రీధర్ ఆమెను తదేక ధ్యానతో చూస్తున్నాడు ఇటువంటి సన్నివేశాలతో పరిచయున్నుణ్ణి గనుక వారి కళ్లలోని భావం గ్రహించేను. క్లాసు పూర్తి అవగానే నన్ను వచ్చి చూడమని వైదేహికి చెప్పి పాఠం ముగించేను కొద్దిసేపట్లో వైదేహి వచ్చింది.

'బాగా చదువుతున్నావా ?'

'చదువుతున్నాను మాష్టారూ'

'నేను కొన్ని ప్రశ్నలు వేస్తాను సమాధానం చెప్తావా ?' చకితురాలైనది వైదేహి.

'ఏమిటి మాష్టారూ ! అడగండి'

ఆమె ముఖంలోకి ఒక్కసారి చూచేను నా దృష్టులను తట్టుకొనలేక తడబడి క్రిందకు చూడ సాగింది

'ఈమధ్య నా వద్దకు వచ్చి ప్రశ్నలు వేయడం మానివేశావేం ?'

'ఏంలేదు మాష్టారూ' . . —

'అంటే డౌట్స్ ఏమీ లేవన్నమాట ?'

. . . .

'అన్నీ పూర్తిగానే అర్థం అవుతున్నా యను కుంటాను ?' కొంచెం వ్యంగ్యం ధ్వనింపచేసేను

' . . . . '

'చూడమ్మా, నేనూ నీ తండ్రివంటి వాడినే కదూ !'

' . . . . . ' నిశ్శబ్దం.

'అలా భావించడానికి సంశయిస్తే ఇక నువ్వు వెళ్ల వచ్చు' గంభీరంగా అన్నాను

'మాష్టారూ' ఆమె కంఠంలో గాద్గదికత ధ్వనించింది

'నువ్వు చదువుమీద శ్రద్ధ తగ్గించేవు అవునా ? .. మళ్లీ వ్యవధి యివ్వకుండానే 'ఎందుకో గ్రహించగలిగేను కాని నీ నోటనే వినాలని ఉంది'

'అది కాదు మాష్టారూ,'

'ఏది కాదు ఎప్పుడూ శ్రద్ధగా లెక్చరు వినే దానివి ఇటూ అటూ చూడడం నేను గమనించలే దనుకున్నావా ?'

' . . . '

'ఆమాత్రం బాధ్యత నాకు కూడా ఉన్నదమ్మా. నా స్థితిలోనే మీ నాన్నగారుంటే ఎలా బాధపడే వారో చెప్పనా ?'

'మాష్టారూ ! నన్ను క్షమించండి' ఆమె ముఖం వివర్ణమై పోయింది ప్రాణవాయువులేక ప్రాణి పడే బాధను వ్యక్తపరిచింది ఆమె స్థితి

'నీవు చేస్తున్నది తప్పువని అని నీకే తెలుసు నన్నమాట'

అర్థంకానట్లు నన్ను చూసింది

'అందుకే క్షమించమని కూడా అడుగుతున్నావు. అవునా ?'

'మీకు బాధ కలిగించినందుకు క్షమార్పణను కోరుకున్నాను మాష్టారూ' . .

'ఓహో నేనే పొరబడితే నువ్వు నన్ను క్ష—'

'మాష్టారూ'

వ్యథతో కుమిలిపోయింది ఆమె స్వరం.

'నాకు కొంత వ్యవధి యివ్వండి మాష్టారూ. నన్ను నేను వితర్కించుకోనివ్వండి' అభ్యర్థించింది.

'వెళ్లిరా' అన్నాను

కొన్ని రోజులు గడిచేయి వైదేహిలో పూర్వపు గంభీరత వచ్చింది శ్రీధర్ కూడా గంభీరంగానే ఉండేవాడు గంభీరత మానవుని సంస్కరిస్తుంది. ఇంతకుముందు జరిగినది వైదేహిలో కలిగిన తాత్కా లిక సంచలనమే అనుకున్నాను కాని, నా ఊహలను పటాపంచలు చేసింది ఒక సంఘటన

ఆరోజు సాయంత్రం వరండాలో ఒంటరిగా కూర్చుని కాలక్షేపానికి ఏదో పుస్తకం తిరగ వేస్తున్నాను అంతలో ఇంటిముందు రిక్షా ఆగింది. వచ్చిన వ్యక్తి వైదేహి ఆమె లోపలకు వస్తూండ గానే మరొక రిక్షాలో శ్రీధర్ వచ్చేడు

'లోపలకు రావచ్చునా మాష్టారూ' శ్రీధర్ సవినయంగా అడిగేడు ఇద్దరనూ వచ్చి కూర్చో మన్నాను కూర్చున్న తరువాత కొన్ని క్షణాలు మౌనంగా గడిచేయి

'ఏమిటి విశేషం' అన్నాను ఇద్దరూ ఒకరి ముఖం ఒకరు చూచుకుని తలలు దించుకున్నారు. చివరకు శ్రీధర్ పలికేడు

'మీరు గ్రహించిన విషయాన్ని అంగీకరించ డానికి వచ్చేం మాష్టారూ.'

'అంటే'

'సూటిగానే చెప్తున్నాను మాష్టారూ నేనూ వైదేహి ప్రేమించుకున్నాం జీవితాంతము సహ చరులుగా ఉండదలచేం !'

'అవునా, వైదేహి' నేను ప్రశ్నించేను ఆమె గంభీరతలోనే సిగ్గు దొంతరలు దొర్లేయి ఆ మౌనాన్ని అంగీకారంగానే గ్రహించి ప్రశ్నించేను

'ఐతే ఆ విషయం నాతో ప్రస్తావించవలసిన అవసరం ?'

'ఉన్నది మాష్టారూ! మీ ఆశీర్వచనం, సహాయం లేకుండా మా ఆశలు సఫలం కావు మాష్టారూ'—

'శ్రీధర్ ! నాకన్న బాధ్యులైన ఇద్దరు వ్యక్తుల్ని వదలి నా వద్దకు రావడం, అదీ ఇటువంటి విష యంలో ఇది హర్షించరాని పని'

'ఔను మాష్టారూ—మా నాన్నగారూ, వైదేహి నాన్నగారూ ముఖ్య స్థానాలు పొందే ఈ ఘట్టంలో మిమ్మల్ని ఇరికించడం చాలా ఇదిగా కాని, ఒక్క విషయం మాష్టారూ 'తండ్రియొక్క బాధ్యతలను స్వీకరించిన మీవద్ద ఈ విషయాలను

ప్రవర్తించే వాళ్ళుగాని అర్థంగాని పాలు లేదా?"
.... మౌనం వహించేను ఇంత జటిలమైన ప్రశ్న శ్రీధర్ వేస్తాడని నేను ఎప్పుడూ ఊహించలేదు..

'మమ్మల్ని మీ పిల్లలుగా భావించడానికి సంశయిస్తే . మమ్మల్ని క్షమించండి మే వెళ్తాం' శ్రీధర్ లేచి నిలబడ్డాడు.

శ్రీధర్ రెండేరెండు ప్రశ్నలు వేసేడు ఆ రెంటికీ జవాబు లివ్వలేకపోయే పరిస్థితిలో ఉండిపోయేను మరికొన్ని క్షణాలు మౌనం వహించ గలిగితే శ్రీధర్ వెళ్లిపోతాడు తన సమస్యలతో సహా వెళ్లిపోతాడు. ఏకాకిగా తన సమస్యను పరిష్కరించుకోడానికి మార్గాలను అన్వేషిస్తాడు అన్ని పరీక్షలలో లాగు దీనిలో విజయమూ పొందవచ్చు, ఓడిపోనూ వచ్చు. ఓడిపోతే .. రెండు జీవితాలు దుఃఖమయ మవుతాయి తల ఎత్తి చూచేను వైదేహి కూడా దీనంగా చూస్తూ నిలబడడానికి ప్రయత్నిస్తోంది

'కూర్చోండి' అనగలిగేను. ఇద్దరూ కూర్చున్నారు

'నేను చేయగలిగిన దేమిటో చెప్పు శ్రీధర్' నేనే సంభాషణ ప్రారంభించేను.

'మీరు వైదేహి నాన్నగారితో చెప్పి ఒప్పించాలి మాస్టారూ !' అభ్యర్థించేడు.

'ఏం, నువ్వు ప్రయత్నించలేవా ?'

'ప్రయత్నించడానికి అభ్యంతరంలేదు మాస్టారూ కాని, మే మిద్దరం జీవితాలను పరస్పర వ్యతిరేక దృక్పథాలలో చూస్తున్నాం ఒకరినొకరు అర్థం చేసుకోడానికి అవకాశాలు తక్కువ అందుచేత సంఘర్షణకు అవకాశం ఉన్నది'

'ఇన్ని తెలిసినవాడివి సంఘర్షణకు తావు ఇవ్వకుండా నడుచుకోలేవా ?'

'జీవితంలో ముఖ్యాతి ముఖ్యమైన ఘట్టంతో ప్రయోగం చేయలేను మాస్టారూ. జయాపజయాలను దైవాధీనంగా వదలలేను మాస్టారూ' గంభీరమైపోయింది అతని ముఖం

చిలిపి చిలిపిగా జీవితమంటే నిర్లక్ష్యంగా ఒకనాడు ప్రవర్తించిన శ్రీధర్‌లో ఇంత మార్పును తీసుకువచ్చినది . ప్రేమ అని నిష్కర్షగా

మయసభ

చెప్పకున్నాను జీవితాన్ని ఇంత వాస్తవంగా,బాధ్యతాయుతంగా గ్రహించిన వ్యక్తి వైదేహి జీవితంలో ప్రవేశించినందుకు ఆమెను మనసులోనే అభినందించేను

కాని, ఏవిధంగా నేని వ్యూహంలోనికి ప్రవేశించడమో నిర్ణయించుకోలేకపోయాను మన స్ఫూర్తిగా ప్రయత్నిస్తే ఈ సత్కార్యాన్ని సాధించవచ్చుననే నమ్మకం మాత్రం కలిగింది

'నేను ప్రయత్నిస్తాను ఒకవేళ నా ప్రయత్నం సఫలం కాకపోతే ఏం చేస్తావ్ !' అనంకల్పితమైన ప్రశ్నను వేసేను ఎందుకు వేసేనో తెలియదు ఇన్నేళ్ల అనుభవం వేయించి ఉంటుంది ఆ ప్రశ్నను

'తప్పకుండా సఫలం అవుతుంది మాస్టారూ నాకు నమ్మకముంది' దృఢంగా పలికేడు శ్రీధర్ వైదేహి కళ్లలో ఆనందం తొణికిసలాడింది ఇద్దరూ లేచి ఒకేసారి నమస్కరించేరు వారిని దీవిస్తూ అవ్యక్తానుభూతిని పొందేను

* * *

అనుకున్నవన్నీ జరుగుతూంటే మానవునిలో వ్యూహశక్తి నశించిపోతుందేమో ! మానవునికి కల అన్నదే రాదేమో ! ఒక విధంగా జీవితమే నిస్సారమైపోతుందేమో

ఆరోజు వైదేహి తండ్రిని కలుసుకున్నాను నేను కబురు పంపగా ఆయనే వచ్చేడు.

కుశలప్రశ్నలు జరిగిన తరువాత అసలు విషయం ప్రస్తావించేను జరిగిన ఉదంతమంతా వివరించే సహనం నాలో లేదు

'చూడండి మాస్టారూ, మనిషి అన్నవాడికి కోరికలుండడం తప్పు కాదనుకుంటాను వాటిని సాధించడానికి ప్రయత్నించడంలోనే మనిషికి ఆనందంలేదు. సాధించి అనుభవించడం మనిషి యొక్క ధ్యేయం ఒక చిన్న తాత్కాలిక పరివర్తన కోసం ఇంకొకరి ఆశావృక్షాన్నే కూలద్రోసుకోమనడం భావ్యంకాదనుకుంటాను'

'అదికాదు ఆ ఆశావృక్షానికి జీవనాధారమైన మూలముయొక్క మంచి చెడ్డలు కూడా మనకులో ఉంచుకోడం మంచిదనుకుంటాను'


'వృక్షముయొక్క మంచిచెడ్డలు నారుపోసి నీరుపోసి పెంచి పెద్దచేసిన తోటమాలికే బోధించడం . హుఁ' ఆయన నవ్విన ఆ నవ్వు ఈనాడు కూడా చెవులలో ధ్వనిస్తోంది నిరుత్తరుడనైపోయేను కొంత తడవు 'అంత బాధ్యతారహితంగా నేను మాట్లాడుతున్నా ననుకోకండి ఒక వ్యక్తికి ఇద్దరు, ముగ్గురు పిల్లలకే తండ్రి అయ్యే అవకాశం లభిస్తుంది కాని ఉపాధ్యాయునికి కొన్ని తరాల భవితవ్యానికి పితృత్వం వహించే అవకాశం, బాధ్యతా ఉంటాయన్న సంగతి మీకు నివేదిస్తున్నాను నా వయసును చూచైనా నేని విషయంలో జోక్యం కలిగించుకొనడం 'సదుద్దేశ్యంతోనే' అన్న భావన మీకు కలిగితే నేను ధన్యుణ్ని వైదేహి మీకు ఎంతో నాకూ అంతే అంతేకాదు స్థిరమైన వ్యక్తిత్వం ఏర్పడే ఈ సమయంలో ఆమెతో నాకున్న సాన్నిహిత్యం మీకు లేదని నిశ్చయంగా చెప్పగలను ఆమెను అర్థంచేసుకున్నాను పైగా అబ్బాయి శ్రీధర్‌ని కూడా తరచి తరచి పరీక్షించేను. మీ అమ్మాయి సుఖంకోరే వానిగా నేను మీకు ఈ సలహా నిస్తున్నాను'

'జీవితమంతా వడ్డించిన విస్తరిగా గడచే మీకు అంతా సుఖంగానే కనిపిస్తుందిమాస్టారూ కాని మీరలా కాదు ఆ విషయం నన్నడగండి బ్రతుకంతా మొట్టికాయలతో గడచిన నాకు మిగిలినది ఈ ఆశాకిరణం మాత్రమే ఎంతో ఆప్యాయంగా పెంచుకొన్న వృక్షం— ఫలమియబోతోంది అటువంటి సమయంలో నేను దానికి నీళ్లు వదులుకోలేను మాస్టారూ అంత త్యాగబుద్ధి నాలో లేదు నేను కేవలం సామాన్య మానవుడిని మాస్టారూ అంతకన్న, ఒక సాధారణమైన తండ్రిని మాస్టారూ' ఆయన స్వరంలో జీర ధ్వనించింది

ఎవరి దృక్పథాలలో వారు సవ్యంగానే ఆలోచించేరు ఈ దృక్పథాలు ఎక్కడా ఏకీభవించక పోవడమే విచారకరమైన విషయం ఇంతవరకు ఏ సమస్యను సాధించడంలోనూ ఇంత అనఫలుడిని కాలేదు ఇక ఏ విషయంలో నోడిపోయి ఉన్నా ఇంత బాధపడి ఉండేవాడిని కాను ఈ ఓటమి ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో అన్న ఆరాటం బయలుదేరింది నాలో

మరునాడు వైదేహి కాలేజీకి రాలేదు శ్రీధర్ మాత్రం వచ్చేడు పాఠాలమీద ధ్యాస లేనట్లు అతని చూపులే చెప్పాయి వైదేహి తండ్రితో జరిగిన సంభాషణ తరువాత ఏం జరిగిందో ఊహించి వ్రాయాలే తప్ప కచ్చితంగా చెప్పలేను. ఊహాగానాలు సుఖసంఘటనోదంతానికే కాని, జటిలమైన వాస్తవ సమస్యల మధ్య ఇరికించడం సవ్యం కాదనుకుంటాను కాని ముందుకు సాగడానికి ఏదో ఒక ఆధారం అవసరం గనుక కొంత ఊహించి చెప్పక తప్పదు

నాతో మాట్లాడి వెళ్లిన తరువాత ఆయన వైదేహిని పెళ్లి విషయమై కదిపేరు తరువాత సంభాషణలూ సంఘర్షణలూ ఏమి జరిగినా మొత్తానికి ఆయన కృతకృత్యుడయ్యాడని తరువాత జరిగిన సంఘటనలవలన వూహిస్తున్నాను. అనేకమంది మనస్తత్వాలను అర్థంచేసుకున్నాననుకున్న నన్నే నిరుత్తరునిగా చేసివేశాడాయన అటువంటి



తానికి తనకు పుట్టిన ఒక వస్రుగుడ్డను తొంగి తీయడం ఒక మహత్తర సమస్యేమీ కావుండదు. మొత్తానికి వైదేహి తండ్రి చెప్పినట్లు విన్నది. ప్రేమను త్యాగం చేసిందో, తృంచివేసిందో .... మొత్తానికి వదులుకుంది.

అది శ్రీధర్‌లో మరొక్క పరిణామానికి దారి తీసింది. అతడు మొదట గడిపిన జీవితం పునరావృతమైంది. జీవితమంటే నిర్లక్ష్యత మళ్ళీ ఏర్పడింది. కాని, ఈ నిర్లక్ష్యత ఆవేదనతో నిండినది నేను దృఢంగా చెప్పగలను. ఎప్పుడూ నలుగురిని వెంట వేసుకు తిరిగినవాడు ఇప్పుడు ఒంటరితనాన్నే ఎంచుకున్నాడు. అన్ని విషయాలూ తనవే నన్నట్లు ప్రవర్తించిన అతనిలో నిర్లిప్తత వచ్చింది. క్లాసులకు వచ్చేవాడే కాని ఏవో ఆలోచనలలో మునిగి తేలుతూండేవాడు. ఒక్కొక్కసారి శూన్య దృష్టితో నన్ను చూచేవాడు. 'నా యీ స్థితికి నువ్వు కూడా బాధ్యుడివే' నన్నట్లు. ఓటమిని అంగీకరించి నా దృష్టులనే వేరొకవైపు త్రిప్పుకునేవాడిని.

ఈ సంఘటనలకు తట్టుకోగల ధైర్యం లేక కాబోలు, వైదేహి కొన్ని రోజులు కాలేజీకి రావడమే మానివేసింది. తరువాత వచ్చినప్పటికీ క్లాసులో వంచిన తల ఎత్తడం నేను చూడలేదు. రోజులు గడుస్తున్నాయి. శ్రీధర్‌ని తిరిగి ప్రపంచంలో పడేటట్లు చేయడానికి మార్గాలను అన్వేషిస్తూనే ఉన్నాను.

అంతలో వైదేహి వివాహం నిశ్చయమైంది. విదేశంనుండి వస్తూనే వివాహం చేసుకోమన్నట్లు ఆమె బావ వ్రాసేడట. నిండుగా నవ్వుతూ ఈ వార్త చెప్పడానికి వచ్చేడు ఆమె తండ్రి.

'ఇక నా బాధ్యత తీరినట్లే మాస్టారూ. నేను విశ్రాంతిగా జీవితం వెళ్ళబుచ్చుతాను' అని తేలికపడిన హృదయంతో పలికేడు. శ్రీధర్ సంఘటన ఆయన మరచిపోయినట్లే అనిపించింది.

'శుభం కానివ్వండి' అనగలిగేను.

ఇది జరిగిన రెండవ రోజునే వూహించని విషయం జరిగింది. అన్ని రోజులనుండీ ఎవ్వరితోనూ మాట్లాడకుండా యాంత్రికంగా క్లాసులకు వచ్చి వెళ్ళే వైదేహి కాలేజీలోనే స్టాఫ్ రూంలో నన్ను కలిసింది.

'మాస్టారూ, మీరు నన్ను రక్షించాలి' అన్నది జీరవోయిన గొంతుతో. ఒకసారి ఆమె విషయంలో నేను పొందిన ఓటమి మనసులో చిపుక్కున కదిలింది.

'ఇక నేను చేయగలిగిన దేమిటమ్మా. నువ్వే పెళ్ళికి అంగీకరించేవు కదూ'.

'అవును మాస్టారూ. ఏ పరిస్థితులలో అంగీకరించేనో మీరు వూహించలేరు మాస్టారూ ?'

'మీ నాన్నగారి కోరిక తీర్చడానికేనా ?'

'ఔను' అంటే లోకమంతా హేళన చేస్తుంది మాస్టారూ '

'ఐతే ఇప్పుడు?'

'మీరు ఈ పెళ్ళి జరిగేటట్లు ఆశీర్వదించాలి మాస్టారూ. ఈ పెళ్ళి మీరు సహాయపడితేగాని కాదు '

'మీ నాన్నగారు స్వయంగా నిర్వహిస్తున్నదే కదూ. ఇంక నా సహాయ మెందుకు ?'

'ఇది చూడండి మాస్టారూ' అంటూ నాముందు ఒక కవరు ఉంచింది. అది వైదేహి పేర వచ్చిన రిజిస్టర్ కవరు.

'తెరచి చూడండి మాస్టారూ !' కవరు వెనుకకు త్రిప్పి చూసేను. శ్రీధర్ పేరు ఉంది. సంశయించేను.

'తెరచి చదవండి మాస్టారూ' పాలిపోతున్న ముఖంతో వణుకుతున్న పెదిమలతో పలికింది వైదేహి. ఉత్తరం పైకి తీసేను ......

"నువ్వు నన్ను మోసం చేసేవని నేనే అననక్కర్లేదు. నీ అంతరాత్మ నీకే సాక్షి. దారీ తెన్నూ లేకుండా అలలలో పడి కొట్టుకుపోయే నావవంటి నా జీవితానికి చుక్కాని దొరికిందని ఊహించేను. కాని ఆ చుక్కాని నా నావను తిన్నగా సుడిలోనికే నడుపుతుందని వూహించలేకపోయేను. నీ తండ్రి కోసం నువ్వు త్యాగం చెయ్యవచ్చు. కాని, ఇందులో నన్ను యజ్ఞపశువును చేయడానికి నీకేమి అధికారం ఉంది ? నా జీవితంతోనే చెలగాట మాడడానికి సాహసించిన నీకు ప్రతిఫలం ముట్టచెబుతాను. నీవు వ్రాసిన ప్రేమలేఖలు నావద్ద ఉన్నాయన్న సంగతి మరచిపోకు. నీవు నిర్మించే నందన వనంలో నీ చేతి సమిధలే దావానలం రగుల్కొన చేస్తాయి సిద్ధపడిఉండు.'

మానవునికి సహజమైన ప్రతీకార వాంఛ చెలరేగింది శ్రీధర్‌లో. అతని నిర్లిప్తత, గంభీరత, వెనుకనున్న ముందు ప్రకృతిని ప్రతిబింబింప చేసేయి. ఏది చేయడానికైనా సంసిద్ధుడైనట్లు అతని ప్రవర్తన నెరిగిన నేను గ్రహించేను. ఎంతో అనుభవం పొందిన మా ముసలి రక్తంలో లేని సహసం కుర్రవాళ్ళలో ఉంటుందని ఎలా వూహించడం ?

'శ్రీధర్ అలాటిదేమీ చెయ్యడులే వైదేహి' కేవలం ధైర్యం చెప్పడానికి మాత్రమే అన్నాను.

'కాదు మాస్టారూ, అతని సంగతి నాకు తెలుసు. వూరకనే మాట్లాడేవాడుకాడతను' భయం ధ్వనించింది ఆమె కంఠంలో. నేను మౌనం వహించేను.

'మీరు శ్రీధర్‌కి నచ్చచెప్పండి మాస్టారూ ! నన్ను క్షమించమని వేడుకుంటున్నానని చెప్పండి మాస్టారూ !' ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి.

'మీ సమస్యలు నన్ను చాలా ఇరుకున పెడుతున్నాయమ్మా. ముందు దృష్టి లేకుండా.....

'అవును మాస్టారూ, ఒప్పుకుంటున్నాను. కాని ఈ శిక్షను భరించలేను మాస్టారూ. బ్రతుకంతా చస్తూ ఉండడం బదులు ఒక్కసారిగా ....'

'చచ్చిపోతా నంటావు కదూ వైదేహి. తప్పు చేసి దానినుండి తప్పించుకుపోడానికి ఇంత పిరికిదారి అవలంభిస్తావని నే నూహించలేక పోతున్నాను. చివరకు మాద్వారా నువ్వు నేర్చిన చదువుకు నిష్కృతి అక్కడ అన్నమాట .....'

'అంతే మాస్టారూ. ఇంతవరకూ నేర్చినది నిత్య జీవితంలో ఎందుకు కొఱగాకుండా పోయింది. వాస్తవానికీ పుస్తకాలకూ మధ్య సహస్ర యోజనాల దూరముంది మాస్టారూ ఇది ఇలా జరగవలసినదే' నిశ్చలమైన కంఠంతో పలికింది

నిజమే ఇంతవరకూ విద్యలన్నీ మానవుని ధనార్జన చేసే యంత్రంగా మాత్రమే తయారు

గా వస్తున్నాయి కాని ధైనందిన సమస్యలని ఁరొక్కని ధైర్యంగా మానవునిగా బ్రతికేటట్లు నలేక పోతున్నాయి. ఆమె చేసిన అవవాదు త్యమని ఏ ఉపాధ్యాయుడూ అనలేడు

'నా ప్రయత్నంపైన నీకు నమ్మకముంటే నేను ౖకుండా ప్రయత్నిస్తాను కాని, ఒక్కమాట వ్వ నా కివ్వాలి'

'ఏమిటది మాస్టారూ!'

'పర్యవసాన మెలావున్నా నువ్వు జీవిత సమస్యల్ని ర్యంగా ఎదిరిస్తావని'

కొద్ది క్షణాలు గడిచేయి. ఏదో నిశ్చయానికి ్ప 'అలాగే మాస్టారూ' అన్నది

తరువాత శ్రీధర్‌ను పిలిపించేను వచ్చి కూర్చు ౖడు.

'ఒకప్పుడు నువ్వు నన్ను అర్థించేవు, నేను యలేకపోయేను కాని, ఇప్పుడు నిన్ను నేను ్థిస్తున్నాను చేస్తావా శ్రీధర్ ?'

'నేనూ ఏదీ మాట ఇవ్వలేను మాస్టారూ. నాలో ర్థత అన్నది నశించిపోయింది'.

తప్పించుకున్నట్లు మాట్లాడేడు.

'నీ కోసం మనస్ఫూర్తిగా ప్రయత్నించిన నాకు వ్వు ఇచ్చే గురుదక్షిణ ఇదేనన్నమాట నువ్వు ్లవచ్చు' అన్నాను శ్రీధర్ కదలలేదు.

'ఇన్నాళ్ళు నావద్ద చదువుకున్న తర్వాత కూడా ో ఈర్ష్య, పగ ఉన్నాయంటే అది నా చేతకాని నమే అనుకుంటాను.' అక్కసుతో అన్నాను—

'మాస్టారూ ! నేనూ మనిషినే మాస్టారూ ! ంలో కూడా ఉప్పూ కారం తిన్న రక్తముంది మాస్టారూ నేను చేయని తప్పిదానికి జీవితం ేనే ఓటమి అంగీకరించమంటే ఎలాగు మాస్టారూ నిష్కారణంగా ఈ వికృతమైన పరిహాసా కి లొంగిపొమ్మంటే ఎలాగు మాస్టారూ ం బ్రతుకుతో ఇంత చెలగాట మాడవలసిన అవ రం ఆమె కేమిటి మాస్టారూ' ఒక్క శ్వాసలో ర్శించేడు శ్రీధర్

'ఆమె పరిస్థితిని అర్థంచేసుకున్నావా శ్రీధర్.'

'అర్థంచేసుకోవలసింది ఆమె మాస్టారూ ఏమీ లోచించకుండానే ముందు నన్ను అంగీకరించిం మిటి ?'

'అక్కడే ఆమె తప్పుచేసింది శ్రీధర్.'

'జీవితం తలక్రిందులవడానికి ఒక్క తప్పు ాలు మాస్టారూ ఆమె చేసిన తప్పుకు నే నెందుకు ాధపడాలి'

'జీవితాన్ని మరీ అంత వికృతంగా తీసుకోకు శ్రీధర్ జీవితమంటే అంత తేలికగా తలక్రిందు ఁయ్యే పేక మేడ కాదు ఒకవేళ అదే తప్పు ీవల్ల జరిగిఉంటే ఏం చేసేవాడివి ?'

'మాస్టారూ !'

'తప్పు అన్నవి మానవులు చెయ్యకపోతే ఎవరు సేస్తారు శ్రీధర్? మానవుని తప్పులను మానవుడే క్షమించకపోతే మరి జీవితానికి నిష్కృతి ఎక్కడ? ఆమాత్రం సహనశీలత లేకపోయిన తరువాత మాన వుడు నిముష నిముషానికీ దానవునిగానే మారు తుంటాడు'

వంయసభ

'నిత్యజీవితానికీ నీతి పారాయణకూ ఎంతో దూర ముందండి మాస్టారూ'

'అంగీకరిస్తున్నాను కాని, ఒకమాట అడుగు తాను నన్ను నీ తండ్రిగా అంగీకరించగలవా ?'

'ఆ అధికారం మీకు ఉండనే ఉంది మాస్టారూ.'

'కృతజ్ఞుణ్ణి. తండ్రిగా అడుగుతున్నాను అర్థి స్తున్నాను ఆమెను క్షమించమని నిన్ను కోరు కుంటున్నాను ఏమంటావ్ ?'

కొన్ని నిముషాలు మౌనంగా గడిచిపోయేయి

'ఇంత కఠోర అనుభవాన్ని ఒక్కసారి దిగ్మ్రింగ లేను మాస్టారూ. కాని .. ప్రయత్నిస్తాను శాయశక్తులా ప్రయత్నిస్తాను మీకు మాట యిస్తున్నాను' వివర్ణమైన ముఖాన్ని పైకి ఎత్తుతూ పలికేడు శ్రీధర్

అస్త్ర సన్యాసం చేసిన ద్రోణుడు జ్ఞప్తికి వచ్చేడు నాకు

నెమ్మదిగా బయటకు నడిచేడు శ్రీధర్.

విచిత్రంగా వైదేహి వివాహం వాయిదా పడింది. విదేశంనుండి వస్తున్న ఆమె బావ ప్రయాణం మూడు నెలలు వాయిదా పడడమే దీనికి కారణం అదీ మంచికే అనుకున్నాను అంతలో శ్రీధర్ మనసులో రేగుతున్న గాయం కూడా నయమవ వచ్చు అనుకున్నాను

కాని, శ్రీధర్‌లో ఆ నిస్పృహ, నిర్లిప్తతతో కూడిన గంభీరం తగ్గినట్లు నేను గమనించలేక పోయేను నెమ్మదిగా రోజులు దొర్లిపోయేయి మూడు నెలలు గడిచేయి వైదేహికి కాబోయే భర్త తిరిగి వచ్చేడు. ఆహ్వానపత్రికతో సహా వచ్చేడు ఆమె తండ్రి తరువాత వైదేహి కూడా వచ్చి స్వయంగా ఆహ్వానించింది. క్లాసులో అంద రికీ వైదేహి వివాహం సంగతి తెలిసింది.

మర్నాటినుండి నాకు శ్రీధర్ క్లాసులో కని పించలేదు రెండు మూడు రోజులు గడిచేయి.

* * *

మళ్లీ ఈనాడు వైదేహి పిడుగులాటి వార్త తీసుకువచ్చింది.


శ్రీధర్ ఆమెకు మళ్లీ రిజిస్టర్డ్ లెటర్ వ్రాసేడు. దానిలో ఉండే విషయం ఆమె వెంటనే గ్రహించ గలిగింది అందుకనే రిజిస్టర్డ్ లెటర్‌ని వెనుకకు త్రిప్పివంపించి వేసింది . 'శ్రీధర్ మరొక్క హెచ్చ రిక ఇచ్చివుంటాడ'ని నేనుకూడా ఊహించేను.

చివరకు శ్రీధర్ తన కఠోర అనుభవాలను దిగమ్రింగలేక పోయేడన్నమాట. నా ప్రయత్నాలన్నీ వమ్ము ఐపోయినట్లే జీవితంలో ఈ ఒక్క విద్యా ర్థిని త్రోవలో పెట్టలేకపోయినందుకు ఎలా దుఃఖిం చాలో తెలియలేదు. ఈ పరాజయంతో నాలో సహనం నశించింది శ్రీధర్ క్లాసులకు కూడా రావటం లేదు నన్ను చూడవలసి వస్తుందేమోనని.

చివరకు నేనే అతని ఇంటికి వెళ్లేను. నౌకరు నన్ను అతని గదికి నడిపించేడు గది గుమ్మం వద్దనే శ్రీధర్ కలుసుకున్నాడు మాసినగడ్డం, రేగిన తల, నలిగినదుస్తులూ అతని మానసిక దశను సూచిస్తున్నాయి లోపలకు వెళ్లి కూర్చున్నాం.

'వంట్లో బాగులేదా శ్రీధర్' నే ప్రశ్నించేను.

'వంట్లో బాగానే వుందండి' గర్వపు గంభీరత ధ్వనించింది.



మయసభ

'ఐతే మనసు బాగులేదా' నేను వ్యంగ్యత ధ్వనింప చేసేను

'ఆప్రశ్న మీరే వేస్తున్నారా మాస్టారూ?' ఆ గంభీరత ద్విగుణీకృతమైంది

'అవును ఈనాడు నీఇంటికి వచ్చి నిన్ను ప్రశ్నించవలసిన అగత్యం కలుగ చేసేవు కృతజ్ఞుణ్ణి'

'ఏమిటి మాస్టారూ మీరనేది?'

'వైదేహికి రిజిస్టర్డ్ లెటర్ మళ్లీ వ్రాసేవుట కదూ?' సూటిగా ప్రశ్నించేను

'అవును' ముక్తసరిగా జవాబిచ్చేడు నా మనసు దహించుకు పోయింది.

'చివరకు ఓడిపోయినది మీరెవ్వరూ కాదు శ్రీధర్! నేను మీరందరూ కలిపి నన్ను ఓడించేరు శ్రీధర్ శ్రేయోభిలాషిగా ప్రేమాభిమానాలు చూపినందుకు నాకు తగిన ప్రతిఫలం ముట్ట చెప్పేవు శ్రీధర్!'

'మాస్టారూ'

'ఇంక నువ్వు అలా పిలవనక్కర్లేదు. గురువునైనా వచ్చి నిన్ను నేను అర్థించేను నా అర్థనను మన్నిస్తానని మాట ఇచ్చేవు విద్యార్థిమీద గురువుకుండే విశ్వాసంతో, కుమారుని మీద తండ్రికి ఉండే నమ్మకంతో నేను నిశ్చితంగా ఉన్నాను. చివరకు చేసినది ఇది మళ్లీ ఉత్తరం వ్రాసి, ఆమెను చిత్రవధ చేస్తున్నావు ఇంతకన్న తిన్నగా వెళ్లి గొంతు పిసికి చంపరాదూ' ఆవేశంతో గర్జించేను

'హుఁ' అని నిర్వేదమైన నవ్వు నవ్వి నన్ను సూటిగా చూసేడు కొన్నిక్షణాలు గడిచేయి

'బాబూ పోస్ట్ వచ్చింది మీసంతకం చేయించి తిరిగి తీసుకురమ్మన్నాడు పోస్ట్‌మేను' అంటూ ఒక కవరు తీసుకు వచ్చేడు నౌకరు

శ్రీధర్ కవరు తీసుకుని సంతకంచేసి కాగితాన్ని పంపివేసేడు ఆ పెద్ద కవరును తీక్షణంగా చూసేడు వైదేహికి వెళ్లిన కవరు అదే అని వెంటనే గ్రహించేను

'చివరకు మీరు కూడా ఇంతేనన్నమాట మాస్టారూ! ఇదిగో నేను వైదేహికి వ్రాసిన ఉత్తరం. మీరు తీసుకువెళ్లండి మాస్టారూ' అంటూ నామీదకు విసిరి మంచంమీద వాలిపోయేడు

ఆతృతగా కవరు చించేను

వదిలంగా కట్టబడిన మడిచిన కాగితాలు కొన్ని బయట పడ్డాయి. వాటి వెనుకనే ఇంకొక కాగితం వచ్చింది ..

"వైదేహికి,

ఈ హాలాహలాన్ని దిగమ్రింగుతానని మాస్టారికి మాట ఇచ్చేను ప్రయత్నిస్తూనే ఉన్నాను కాని నీ ప్రేమలేఖలు నావద్ద ఉన్నంతకాలం ఈ గాయం రేగుతూనే ఉంటుంది ఎప్పుడైనా ప్రతీకారవాంఛ నాలో రగుల్కొనవచ్చు దానికి అవకాశం ఇవ్వకుండా నీ ప్రేమను నీకే తిరిగి వప్పజెప్పుతున్నాను. నీ వివాహానికి నా శుభాకాంక్షలు—శ్రీధర్"

నిరుత్తరుడనైపోయేను

'ఈసారి నిజంగా నేను ఓడిపోయేను శ్రీధర్. నన్ను క్షమించు' అని మాత్రం అనగల్గేను. ★

సిగ్గువేద్దాయి. "ఎవరు" అంది పెదిమమీదదొర్లిన సిగ్గును దాచుకుంటూ.

"నువ్వే" అన్నాను నేను నా గొంతు వణికింది గొంతు సరిచేసుకుని, మాట్లాడేలోగా అత్తయ్య వచ్చేసింది కాస్సేపు కబుర్లయ్యాక, "అన్నట్టు వారికి హైదరాబాదు ట్రాన్స్ఫర్ అయ్యింది ఈ నెలాఖరుకు వెళ్ళిపోతున్నాం" అంది.

నా గుండె ఝల్లుమంది.

"నిజంగానా" అన్నాను.

"నిజమే" అంది అత్తయ్య.

నెలాఖరుకు సామానంతా సర్దుకుని, బయల్దేరారు ఆనాడు మామయ్య నాతో కొంచెం ఎక్కువ మాట్లాడాడు "మీమీదకాని, నీమీదకాని, నాకుగాని, మావాళ్ళకుగాని ఏ విధమైన కక్షలూలేవు ఎవరి బ్రతుకులు వాళ్ళు బ్రతుకుతున్నాము నామీద లేనిపోని భావాలు పెట్టుకోక" అన్నాడు. ఆమాటలకు తాత్పర్యం ఏమిటో అర్థం కాలేదు. కాదు కూడా.

వాళ్ళు వెళ్ళిపోయారు.

రమ కళ్ళతోనే తన అశక్తతను వ్యక్తపరచింది మౌనంగా తలవూపి "వెళ్ళొస్తాం" అంది. నేనూ తలవూపాను ఆరాత్రి నాకు నిద్ర పట్టలేదు

కాలం పాడిగా గడిచింది

* * *

బీకామ్ ఆనర్స్ పరీక్షలు రాశాను. యాంత్రికంగా ఇంటికి చేరాను ఆ వేసంగుల్లోనే నా పెళ్లి ప్రయత్నాలు విపరీతంగా ప్రారంభమయ్యాయి అమ్మతో నా కోర్కె చెప్పాను అమ్మ కంట తడి పెట్టుకుంది "అనుకున్నంతా అయ్యిందిరా. ఇది ఇంతతో తేలదు ఎలా" అంది

"ఎలాగేవిటమ్మా నాన్నగారితో చెప్తేసరి లేకపోతే నే చెప్పనా" అన్నాను మొండి ధైర్యంతో.

"నువ్వొద్దు నేనే చెప్తాను" అంది అమ్మ ఆ రాత్రి చెప్పింది.

తెల్లవార్లూ పరిణామం ఎలా ఉంటుందోనని నేను భయపడుతూనే ఉన్నాను తెల్లవారింది. కాఫీలయ్యాక నాన్నగారివద్దనుంచి కబురు వచ్చింది రూముకు వెళ్ళాను

"కూర్చో" అన్నారు.

కూర్చున్నాను. ప్రారంభించారు.

"నీ నిర్ణయం నాకు చాలా ఆనందం కలుగజేసింది. పదహారేళ్ళు దాటిన కొడుకును స్నేహితుడిలా చూడాలని శాస్త్రాలు చెప్తున్నాయి అయితే నా నిర్ణయం నాది ఎవరిది ఎవరూ మార్చుకో నవసరంలేదు ఇదిగో ఈ ఆరువందలూ తీసుకో ఒక గంట వ్యవధి ఇస్తున్నాను నువ్వు నీ ఇష్టం వచ్చిన చోటుకు వెళ్ళొచ్చు. ఇక నా కొడుకుగా నువ్వు బాధపడ నవసరంలేదు మా కోర్కెలకు ఒప్పుకునిఉంటే ఉండు లేకపోతే వెళ్ళిపో. మహారాజులాగా వెళ్ళు" అన్నారు.

నాలో రక్తం వేడెక్కింది

టేబులుమీద డబ్బు తీసుకుని, వెంటనే బయటకు వచ్చేశాను అమ్మ వారించపోతే, నాన్నగారు బయటికివచ్చి, "వాడితో వెళ్ళాలనుంటే వాడితో వెళ్ళు. నీకు అభ్యంతరం చెప్పను. ఇక్కడ ఉండాలంటే వాడితో ఒక్క అక్షరం కూడా మాట్లాడకూడదు" అన్నారు శాపవం వదిలినట్టు.

సాఫల్యం

12 వ పేజీ తరువాయి

అమ్మ మౌనంగా కన్నీరు వత్తుకుంది

నాకు కోపం పెరిగిపోయింది. నా బట్టలు ఒక పెట్టెలోసర్ది బెడ్డింగు చుట్టి, అవి రెండూ పాలేరు నెత్తిమీద పెట్టి, అరగంటలో బస్టాండుకు చేరాను. వెంటనే బెజవాడవెళ్ళే కారెక్కి బెజవాడవెళ్ళి, స్టేషనులో కూర్చున్నాను నాన్నగారిమీద ఏదో కసి పుట్టింది నాలో నాలోని అహంకారం దెబ్బతింది హైద్రాబాదు బండెక్కి హైద్రాబాద్ చేరాను తిన్నగా హోటల్లో రూము తీసుకుని, స్నానంచేసి, చక్కగా ముస్తాబయి మామయ్య ఆఫీసుకువెళ్ళి, ప్యూను చేతిలో ఒక రూపాయిపెట్టి మామయ్య ఎడ్రసడిగి అతనింటికి చేరాను.

గడపలోనే రమ ఎదురయ్యింది.

నా తనువు పులకరించింది.

"ఓహో! రా బావా! ఇదేనా రావడం" అంది.

నేను కొయ్యబారిపోయాను.

రమ నన్ను 'బావా' అని ఎప్పుడూ సంబోధించలేదు అందులో విశాఖపట్టణంలో ఉండగా 'మీరు' అని సంబోధించేదల్లా ఒక్కసారి ఉన్నట్టుండి 'బావా నువ్వు' అనేసరికి ఏదోలా అనిపించింది

"అలా నిలబడిపోయావేం? అమ్మ అలా బజారు వెళ్ళింది. కూర్చో" అంది. యాంత్రికంగా కూర్చున్నాను

"ఏం? ఏదైనా పనిమీద వచ్చావా? లేక పూర్కెనే వచ్చావా? లేక లా చదువుదామని వచ్చావా" అంది

"పనిమీదే వచ్చాను నీతో మాట్లాడాలి" అన్నాను. నా గుండె దడదడలాడింది. రమ కళ్ళు విప్పార్చి నాకేసి చూసి, "చూశావా? నే మర్చిపోయాను నిన్ను చూసిన ఆనందంలో. అసలు నీతో నాకు పనివచ్చింది మీ వూరుకే ధైర్యంచేసి ఉత్తరం రాద్దామా అని ఆలోచిస్తున్నాను అంతలోనే నువ్వు వచ్చావు. ఆఁ అన్నట్టు నీకు పనన్నావు? ఏమిటి? అయితే ఒక పనిచేయి సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్కి రా. అయిదున్నరకివచ్చి అక్కడే క్యాంటీను దగ్గర ఉండు. నేను వచ్చేస్తాను" అంది. నేను అలాగే అనబోయి, గొంతు పెగలక తలవూపాను.

ఇంతలో అత్తయ్య వచ్చింద వస్తూనే నన్ను చూసి పరమానందపడింది కుశల ప్రశ్నలువేసి, "ఏమే బావకి కాఫీ ఐనా ఇచ్చావా" అంది.

"లేదమ్మా తాగేవచ్చుంటాడనుకున్నాను" అంది రమ నాకేసిచూస్తూ. "ఛ వూర్కో. వెధవకూతలూ నువ్వూ" అంటూ అత్తయ్య లోపలకు వెళ్ళిపోయింది నేను తలఎత్తి రమకేసి చూశాను.

రమలో మార్పు చాలా ఎక్కువగా ఉంది

బుట్ట లోలక్కులు తీసేసి, చెవులకు రింగులు పెట్టుకుంది రెండు జడలు వేసుకుని రెండు జడలకు రెండు నవరాలు పెట్టుకుంది గోళ్ళు కత్తిరించి రంగు వేసుకుంది. అలంకరణలోను, మాట తీరులోనూ ఇదివరకు రమకు, ఇప్పటి రమకు పోలికలేదు. లేనేలేదు.

నిట్టూర్చాను.

అత్తయ్య కాఫీ ఇచ్చింది. తాగి, రూముకు చేరాను నా మనస్సులో ఏదో ఆందోళన బయల్దేరింది. రమ ప్రవర్తన నన్ను నిరుత్సాహపరచింది నన్ను చూసి చూడడంతో సిగ్గుపడుతుందనుకున్నాను నేల చూపులు చూస్తూ "మీరు" అని మెత్తగా మాట్లాడుతుందనుకున్నాను పైట కొంగు వేలికి చుట్టుకుంటూ కళ్ళ చివరలనుంచి నన్ను చూస్తుందనుకున్నాను బుట్ట లోలక్కులు వూగేలా సున్నితంగా నవ్వుతుందనుకున్నాను. నా హృదయవీణను మీటుతుందనుకున్నాను

అంతా వూహాగానమే అయ్యింది


మనస్సంతా పాడిగా అయ్యింది

ఆలోచన తెమిలేలోగానే నిద్రపట్టి, మెలకువ వచ్చేసింది టైము నాలుగయ్యింది చకచకా స్నానంచేసి, మంచి బట్టలు వేసుకొని పబ్లిక్ గార్డెన్స్లో క్యాంటీన్ముందు చేరాను

నిముషాలు గంటలయ్యాయి.

చివరికి అయిదున్నరయ్యింది

రమ మరో పావుగంటకి వచ్చింది చక్కని నీలం రంగు బట్టలు వేసుకుంది నీలం ఎంత



'కాఫీ యివాళ చాలా బావుంది సుమీ..'

'బాగోపోతే, మీరు అరుస్తారని...పదేపదే రుచిచూసి మరీ తెస్తే...బాగోదూ మరి?...'

సాఫల్యం

బాగున్నా, వాడి వచ్చేరంగు ఆకువచ్చి అవడం వల్ల కాస్త నిరుత్సాహపడ్డాను. రమవస్తూనే "ఆలస్యం అయ్యిందికదూ" అంది

"ఎప్పేలేదు" అన్నాను.

ఇద్దరం వచ్చాటి గడ్డిలో కూర్చున్నాము నేను చెప్పదలచుకున్న విషయం ఎలా ప్రారంభించాలో వూహించుకుంటూ రమకేసి చూశాను రమ ఎవరికోసమో చూస్తున్నట్టనిపించింది "ఎవరైనా వస్తారా" అన్నాను.

"అవును" అంది మళ్లీ నేను మాట్లాడే లోగా, "బావా నీతో అతి ముఖ్యమయిన, నా జీవితానికి సంబంధించిన విషయం మాట్లాడా లని అసలు నీకు ఉత్తరం రాద్దామనుకున్నాను అదృష్టంకొద్దీ నువ్వే వచ్చావు" అంటూ ప్రారంభించింది

"ఈ వూరు వచ్చిన నలుగు నెలలకు నాకు ఒకతనితో పరిచయం అయ్యింది అతని పేరు జాఫర్ మనిషి చాలా మంచివాడు మా పరిచయం అభివృద్ధి అయ్యింది ఇద్దరం ప్రేమించుకున్నాము రేపు జూన్‌లో పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాము ." అని గాలి పీల్చుకోడానికి ఆగింది.

నా క్రింద భూమి కదిలి నట్టయ్యింది కళ్ళు బైర్లు కమ్మాయి

రమ నాకేసి చూడలేదు గడ్డిని వేళ్తో తుడుముతూ చెప్పుకుపోతోంది

"రేపు జూన్‌లో ఇద్దరం బొంబాయి వెళ్ళిపోతున్నాం గిట్టనివాళ్ళు దిన్నె లేచిపోవడం అంటారనుకో ఎవరేమనుకున్నా నాకు భయపడే లాటూలేదు, అవసరమూ లేదు అమ్మకి నాన్నకి చెప్తే వాళ్ళు ఈ పెళ్ళికి ఎలాగూ ఒప్పుకోరు వాళ్ళు వప్పుకోనందువల్ల ఆగదు అకాడికి వాళ్ళతో చెప్పి, రభస చేయించడం ఎందుకు? ఒక ఉత్తరం రాసి పెట్టొ లేపోతే పోస్టులో వేసో వెళ్ళిపోతే సరిపోతుంది . అసలు మనకి జ్ఞానం రాకముందే అయితే మన జీవితపు బాట మన పెద్దవాళ్ళు వెయ్యొచ్చు కానీ మనకి జ్ఞానం వచ్చాక, మనలో కోర్కెలు పుట్టాక, మన బాట నిర్మించుకునే శక్తి మనలోనే పుట్టాక ఆ కోర్కె, ఆశ, వూహ, వయస్సు అన్నీ వచ్చాక మన బాట మనమే నిర్ణయించుకుంటే ఆనందం, తృప్తి ఉంటాయి. ఏమంటావు?" అంటూ తలెత్తి నాకేసి చూసింది.

నేనేమనగలను?

"ఏం? అలా ఉన్నావేం? చేయరాని పని చేస్తున్ననా? ఏం చెయ్యను? అన్నిటికి భగవంతుడే దిక్కు. దొంగతనం చేసేవాడు తన పని నిర్విఘ్నంగా జరగాలని దేముడికి మొక్కుకుంటే ధనవంతుడు తన డబ్బు ఎవరూ దోచుకు పోకూడదని దండం పెట్టుకుంటాడు. అలాటప్పుడు భగవంతుడు తనకెలా తోస్తే అలా చేస్తాడు. అంతకన్నా ఏం చేస్తాడు? ఏదైనా అంతే ఇలా జరుగుతుందని నేను అతనితో నాకు పరిచయం అయ్యేవరకు అనుకోలేదు" అంది.

నేను ముఖం రుమాలుతో తుడుచుకున్నాను.

రమే మళ్ళీ ప్రారంభించింది

"ప్రేమ అనేది కేవలం దివ్యానుభూతి నువ్వు విశాఖపట్నంలో వచ్చిన రోజుల్లో మవ్వంటే నాకు అభిమానం, ఆపేక్ష ఉండేవి అప్పటికి ప్రేమ అనే పదానికి అన్వయం తెలియని వయస్సేమో! అమ్మా, నాన్న దోహదంఇస్తే అది ప్రేమగా మారునేమో తెలియదుగాని నాన్నగారు నాలో అలాటి వూహలు రానిచ్చేవారుకాదు. ఎప్పుడూ నిన్ను గురించి చాలా హీనంగా మాట్లాడేవారు నా బంగారుతల్లికి వాడేం ఖర్మ ఛ! వాడెందుకు పనికిరానివాడు, అనేవారు నిన్ను చేతకానివాడికింద సూచించేవారు దాంతో నీమీద నాకు ఒక రకమైన సానుభూతి, జాలి కలిగాయిగానీ, ప్రేమ కలగలేదు ఏదో పుస్తకంలో నీ కథ ఒకటి చదివాను కాలేజి మ్యాగజైన్ అనుకుంటా అవును మా స్నేహితురాలు వైజాగ్‌లో చదివి ఈ ఊరొచ్చింది వాళ్ళింట్లో చూశాను ఆ కథలో కేవలం నన్నే రాశావు ఆ కథ ఎన్నిసార్లు చదివానో నాకే తెలియదు అయితే ఏం? అందుకనే పెళ్ళిళ్ళు దైవ నిర్ణయాలు అంటారు పెద్దలు" అంటూ ఆగింది

ఈసారి గడ్డిని వేలుతో అటూ ఇటూ వూపుతూ తలవంచుకుని కూర్చోడం నా వంతయ్యింది ఇద్దరం అలాగే ఓ అయిదు నిముషాలు కూర్చున్నాము

జడ్జి: నువ్వు దొంగతనం చేయటానికి కారణం ఏమిటి?

దొంగ: ఇంట్లో ఎవ్వరూ లేరని చేశాను సార్.

కె బాలసుబ్రహ్మణ్యం (పుత్తూరు)

"అ! వస్తున్నాడు" అంటూ రమ లేచింది నేను గమ్మున లేచి, అటు చూశాను ఒక సన్నటి పొడుగాటి అతను వచ్చాడు రమ అతన్ని నాకు పరిచయం చేసి, "ఇతనే పేరు జాఫర్" అంది అతను రెండు చేతులు జోడించి నాకు నమస్కరించాడు యాంత్రికంగా నేనూ నమస్కరించాను

"ఇతనే మా బావ" అంది రమ

అనక ముగ్గురం కూర్చున్నాము మళ్ళీ రమ ప్రారంభించింది

"ఎవళ్ళతోనయినా ఒక్కళ్ళతో మేము ఇలా వెళ్ళిపోతున్న సంగతి చెప్పకుండా వెళితే కేవలం లేచిపోయినట్టవుతుందని నీతో చెప్పాలనుకున్నాం. చెప్పి వెళితే లేచిపోనట్టు కాదని కాదనుకో — ఏమిటో కొంత సంతృప్తి" అంది

నా మనస్సు మొద్దుబారిపోయింది

అతనికేసి చూశాను అతను నాకేసి చూసి, సిగ్గుపడినట్టు నవ్వి, "మిమ్మల్ని గురించి రమ రోజూ చెప్తుంది మీతో చెప్పి, మీ సలహా తీసుకునే చెయ్యాలని నిర్ణయించుకున్నాం" అన్నాడు. ఇక నా వంతు వచ్చింది.

గొంతు సరి చేసుకున్నాను

"చేసే పనులు మంచివైనా, చెడ్డవైనా ఆత్మ ధైర్యంతో, నమ్మకంతో చేస్తే దానివల్ల వచ్చే కష్టనష్టాలకు మనం బాధ్యుల మవుతాం. దానివల్ల మనస్సుకి ఒక సంతృప్తి ఉంటుంది" అన్నాను. వాళ్ళిద్దరు అవునని తలవూపారు మళ్ళీ నేను ప్రారంభించాను

"మీ ఇద్దరికి ఘనమైన పార్టీ ఇస్తాను మీ కోర్కెలు సఫలమవ్వాలని భగవంతుణ్ని కోరుకుంటాను రండి ఇక పోదాం" అన్నాను లేచి నిలబడుతూ. వాళ్ళూ లేచారు ముగ్గురం దగ్గరగా ఉన్న ఒక హోటలుకువెళ్ళి ఫలహారాలు తీసుకున్నాము అక్కడనుంచి చిన్నగా ఒక షాపుకువెళ్ళి రెండు ఉంగరాలుకొని "మీ ఇద్దరికి నా కానుక" అంటూ ఇద్దరికీ చెరొటీ ఇచ్చాను

"మీరే తొడగండి" అన్నా డతను వెంటనే రమ తన కుడి చేయి జాపింది నేను ఆమె కుడిచేతి మధ్య వేలికి తొడిగాను ఆమె స్పర్శ నాలో ఏవిధమైన మార్పూ తేలేదు అతను కూడా తన కుడి చేయి ముందుకు జాపాడు అతని వేలికి కూడా తొడిగాను నా హృదయం ఝల్లుమంది అతని చేతిని నా చేతలోకి తీసుకుని ఆప్యాయంగా నొక్కుతూ, "విష్ యూ ఎ హేపీ ఫ్యూచర్" అన్నాను

ఆ సమయంలో యాభైఏళ్ళు వాడినేమో అనిపించింది నా హృదయం విచిత్రాను భూతిపొందింది.

"థాంక్స్" అన్నా డతను

తరువాత టాక్సీలో ఇద్దరూ ఎక్కారు

"ఎప్పుడం బావా! మళ్ళీ నిన్నుచూసే అదృష్టం కలగాలని భగవంతుణ్ని ప్రార్ధిస్తున్నాను" అంది రమ అతను కూడా చేతులు జోడించి, నమస్కరిస్తూ "శలవండి" అన్నాడు

టాక్సీ కదిలిపోయింది

నా హృదయం ఎండిపోయింది

యాంత్రికంగా నా రూముకు చేరాను ఏ నిధి కోసం, పెన్నిధికోసం బలిదంద్రులతో వేరుపడి ఎన్నాసో అది కరువయిపోయింది నా గాలిమేడలు భగ్గున తగలడిపోయాయి ఇక తిరిగి ఇంటికివెళ్ళడమనేది జరగనిపని నాన్నగారి పద్ధతి, నాకు తెలుసు మనిషితో కసివస్తే మళ్ళీ ఆ శవాన్ని కూడా చూడరు ఇక నాకు గతి ఏమిటో! ఉభయభ్రష్టత్వం వచ్చింది

ఉపరి ఏమిటో!!

భవిష్యత్తు ఎలా నిర్ణయం చేసుకోవాలో అర్థం కాలేదు

రాత్రంతా కన్నీటితో గడిచింది

* * *

తెల్లవారింది నా జీవితంలో నూతన అధ్యాయానికి అదే తొలిరోజు ఇక హైదరాబాద్ వదలి ఏ వూరు వెళ్ళాలి?

వెళ్ళి ఏం చెయ్యాలి?

అన్నీ ప్రశ్నలేగాని దేనికీ సమాధానంలేదు,

ఏడుద్దామంటే ఏడుపు రాలేదు

కన్నీరు కరువయ్యింది

—అప్పైన గతాన్ని గురించి ఆలోచించడానికి మనస్సు వప్పలేదు మడత కుర్చీలోంచి లేచాను రమ ఎలా ఉండి ఉంటుందో గుర్తు తెచ్చుకోవాలనుకున్నాను రమ రూపం నా కళ్ళ ఎదుట నిలిచింది కానీ అది ఆనాటి రూపమే, ఆ రూపాని ముసలితనం అంటగట్టి వూహించబోయాను.

మనస్సు ఎదురు తిరిగింది

అందుకే ఒక పసిపిల్లవాడు చనిపోతే ఆ ఇంట్లో ఎప్పుడూ చంటిపిల్లాడు లేని కొరతే ఉండ

అన్నాడో కవి. ఎప్పుడు ఆ పసిపాపని గుర్తుకు తెచ్చు కున్నా ఆ వయస్సులోనే కనబడతాడట అతని హృదయ శక్తి ఎంత గొప్పదో!!

అసలు ఆ కవి ఎంత తెలివైనవాడో!!

తలుపు తీసుకుని పెరట్లోకి వెళ్ళి మంచం వాల్చు కుని నేను వాల్చాను.

తగణలసేతుబంధనంవల్ల ప్రయోజనం ఉంద అంటారు కాని ఎవరూ మానరు. వాళ్ళు మానుదా మనుకున్నా వాళ్ళ మనస్సు ఒప్పుకోదు.

ఆలోచించి వదలిన దగ్గర్నుంచి నా మనస్సు మళ్ళీ గుర్తుకు తేవడం ప్రారంభించింది

. ...హైదరాబాదునుంచి తిన్నగా వైజాగ్ వెళ్ళాను. జరిగినదంతా—హైదరాబాదులో జరిగి నది తప్ప— అవధాన్లు గారితో చెప్పాను తనకు ఉత్తరంవచ్చినట్లు ఆయన చెప్పారు. జరిగినదానికి చాలా విచారించారు.

"అయితే ఏం చేద్దామనుకుంటున్నావు" అన్నారు.

"ఉద్యోగం" అన్నాను. అంతకుమించి ఆయ నతో ఏ విషయాలు మాట్లాడాలో తెలియలేదు నా ప్రవర్తన ఆయనకు కూడా నచ్చనట్లు గ్రహిం చాను. పెద్ద ఆయనను నచ్చేలా మనం ప్రవర్తించా లని రూలేమైనా ఉందా అనుకున్నాను. ఇక ఆయ నతో సంబంధం పెట్టుకోకూడదనుకున్నాను.

విశాఖపట్టణంలో ఒక కంపెనీలో ఉద్యోగం సంపాదించాను ఉద్యోగంలో చేరినవాడు అమ్మ పేర ఒక ఉత్తరం రాశాను. జరిగిన దానికి చాలా విచారిస్తున్నానని కూడా రాశాను. రమ విషయంలో నేను పొందిన అపజయం మాత్రం రాయలేక పోయాను.

వారం రోజులకు ఒక కవరు వచ్చింది. అది నాన్నగారివద్ద నుంచి వచ్చింది. వణికే చేతులతో విప్పి చదివాను నాలుగే నాలుగు పంక్తులున్నాయి.

"—ఏ క్షణం మా గడపలోంచి అడుగు బయట పెట్టావో, ఆ క్షణంనుంచే నీకూ, మాకూ సంబంధం తీరిపోయింది అంత ధైర్యసాహసాలతో రంగంలోకి దూకినవాడివి అప్పుడే రాజీకి రావడం బాగులేదు. అసలు రాజీకి రావడాన్నే నే నొప్పను. 'ఆరంభించరు నీచ మానవులు' అన్న పద్యం నీకు తెలియకపోతే తెలిసినవాళ్ల దగ్గర నేర్చుకో. అస్థితో నీకు రావలసిన వాటా ఋణ వెలాఖరుకు అవధాన్లుగారి ద్వారా ముట్టుతుంది." అని ఉంది

నా మనస్సుకు కలిగిన గాయానికి కారం రాసి నట్టు అయ్యింది. తెలియని ఆగ్రహం ఆవేశిం చింది. కన్నకొడుకుతో ఏమిటీ పంతం—వెళ్లి కనుపిస్తేనో—పొమ్మంటాడా.

నా ఉడుకురక్తం నిరక్షరాజ్యాన్ని కలుగనివ్వ లేదు.

వారం తిరిగేసరికి పదివేలు నా వాటాకి వచ్చి నట్టు అవధాన్లుగారు చెప్పారు.

ఏం లాభం !!

విశాల ప్రపంచంలో అంత చిన్నవయస్సులోనే నేను ఏకాకిని ఇంత నిక్రృష్ట బ్రతుకు ఎందుకు? దేముడు నన్నెందుకు పుట్టించాడో బోధపడలేదు.

చేస్తున్న ఉద్యోగం మానేశాను విశాఖపట్టణం వదిలేసి బొంబాయి వెళ్లాను రమ, జాఫర్ కను పిస్తారేమోనని నెలరోజులు గాలించాను నా పిచ్చి గాకపోతే వాళ్ళు కనుపిస్తే మాత్రం నాకు ప్రయోజనం ఏమిటి ?

అటునుంచి హైదరాబాద్ చేరాను తిన్నగా మామయ్య యింటికి వెళ్లాను కవితా వాళ్ళని పరిహసిద్దా మనిపించింది మా మామయ్య మావ సిటంగా చాలా దెబ్బతిన్నాడు నన్ను చూసి కంట తడి పెట్టుకున్నాడు.

"రాజా ! ఒక్కగా నొక్క కూతురు ఎన్ని కష్టాలు పడి దాన్ని పెంచామో ! ఎలా చేసిందో చూడు" అన్నాడు

అత్తయ్య వెక్కివెక్కి ఏడ్చింది.

వాళ్లను ఓదార్చే స్థితిలో నేను.

మా అమ్మా నాన్నలకు నేనూ ఒక్కణ్ణే ! కాని, నన్ను పోగొట్టుకున్నందుకు వాళ్ళు విచారిస్తూ ఉంటారా అన్నది అనుమానం నాన్నగారికి విచారం ఉండదు కాని, అమ్మ మాత్రం విచారిస్తూ ఉంటుందనుకున్నాను. ఆపూట భోజనం చేయమని మామయ్య బలవంతం చేశాడు. నాకు చేయ బుద్ధి కాలేదు. అత్తయ్య, మామయ్య ప్రతిమాలినా ఉండకుండా రూముకు వచ్చేశాను.

ఇక నేను ఏం చెయ్యాలి ? అన్న ప్రశ్న మిగిలి పోయింది. ఉద్యోగం చేయాలన్న సమాధానం వచ్చినా అంత డబ్బుండగా ఉద్యోగం ఎందుకు అని పూరుకున్నాను.

తినడం మొదలెడితే గాదులు, తవ్వడం మొద లెడితే కొండలూ తరిగిపోతా యన్నారు పెద్ద వాళ్ళు. బ్యాంకులో ఎకౌంటు చిక్కి, సన్నగిల్లి, బక్కచిక్కి పీసగ్గై పోయింది.

నాలో వేడి పుట్టింది.

అప్పటికి నో సంవత్సరం వెనక్కు పోయింది హైదరాబాదుకు, అక్కడి వాతావరణానికి స్వస్తి చెప్పి మద్రాసు చేరాను ఉద్యోగం కోసం ప్రయ త్నముచేసి, ఒక నెలయ్యేసరికి ఒక కంపెనీలో ఉద్యోగం సంపాదించాను

మళ్ళీ బండి పట్టాలు ఎక్కింది.

నడక ప్రారంభించింది

—ఆలోచనలతో పరాకులో ఉండడంవల్ల సుశీల పిలుపుకు ఉలిక్కిపడ్డాను

"బాబయ్యగారూ ! మా క్లాసుపిల్లలు మహాబలి పురం వెళ్తున్నారు రేపు. నేనూ వెళ్లొద్దా" అంది సుశీల పుస్తకాలు టేబులుమీద పెడుతూ.

"అలాగే వెళ్లమ్మా" అన్నాను.

సుశీల తువ్వాలు తీసుకుని స్నానానికి బయలు దేరేసరికి నేను స్నానం చేయలేదనే విషయం గుర్తుకు వచ్చింది. కుర్చీలోంచి లేచి, టేబులు దగ్గరకు వెళ్లాను. టేబులుమీదున్న పుస్తకాలు చూశాను. కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం ఉంది చేతోకి పట్టుకుని, పేజీలు తిరగేశాను.

"కావ్యేషు నాటకం రమ్యం
నాటకేషు శకుంతలా
తత్రాపి . . . . "

నా మనస్సు నా చిన్ననాటి కాలేజి జీవితాన్ని గుర్తు తెచ్చింది. నాలుగో అంకం తీసి, అత్తవారి యింటికి వెళ్లే పడుచులు నడుచుకోవలసిన తీరు —కణ్వుడు శకుంతలకు చెప్పిన పద్యం చదివాను.

ఏమిటో !

సుశీల కూడా అత్తవారింటికి వెళ్లవలసినదే!!

అందుకనే ఆడపిల్ల అన్నారు.

'కిరాయివాళ్ళపిల్ల కానీ, కుమింటిపిల్ల కానీ అర్థంట ఆడపిల్లంటే !!

పేజీలు తిరగేశాను.

ఏదో కాగితం మడిచిఉంది

తీశాను. విప్పదీశాను.

ఉలిక్కిపడ్డాను.

ప్రేమలేఖ !! నా కళ్ళు యాంత్రికంగా చది వాయి.

—నిన్ను చూడందే ఉండలేను. నాలుగు రోజుల నుంచి కనబడడంలేదు జీవితంమీద విరక్తి పుట్టింది. పక్కమీదనుంచి లేవ బుద్ధికూడా కాలేదు. ఏమిట్రా అని స్నేహితులంతా అడిగారు. దేవదాసు వయ్యావా అన్నారు మీ కాలేజీ మ్యాగ జీన్ లో పడిన నీ ఫోటోని మాస్తూ కూర్చున్నాను....

(స శే షం)

లక్ష్మికి వేల్పులకైనా మార్పులు తప్పవు

మహేష్



"ధనమూలమిదం జగత్" కాబట్టి ధనాధిదేవత అయిన లక్ష్మి మిక్కిలి ప్రాధాన్యత సంపాదించడం సహజం. కాని, లక్ష్మికి నేడు ఉన్నంత ప్రాధాన్యత ఇదివరకు లేదు. రుద్రుడు, విష్ణువు, శక్తి మొదలైన దేవతల తరువాతనే యీమె హిందూ దేవతా గణంలో ప్రవేశించింది. క్షీరసాగర మధన సమయంలో లక్ష్మీదేవి ఉద్భవించిందని చెప్పే కథలు లక్ష్మీదేవి, మిగిలిన దేవతల కంటే అనన్యముగా హిందూ దేవతాగణంలో ప్రవేశించినదనే అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి.

క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దం ప్రాంతములో ఈమెను ప్రత్యేక దేవతగా ఆరాధించుట ప్రారంభమై ఉండవచ్చునని కొందరి అభిప్రాయం. మొట్టమొదట పశుగణమే భాగ్యంగా భావించబడింది. కాని, రానురాను, బంగారము, వెండి, రత్నములు మొదలైనవి వాడుకలోనికి వచ్చేయి. బంగారు, రత్నములు, భాగ్యముగా భావించబడినప్పటినుంచే, భాగ్యాధిదేవత అయిన లక్ష్మిని ప్రత్యేకంగా పూజించుట ప్రారంభమై యుండునని మరికొందరి అభిప్రాయం.

మనం యిప్పుడు పూజిస్తున్న లక్ష్మి వేదాల్లో ఎక్కడా చెప్పబడలేదు కాని లక్ష్మికి భిన్నమైన సమృద్ధిని గురించి ఋగ్వేదంలో చెప్పబడింది. తైత్తిరీయ బ్రాహ్మణంలో పృథ్వియే శ్రీ గా గుర్తించబడు తున్నదని కొందరి అభిప్రాయం. వాజసనేయ సంహితలో శ్రీ, లక్ష్మి వేర్వేరుగా భావించబడ్డారు. వీరు ఇద్దరూ ఆదిత్యుని భార్యలని చెప్పబడింది. ఒకప్పుడు సూర్యుడే విష్ణువుగా భావించబడినాడు. కాబట్టి శ్రీ, లక్ష్మి సూర్యుని భార్యలుగా చెప్పబడడంలో వైరుధ్యం ఏమీ లేదు. తరువాత, శ్రీ మహాశ్వేత యీ యిద్దరూ సూర్యుని భార్యలుగా భావించబడినారు ఇక్కడ శ్రీ, లక్ష్మి ఒక్కరుగానే గుర్తించబడుచున్నారని కొందరి అభిప్రాయం.

రామాయణ, మహాభారతాల్లో కూడా శ్రీ, లక్ష్మి వేర్వేరు దేవతలుగా భావించబడుచున్నారని కొందరి అభిప్రాయం. తరువాత శ్రీ, లక్ష్మి ఒక్కరుగానే భావించబడినారు. ఆమెకు భూదేవి సపత్ని అయినది. లక్ష్మి, సరస్వతి యిద్దరూ కూడా విష్ణుదేవుని భార్యలుగా కొన్నిచోట్ల పూజింపబడుచున్నారు. ప్రజాపతినుండి శ్రీ జన్మించిందని శతపథ బ్రాహ్మణంలో చెప్పబడింది విష్ణువు ఫాలభాగమందుండి పుట్టిన పద్మంలో లక్ష్మి జన్మించిందని కొన్ని కథలు ఉన్నాయి.

సౌభాగ్య లక్ష్మ్యుపనిషత్

భగవంతుడైన ఆదినారాయణుడే స్వయముగా దేవతలకు సౌభాగ్యలక్ష్మి విద్యను అనుగ్రహించినట్లు చెప్పబడింది. ఇందులో లక్ష్మి పూజాక్రమము నవచక్ర వివేకం మొదలైనవి వివరించబడినాయి.

సీతోపనిషత్

ప్రకృతియే సీత. ఆమె సర్వ వేదమయి, సర్వ దేవమయి, సర్వ కీర్తిమయి, సర్వమయి, సర్వ ధర్మమయి, సర్వాధార కార్యకారణమయి ఆమెయే యిచ్ఛాశక్తి, క్రియాశక్తి, సాక్షాచ్ఛక్తి త్రివిధంగా సీతా మహాత్మ్యం, సీతా పదముయొక్క అర్థం మొదలైనవి యిందులో వర్ణించబడినాయి.

క్షీరసాగర మధన సమయంలో ఉద్భవించిన లక్ష్మి విష్ణువును వరించినట్లుగా కూర్మపురాణంలోను, దేవీ భాగవతంలోను చెప్పబడింది. భృగు మహర్షి విష్ణుదేవుని వక్షస్థలమును తన్నగా లక్ష్మీదేవి కోపించి విష్ణువును విడిచిపెట్టి భూలోకమునకు వచ్చి కొంతకాలము తరువాత పద్మావతియై జన్మించి వెంకటేశ్వరుని వివాహమాడినట్లు వరాహ పురాణంలో చెప్పబడింది. లక్ష్మీదేవి బృహద్రథుడనే రాజునకు పద్మావతి అనే పేరుతో కుమార్తెయై జన్మించి కలికిమూర్తిని వరించినట్లు కలికి పురాణంలో చెప్పబడింది. లక్ష్మీదేవి ఏ స్థానమందున్న యెడల యే ఫలితము నిచ్చునో మార్కండేయ పురాణంలో వివరించబడింది. విష్ణువు రాముడైనప్పుడు ఈమె సీతగాను, విష్ణువు కృష్ణుడైనప్పుడు యీమె రుక్మిణిగాను జన్మించిందని అనేక పురాణాల్లో చెప్పబడింది.

లక్ష్మీదేవి భాగ్యానికే కాకుండా, సౌందర్యానికి కూడా అధిదేవతగా మొదట భావించబడింది కాని కాలక్రమంలో యీమె కేవలం భాగ్యాధి దేవతగానే

పూజించబడింది. అన్ని వర్గాలకు చెందిన జనాలు తమ తమ వృత్తులను అనుసరించి లక్ష్మీదేవిని, రాజ్యలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి మొదలైన పేర్లతో పూజిస్తారు

మేధా, ధృతి, పుష్టి, క్షాంతి, కీర్తి, హ్రీ, రతి, భూతి మొదలైన గుణాలకు వేర్వేరు అధిదేవతలు ఉన్నట్లుగా మొదట భావించబడింది కాని కాల క్రమంలో యీ అన్ని గుణాలు, భాగ్యాధిదేవత అయిన లక్ష్మికే ఉన్నట్లుగా వూహించబడింది భాగ్యాధిదేవత అయిన లక్ష్మియే క్రమంగా నగర దేవతగా మారిందని కొందరి అభిప్రాయం నగర దేవతయొక్క ప్రధాన కర్తవ్యం నగర రక్షణ కాబట్టి శత్రుసంహారిణి అయిన దుర్గయే నగర దేవతగా మారిందనే అభిప్రాయం బలంగా కన్పిస్తుంది


లక్ష్మీదేవి పద్మమందు ఉండగా, ఆమెకు రెండు ఏనుగులు కలశములతో అభిషేకం చేస్తున్నట్లుగా చిత్రించబడిన నాణేలు, శిల్పాలు చాలా ఉన్నాయి భాగ్యదేవత అయిన లక్ష్మికి, ఏనుగులకు గల సంబంధాన్ని నిర్ణయించడానికి తగిన ఆధారాలు లేవు కాని యేనుగు జీవకోటి అంతటిలోనికి (మానవుని మినహాయించగా) విలువైనది అందుచేతనే ఏనుగు బతికినా, చచ్చినా వెయ్యి వరహాలు అనే సామెత తెలుగులో ఉంది అదీగాకుండా పూర్వపు యుద్ధాల్లో ఏనుగులు ముఖ్యమైన పాత్రను నిర్వహించేయి అందుచేత భాగ్యానికి చిహ్నంగా యేనుగును గుర్తించి, భాగ్యదేవత అయిన లక్ష్మిని గజలక్ష్మిగా భావించి ఉండవచ్చును.

బార్హుటు శిల్పాల్లో, ముగ్గురు దేవతాస్త్రీలు నిలబడి ఉండగా, ఒకామె కూర్చున్నట్లుగా చిత్రించబడింది కూర్చున్న ఆమె శ్రీ గాను, నిలబడి ఉన్న వారు ఆశా, శ్రద్ధా, హ్రీ దేవతలుగాను భావించబడుచున్నారు సిరి శక్రుని కుమార్తెలని బౌద్ధ సాహిత్యంలో చెప్పబడింది లక్ష్మీదేవికి జ్యేష్ఠ సోదరిగాను, అమంగళములకు అధిదేవతగాను చెప్పబడుచున్న జ్యేష్ఠాదేవికి కూడా ఆలయం ఉన్నట్లుగా మధురవద్ద నున్న శిలాశాసనం చెబుతుంది

దేశంలో లక్ష్మీదేవి ఆలయాలు చాలా ఉన్నాయి వాటిలో కొల్హాపూర్‌లోని లక్ష్మీదేవాలయం ప్రసిద్ధమైనది ఇది అష్టాదశ పీఠ శక్తి స్థానాల్లో ఒకటి ఈమెకు మొసలి వాహనం అని చెప్పబడింది ఈమె సముద్రమందు జన్మించడం, మానవులకు లక్ష్మియందు గల గాఢమైన ఆపేక్షయూ భావనకు కారణమై ఉండవచ్చును దీపావళి నాడు చేయవలసిన లక్ష్మీపూజ ప్రధానమైనది శ్రావణ, మార్గశిర మాసాల్లో కూడా లక్ష్మీపూజ విశేషంగా చేయబడుతుంది జరతుష్ట్ర మతంలో భూమియే అరమైటి అనే పేరుతో లక్ష్మిగా భావించబడుతుంది

మొత్తంమీద దుర్గవలె స్వతంత్ర దేవతగా కాకుండా, యీమె విష్ణుపత్నిగానే ఎక్కువగా పూజించబడుతుంది భాగ్యాధిదేవత అయిన లక్ష్మికి భర్త కావడంవలన విష్ణువు, జగద్రక్షకుడైన విష్ణువునకు భార్య కావడంవలన లక్ష్మియు, జనులకు మరింత పూజనీయులైరి అటువంటి లక్ష్మి పాఠకులకు సకల భాగ్యములు నిచ్చి సంరక్షించుగాక!

(సశేషం: ద్రష్ట)



తైమూరు అధికారంలో వున్న రోజుల్లో ఆయన రాజ్యంలో ఓ పట్టణంలో ప్రజలు తిరుగుబాటు చేశారు ఆ వూరిలోని రాజప్రతినిధిని పట్టుకొని, పెడరెక్కలు విరచి కట్టి ఖైదులో పడేశారు.

ఆసంగతి తెలియగానే తైమూర్ మండి పడ్డాడు తిరుగుబాటును అణిచెయ్యడానికి సైన్యం తీసుకొని స్వయంగానే బయలుదేరాడు

అయితే తిరుగుబాటు చేసిన పట్టణంలో జనం అప్పటికే జాగ్రత్త పడ్డారు. మంచి కట్టుదిట్టాలు చేసుకున్నారు. ఎంత ప్రయత్నించినా తనవద్ద నున్న బలంతో ఆ పట్టణాన్ని పట్టుకోవడం తైమూర్‌కి సాధ్యం అనిపించలేదు.

వెంటనే వజీరు వద్దకు మనిషిని పంపడానికి ఏర్పాట్లు చేశాడు. ఇన్ని ఏనుగులు కావాలి. అన్ని గుర్రాలు పంపు. ఇందరు సైనికుల్ని తోలు అంటూ ఓ పట్టీ తయారు చేశారు. ఇంకా ఏమన్నా మరిచి పోయానేమోనని పక్కనున్న మౌల్వీ నసిరుద్దీన్‌ని అడిగేడు.

"ఈ వూరు వాళ్ళని దారిలోకి తీసుకురావడానికి ఇంకా కావలసినవేంవుంటాయి?"

మౌల్వీ నమస్కరించేడు.

"ఈ వూరును దారిలోకి తేవాలనేనా తమ కోరిక?"

"మరి... ..."

"అయితే తమ రిప్పుడు వ్రాసినవి ఏవీ అక్కర్లేదు తెలివైన నగర పాలకుడు వుంటే పంపమని వ్రాయించండి అప్పుడు యుద్ధమే అవసరం లేదు."

★

నటి, నర్తకి సరస్వతి పరిచయం



'వెండితెరకు నిండు...'

"నమస్కారం! రండి, రండి!" చిరునవ్వుతో ఆహ్వానిస్తూ అన్నది కుమారి సరస్వతి.

ఆ ఆహ్వానంలో పలకరింపులో ఎంతో నెమ్మది, అణకువా కనిపించినవి.

"ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు మిమ్మల్ని పరిచయం చెయ్యాలని వచ్చాను!"

"చాలా సంతోషమండీ! పత్రిక నేను వారం వారం విడువకుండా చూస్తూ ఉంటాను. నాకెంతో ఇష్టం కూడ......ఏంకావాలో అడగండి చెబుతాను!" అన్నది సరస్వతి.

ఈ అమ్మాయినే 'సచ్చు' అని పిలుస్తూ ఉంటారు తెలిసినవాళ్ళు. 'ఏ. వి. యం. సచ్చు' అని పిలువడం కూడ కద్దు. ఏ. వి. యం. వారి చిత్రాల ద్వారా అందరికీ పరిచితురాలవడం వల్ల అలా అంటూంటారు.

బ్రొకేడ్ చీరతో, అదే బ్లవుజు వేసుకుని ఉన్నది. పచ్చని శరీరంతో అందంగా ఉన్న ఈ కన్నెకు ఆ దుస్తులు మరింత వన్నె తీసుకు వచ్చినవి. నల్లని కురుల్లో గుప్పెడు మల్లెలు తురుముకున్నది. మెడలో తెల్లటిమాల, ముత్యాలది మెరుస్తున్నది. సొగసు దొంతరలు పెదవులపై లాస్యం చేస్తున్నవి. కన్నులు ప్రకాశవంతంగా వెలుగుతున్నవి.

"మీరెక్కడ జన్మించారు?"

"ఇక్కడే మద్రాసులో. నా పుట్టిన తేదీ 1946 మార్చి 10" చెప్పింది సచ్చు.

"విద్యాభ్యాసం ఎక్కడ చేశారు?"

"నేనేం చదువుకోలేదు!" అన్నది. ఈ మాట అంటున్నప్పుడు ఆమె కన్నుల్లో ఏదో బాధ గోచరించినది.

ఆశ్చర్యమయినది. చదువుకోకపోయినా ఆంగ్ల ఉచ్చారణ చాలా స్పష్టంగా చక్కగా ఉన్నది.

"ఏం చదువుకోపోతే, ఇంగ్లీషులో అంత చక్కని ధోరణి ఎలా వచ్చింది మీకు?"

"నామీద అభిమానంకొద్దీ ఇలా అంటున్నారు......నాకేమయినా వచ్చిందీ అంటే అదంతా స్వయంకృషివల్ల నేర్చుకున్నదీ, అనుభవంవల్ల తెలుసుకున్నదీను. ఎంత తెలుసుకున్నా చదువుకోని లోటు లోటేకదా!" అన్నది సచ్చు దిగులుగా.

ఆమె కన్నుల్లో వ్యక్తమయిన బాధకు భావం ఇపుడు బోధపడి, మనసు చివుక్కుమన్నది. ధోరణి మార్చి "నృత్యం ఎవరి దగ్గర నేర్చుకున్నారు?" అడిగాను.

"మొదట నృత్య దర్శకులు దండాయుధపాణి పిళ్ళేగారి దగ్గర, తర్వాత మా అక్క లక్ష్మి వద్దా నేర్చుకున్నాను."

"మీ అక్కయ్యకు నృత్యాలు వచ్చునా?"

"అవును. అక్క కూడ నటి. తీరిక వేళల్లో నాకు చెప్తూ ఉండేది!"

"మీకు ఏ యే నృత్యాలు వచ్చును?"

"భరతనాట్యం, ఓరియంటల్, కథక్, ఫోక్ మొదలయిన నాట్యాలన్నీ చేయగలను."

"ప్రదర్శనలు ఎక్కడైనా ఇచ్చారా?"

"ఎక్కడయినా ఏమిటి" నవ్వి అన్నది ఆమె: "చాలాచోట్ల ఇచ్చాను. 1960 లో విజయవాడలో జరిగిన ఎగ్జిబిషన్‌లోను, నెల్లూరులో అల్లూరి సత్యన్నారాయణరాజుగారి సమక్షంలోను, మెర్లిన్ క్లబ్ సహాయనిధికి హైదరాబాదులో ప్రణాళికా శాఖా మంత్రి డా. చెన్నారెడ్డిగారి సమక్షంలోను, ఇంకా పలుచోట్ల నాట్య ప్రదర్శనలు ఇచ్చాను. మద్రాసులో తరచుగా ఇస్తూనే ఉంటాను. ఎన్నో బహుమతులు కూడ వచ్చినవి.....రండి" అంటూ లోనికి తీసుకువెళ్ళి చూపించినది.

వెండి కప్పులు, షీల్డులు అద్దాల బీరువాలోంచి అందంగా తొంగి చూస్తున్నవి. ఆ పక్కనే గోడకు—వివిధ పట్టణాలలో పౌరులు సమర్పించిన సన్మాన పత్రాలు వేళ్ళాడుతున్నవి.

చిరుప్రాయంలోనే చక్కటి ప్రతిభ సంతరించుకున్నందుకు కుమారి సచ్చును చూసి సంతోషించని వారుండరు. ఎంతో ముచ్చటయినది.

"మీరు నటించిన తొలి చిత్రం ఏది?"

"బాల్యంనుంచే నట జీవితం ఆరంభమయినది. నామూడోయేట—జూపిటర్‌వారి 'రాణి' నేను నటించిన మొదటి చిత్రం. తెలుగు చిత్రాలలో కూడ నటించాను, బాల నటిగా. వాటిలో ధర్మదేవత, అమ్మలక్కలు, మాయాబజార్ ముఖ్యమయినవి. మాయాబజార్‌లో చిన్నసావిత్రిగా నటించాను."

"యుక్తవయసులోకి వచ్చాక నటించిన మొదటి చిత్రం ఏమిటి?"

"వీర తిరుమగన్. తరువాతది ఏ. వి. యం. వారి 'అన్నై'. ఇది 'పెంచిన ప్రేమ' పేరుతో



సహజమయిన అందానికి వ్యాయామం...

తెలుగులో కూడ వచ్చిందనుకుంటాను. ఇందులో హరనాథ్ గారి ప్రక్కన నటించాను."

"మీకు బాగా పేరు తెచ్చిపెట్టిన చిత్రాలు?"

"అన్నీ, కాదలిక్క నేరమిల్లై చిత్రాలు నాకు విశేషమైన పేరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చి ...."

"ఏ తెలుగు చిత్రంలో అయినా నటిస్తున్నారా?"

"అంజలీ పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రంలో ఎన్ టి రామారావుగారి సోదరిగా నటిస్తున్నాను ఇటీవల విడుదలయిన పాండవ వనవాసము చిత్రంలో నటించాను తెలుగు చిత్రాలలో నటించి తెలుగువారి ఆదరాభిమానాలు కూడ పొందాలని అనుకుంటున్నాను తెలుగువారంటే నాకు మొదటినుంచీ ముక్కువ తెలుగు నేర్పేందుకు మేస్టారిని నియమించుకుని, రోజూ నేర్చుకుంటున్నాను మరో రెండు మాసాలుపోయాక చూడండి, మీతో ఎలా మాట్లాడేస్తానో తెలుగు!" అన్నది ఎంతో ఉత్సాహంగా సరస్వతి

ఆమె అభిలాష హర్షణీయమైనది పట్టుబట్టి ఎంత శ్రద్ధాశక్తులతో ఆమె తెలుగు నేర్చుకోవడం చూసి, ముదమందినది మనసు

"తీరిక వేళల్లో మీరేం చేస్తుంటారు?"

"డాన్స్ ప్రాక్టీసు చేస్తుంటాను స్విమ్మింగ్‌కి వెళతాను. రేడియో వింటాను. స్నేహితులతో కాలక్షేపం చేస్తాను."

"మీరు పాడతారుగా, మరి ఆ విషయం చెప్ప లేదేం?"

నవ్వింది పద్మ. "మీ జ్ఞాపక శక్తికి థాంక్స్ చిత్రాలలో పాడడంలేదని చెప్పలేదు!" అన్నది

మధురమైన గళము ఉన్నది కుమారి పద్మకు ఒంటరిగా కూచుని పాడుకోవడం అంటే ఎక్కువ సరదా పడుతుంది. ప్రస్తుతం అంజలీ పిక్చర్స్ తెలుగు చిత్రంలోను, శ్రీధర్ దర్శకత్వంలో తయారవుతున్న కొన్ని చెళియాన్‌గారి రంగుల తమిళ చిత్రంలోను నటిస్తున్నది.

కుమారి పద్మ అలంకరణపట్ల మోజు కన బర్చదు సహజంగా అందమయిన వాళ్ళకు కృత్రిమ సౌందర్య సాధనాలతో పనేమున్నది?

దర్శకులు శ్రీ పి పుల్లయ్య అన్నట్లు కుమారి సరస్వతికి వెండితెరకు నిండుగా ఉంటుంది ఆమెకు చిత్ర సీమలో ఇవాళ చక్కని స్థానం ఉన్నది నటిగా, నర్తకిగా

ఫొటోలు: ప్రభాకర్

వ్యాసం: మోహన్‌కుమార్



...కాని తన్మయత అలవాటు!

చిత్రలహరి

పరమానందయ్య శిష్యులు

"శంభో శంకర జగత్కారణా!
సకల సురాసుర సేవిత చరణా!"

—ఈ గీతం ఘంటసాల, బృందం పాడగా ఏప్రిల్ 2 వ శ్రీ దేవి ప్రొడక్షన్స్‌వారి "పరమానందయ్య శిష్యులు" చిత్రానికిగాను వాహినీలో రికార్డు చేశారు.

ఇందులోని నటీ నటుల ఎన్నిక పూర్తి అయింది మహారాజుగా ఎన్ టి రామారావు, పరమానంద య్యగా నాగయ్య, ఆయన శిష్యులుగా పద్మనాభం, అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, రాజ్ బాబు, ప్రసాద్, రామకోటి, రామచంద్రరావు, మోదు కూరి సత్యం, యక్ష కన్య చిత్రలేఖగా కె ఆర్ విజయ, రాజనర్తకి రంజనిగా ఎల్ విజయలక్ష్మి పరమానందయ్య భార్యగా ఛాయాదేవి, శిష్యులుగా శోభన్‌బాబు, సబితాదేవి, దొంగల నాయకునిగా సత్యన్నారాయణ నటించుతారు

రచన సదాశివబ్రహ్మం, సంగీతం ఘంటసాల, నృత్యాలు వెంపటి సత్యం, కళ వాలి, ఎడిటింగ్ బి గోపాలరావు, ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి చిట్టూరి గాంధీ, అసోసియేట్ డైరెక్టర్ బి ఎల్ ఎస్. ఆచార్య నిర్వహించే ఈ చిత్రానికి దర్శకత్వం శ్రీ సి పుల్లయ్య, నిర్మాత తోట సుబ్బారావు ఈనెల చివరి భాగంనుంచి సెట్స్‌కు వెళ్ళుతుంది

చంద్రహాస

రాత్రి సమయం కుంతలేశ్వరుని మందిరంలో ఆయనా, మహామంత్రి భాగురాయణుడూ ఉన్నారు మంత్రినిచూసి భయపడుతూ రాజు అంతరంగికుడు అంబళుడు కాస్త వెనుకకు తగ్గి నిలుచున్నాడు

"ఇంత అన్యాయం మేంమాత్రం చూశామా? కళింద రాకుమారుని మా సమక్షానికి తీసుకు రమ్మంటే రహస్యంగా పంపించి మీ కుమార్తెనిచ్చి పెళ్లి చేస్తారా? ఇపుడు మా రాకుమార్తె నెవరికిచ్చి పెళ్లి చెయ్యాలి?" అన్నాడు రాజు చిర్రుబుర్రులాడుతూ

"చిత్తం మా ప్రభో, మదనకుమారులుంగారున్నారుకదండీ!" సెలవిచ్చాడు అంబళుడు.

"హోరుముయ్! కుంతలమహారాజు కూతుర్ని మంత్రి కుమారుని కిచ్చి ఎంతమాత్రం వివాహం చెయ్యం!" అన్నాడు రాజు నిశ్చయంగా

మహామంత్రికి మండింది "అయితే మీ రాకుమారిని ఎవరికిచ్చి పెళ్ళి చెయ్యదల్చుకున్నారు?" అడిగాడు

"ఇదుగో వస్తాడు పెళ్ళికొడుకు! మీరేచూదురుగాని!" రాజు అమాయకత్వానికి భాగురాయణుడు లోలోనే నవ్వుకొని, ఎగతాళిగా "మహారాజా! ఈ భూ చక్రమంతా తమ గోటిమీదే తిరుగుతున్నట్టు మాట్లాడుతున్నారే!" అడిగాడు

"మహారాజా కొనగోట తిరక్కపోతే మంత్రివైన నీ నెత్తిమీద తిరుగుతుందా? నీకు పొగరెక్కిపోయింది నీ వొక దుర్మార్గుడివి! దుష్టబుద్ధివి!" అన్నాడు రాజు ఆవేశంగా

తనలోని దుష్టత్వం బయల్పడేవిధంగా రాజుని చూస్తూ,

"అవును, దుష్టబుద్ధినే! దుర్మార్గుడే! అందుకే మిమ్మల్ని అడుగుతున్నాను మీ కుమార్తెను మా మదనుని కిచ్చి వివాహంచేసి, వెంటనే యువరాజు పట్టాభిషేకం చేస్తావా, చెయ్యవా?" ఒత్తిడి చేశాడు మంత్రి

రాజు తెల్లబోయాడు ఏమిటీతడి వైఖరి? అనుకొన్నాడు

"ఆ! ఏమిటి నీ పొగరు? మా కుతుర్ని నీ కొడుక్కియ్యాలా? పట్టాభిషేకం చెయ్యాలా? అది ఎన్నడూ జరుగదు! ఇదుగో ముందు నీ పెళ్ళి చేయిస్తాను. ఎవర్రా అక్కడ?" పిలిచాడు

అంబళుడు పరుగెత్తి ముందుకువెళ్ళి "భటులారా!" అంటూ అరిచాడు

భటులు వచ్చారు

"ఈ దుర్మార్గుణ్ణి బంధించండి! చెరసాల్లో తోసెయ్యండి! ఖండ ఖండాలుగా నరికి, కాకులకు, గద్దలకు పారెయ్యండి!" అజ్ఞాపించాడు రాజు.

భటులు మౌనం వహించారు దుష్టబుద్ధి వారి వద్దకు వచ్చి, "ఊ! వూరుకున్నారేం, నన్ను బంధించండి చెరసాలలో వెయ్యండి!" అన్నాడు చేష్టలుడిగి చూస్తున్నారు భటులు "ఏం, నన్ను బంధించరా? ఓహో మరెవరినైనా బంధించుతారు కాబోలు!" అంటూ ఆగి, రాజువేపు చూసి, "వీరిని బంధించండి!" అన్నాడు

సిపాయిలు రాజుచుట్టూ గుమిగూడారు ఇలాంటి విపత్కర పరిస్థితి తనకు వస్తుందని అనుకొనలేదు రాజు ఏ నాడూ "ఆ! ఆ! దుర్మార్గులారా, మా ఉప్పు తిని మాకే ద్రోహం చేస్తారా? మేం చక్రవర్తులం! మహారాజులం! కుంతలేశ్వరులం!" చెప్పుకున్నాడు


దుష్టబుద్ధి నవ్వి, "అవును, ఇన్నాళ్ళు నేను చేశాను గనుక నువ్వు చక్రవర్తి వయ్యావు! నేను తలచుకుంటే నిన్ను ఇప్పుడే భిక్షకునిగా దేశమంతా తిప్పి పంపించగలను బాగా ఆలోచించుకో! ఇప్పటికైనా నీ కుమార్తెను మదనుని కిచ్చి వివాహం చేయడానికి అంగీకరిస్తావా, లేకపోతే నీ సమక్షంలో మమ్మల్నే చెయ్యమంటావా?" అడిగాడు.

రాజు తన పట్టు విడువలేదు "మేము అంగీకరించం! ఏమైనాసరే! ముమ్మాటికీ మేము అంగీకరించం" బదులు చెప్పాడు

"ఊ! భటులారా!" దుష్టబుద్ధి అజ్ఞాపించాడు భటులు రాజును బంధించే ప్రయత్నంలో ఉన్నారు

రసవత్తరమయిన ఈ సన్నివేశం విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి "చంద్రహాస" చిత్రంలోనిది. దుష్టబుద్ధిగా గుమ్మడి చక్కగా నటించి సన్నివేశాన్ని రక్తి కట్టించారు. రాజుగా డా. శివరామకృష్ణయ్య, అంబళునిగా రామకోటి నటించారు. ఇంకా ముఖ్య భూమికల్లో హరనాథ్, కృష్ణకుమారి, పండరీబాయి, వాణిశ్రీ, సత్యన్నారాయణ, ధూళిపాళ, సూర్యకళ ఉన్నారు.

రచన : సదాశివబ్రహ్మం, సంగీతం : యస్. హనుమంతరావు, నృత్యాలు : వెంపటి, పి. ఎస్. గోపాలకృష్ణ, చోప్రా, కళ : వాలి, ఎడిటింగ్ : పి. జి. మోహన్, కెమెరా : బి. యన్. హరిదాస్, అసోసియేట్ డైరెక్టర్స్ : టి. దయాసాగర్, కె. ధర్మరాజు, నిర్మాత, దర్శకుడు : బి. యస్. రంగా. ఈ చిత్రం విక్రమ్ స్టూడియోలో త్వరితగతిన నిర్మించబడుతున్నది.




'హరిశ్చంద్ర'లో రామారావు, యస్. వరలక్ష్మి.

పల్నాటి వీరకథ

"ఒక మేఘం వచ్చినదీ, నా చంద్రుని దాచినదీ
గాయపడిన నా హృదయం కన్నీరై కరిగినదీ"

—సెబ్బాష్ వేశ్యవలలో చిక్కుకున్న బాలి


కీలుబొమ్మలు
దర్శకత్వం: సి.యస్.రావు
నిర్మాత: టి. గంగాధరరావు

సం(దుని తలచుకుంటూ వేదనాల పాడుతున్నది. కన్నీరు (సవంతిలా పారుతున్నది. ఆమె లేగులాబీ రెక్కల్లాంటి కళ్ళు ఎర్రగా కందిపోయినవి. కట్టుకున్న భర్త పరాయి స్త్రీ పాలవడంవిని ఆమె హృదయం వ్యధ చెందుతున్నది దుఃఖంతో కుమిలి పోతున్నది. సూచాలంగా కుమారి జమున అసమానమయిన నటన అగుపరచినది ఈ సన్నివేశంలో దర్శకులు శ్రీ జి. రామినీడు విశేషమయిన శ్రమ, శ్రద్ధ తీసుకుని చిత్రంలోని ప్రతి సన్నివేశం హృద్యంగమంగా రూపొందించుకున్నారు

వరిగా ఆనమయానే అక్కడ పేరిందేవి కూడ భర్త ఎడబాటును సహించలేక పోతున్నది. "కోడి పందాలతో కాపురము కూలే, ఏడేండ్ల ఎడబాటు పాపాలబడెనే......జవరాలి మురిపాలు నోచుకోలేదు, అడవిగాచిన వెన్నెలాయె నా బ్రతుకు" అంటూ క్రుంగిపోతున్నది. హృదయ విదారకమయిన ఈ గీతాన్ని వ్రాసినది దాశరధి. దానిని రస వత్తరంగా మలచి, వరుస చేసినది సంగీత దర్శకుడు యస్. రాజేశ్వరరావు. గొంతుల్లో వేదన మేళవించి ఆలపించిన కంఠాలు సుశీల, జానకిలవి. పేరిందేవిగా వాసంతి నటిస్తున్నది. ఇది శ్రీ అనురూపా ఫిలిమ్స్‌వారి "పల్నాటి వీరకథ"కు గాను దర్శకులు శ్రీ జి. రామినీడు విజయాస్టూడియోలో చిత్రీకరణ జరిపారు.

పై పాట వింటుంటే రాజేశ్వరరావుగారిలోని ప్రజ్ఞ ఈ చిత్రం ద్వారా మరోసారి వెల్లడి కాబోతున్నదనే ఆశ చిగురిస్తున్నది. ఈ చిత్రంలోని మిగిలిన ముఖ్య భూమికలు భానుమతి, యన్. టి. రామారావు, హరనాథ్, గుమ్మడి, కాంతారావు, రాజబాల, యల్. విజయలక్ష్మి పోషించుతున్నారు. ఛాయాగ్రాహకుడు : పి. నాగేశ్వరరావు, కళా



"దేవత"లో సావిత్రి.

చిత్రలహరి

దర్శకుడు - గోఖలే, స్క్రీన్‌ప్లే, సంభాషణలు సదాశివబ్రహ్మం, నిర్మాతలు - టి హనుమంతరావు డి. సూర్యనారాయణ, వై. లక్ష్మయ్య చౌదరి ఈ భారీ చారిత్రాత్మక చిత్రం పూర్ణా పిక్చర్స్‌వారి ద్వారా ఆంధ్రలో మేనెలలో విడుదల అవుతుంది

ముళ్ళ కిరీటం

కోటీ ఫిలిమ్స్‌వారి "ముళ్ళ కిరీటం" చిత్రం ఆంధ్రలోని ముఖ్య కేంద్రాలలో విడుదల కానున్నది. జీసస్ క్రైస్ట్ జీవిత చరిత్రను ఇతివృత్తంగా ఎన్నుకుని ఈ చిత్రం నిర్మించినట్లు తెలుస్తున్నది. ఎల్. విజయలక్ష్మి, కె వి శాంతి, పంకజవల్లి, ప్రేమ్‌నజీర్, తిక్కురుసి మొదలయిన వారు నటించిన ఈచిత్రానికి మాటాలు, పాటలు: రాజశ్రీ, సంగీతం - యస్ రాజేశ్వరరావు, దేవదాసు దర్శకుడు: సుబ్రహ్మణ్యం, నిర్మాత కె దేవదాస్.

—మోహన్ కుమార్ ★

వార్తలు-విశేషాలు

చిన్నపిల్లలకు పుస్తకం

సంగీతయుక్తంగా పాటలు పాడుతూ, రకరకాల ధ్వనులుచేసే బొమ్మలను, ఆ బొమ్మలకు సరిపడే అక్షరాలను కలిగిన చిన్నపిల్లల పుస్తకం ఒకటి మా కార్యాలయం చేరింది. 'అ' మొదలు 'అః' వరకూ అక్షరాలు ఇందులో ఉన్నాయి అదే అక్షరంతో మొదలయ్యే బొమ్మలు కూడా అదే పేజీలో ఉన్నాయి ప్రతి పేజీని చేతితో నొక్కితే రకరకాల ధ్వనులు వినిపిస్తాయి పాఠశాలకు రేపో, మాపో వెళ్లనున్న పిల్లలకు ఇది ఎంతో ఉపకరిస్తుంది ఈ పుస్తకంతో ఆడుకొంటూ, బొమ్మలవైపు పదేపదే చూడడంవల్ల చిన్నపిల్లల మెదడులో అక్కడి అక్షరాలు బాగా నాటుకపోయి, బాగా గుర్తుంటాయి

ఈ పుస్తకం ఎంతో ఆధునికంగా ఉంది. ఇన్ని చక్కని ఆకర్షణలు కలిగిన పిల్లల పుస్తకం రావడం తెలుగులో ఇదే ప్రథమం కావచ్చు

యూనివర్సల్ నాలెడ్జి సర్వీసు (ప్రైవేటు లిమిటెడ్, 193 మౌంట్‌రోడ్డు, మద్రాసు—2 రు ప్రచురించిన ఈ పుస్తకం వెల 150 పైసలు.

* * *

బరోడా ఆంధ్ర సమితివారు ఉగాది ఉత్సవాలని గా జరుపుకున్నట్లు, నాటకం, నృత్యప్రదర్శనలు ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి వ్రాస్తున్నారు

10,00,000 వ రేడియో

ఏప్రిల్ 3వ తేదీన కలకత్తాలోని ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్‌వారి ఫాక్టరీలో ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బోషార్ట్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్‌కి తమ కంపెనీ తయారు చేసిన 10,00,000 వ రేడియో కానుకగా యిచ్చారు శ్రీ బోషార్ట్ తమ ప్రసంగంలో ఫిలిప్స్ రేడియోలలో దిగుమతి అయిన వాటి భాగాల సగటు విలువ నేడు రు 7/— మాత్రమే అని చెప్పారు. 1954 లో ఇది రు 60/—గా ఉండేదిట 1959 తర్వాత ఫిలిప్స్ రేడియోల ఉత్పత్తివల్ల మాత్రం 2 కోట్ల రూపాయల విదేశ ద్రవ్యం పొదుపు చెయ్యటం జరిగిందిట శ్రీ బోషార్ట్ మరొక 25 ట్రాన్సిస్టర్లని ముఖ్యమంత్రికి బహూకరించి వాటిని దేశరక్షణకి కృషి చేస్తున్న జవానులకి ఇవ్వమని కోరారు 1964 లో ఈ కంపెనీ 1,54,000 రేడియోలు తయారు చేసిందని అందులోని డైరెక్టర్లలోని ఒకరయిన శ్రీ కాప్రే చెప్పారు

ఫిలిప్స్ ఇండియావారు బొంబాయికి 30 మైళ్ళ దూరంలో ఉన్న కల్వాలో దీపాలు తయారు చేసే కర్మాగారం ఒకటి పెడుతున్నట్లు శ్రీ కాప్రే ప్రకటించారు కలకత్తాలో 'ట్రాన్ రిసీవర్ల' ఉత్పత్తి కూడా మొదలుపెడ్తారట— ఇవి మన సైనికులకి ఉపయోగంగా ఉంటాయి.

శ్రీ పి సి. సేన్ ఫిలిప్స్ కంపెనీ వారి పురోగమనాన్ని ప్రశంసించారు. దేశంలో రేడియోల సంఖ్య చాలదనీ, ఇంకా అధికోత్పత్తి కావాలని అన్నారు. 'ఓట్ ఆఫ్ థాంక్స్'ని శ్రీ ఫోర్స్ట్‌మాన్ చెప్పారు ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press: 6&7 Thambuchetty Street Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



న టి జ య ం తి

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

